మార్చి - 2018 రూ.15/-




జోహార్
అప్పారి వెంకటస్వామి

THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY

# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

## ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు



## విభజన చట్టం హామీలు అమలు చేయాలి




## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు



రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం


కమీషనర్‌తో ఫ్యాప్టో నాయకులు



పెన్షన్ సాధన సమితి పత్రికా విలేఖరుల సమావేశంలో పి.బాబురెడ్డి



తూ॥గో॥ జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్


నెల్లూరులో మహిళా ఉపాధ్యాయుల సమావేశంలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి


తూ॥గో॥ జిల్లాలో మహిళా ఉపాధ్యాయుల సమావేశంలో
యుటియఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు


ప॥గో॥ జిల్లాలో మహిళా ఉపాధ్యాయుల సమావేశంలో రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి


కృష్ణా జిల్లాలో మహిళా ఉపాధ్యాయుల సమావేశంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి


ప॥గో॥ జిల్లాలో ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించరాదని ధర్నాలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ



గుంటూరులో ఏపిఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

**మార్చి - 2018**

సంపుటి- 44 సంచిక : 03



**సంపాదక వర్గం**

**టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వర రావు** ప్రధాన సంపాదకులు

**షేక్ సాబ్జీ** సంపాదకవర్గ సభ్యులు

**పి.బాబురెడ్డి** సంపాదకవర్గ సభ్యులు

**సిహెచ్.శ్రీహరి** సంపాదకవర్గ సభ్యులు

**కె.నాగమల్లేశ్వరరావు** సంపాదకవర్గ సభ్యులు


ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం అంతర్జాతీయం | -04 |
| వెంటాడే జ్ఞాపకం ఏవిఎస్ | -05 |
| అంతర్జాతీయ మహిళా దినోత్సవం | -06 |
| ప్రధాని చిట్కాలతో.... | -07 |
| సమకాలీనం | -09 |
| ఫలితాలే ప్రాతిపదికా?.. | -11 |
| పిల్లలు సొంతంగా నేర్చుకుంటారా... | -13 |
| మనకాలపు మహామేధావి | -15 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | -17 |
| సమస్యలపై నిరసనలు - ధర్నాలు | - 19 |
| జిఐఎస్ లెక్కింపు పట్టిక | -22 |
| ప్రశ్నోత్తరాలు | -23 |
| సదస్సులు - సమావేశాలు | - 24 |
| మహిళా సదస్సులు | -31 |
| సమస్యలపై ప్రాతినిధ్యాలు | -35 |
| పెన్షన్ సాధన సమితి ధర్నాలు | -39 |
| ప్రభుత్వఉత్తర్వులు | -42 |



| | | | |
|---|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ | 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ | 650-00 |
| సం॥ చందా | : | ₹ | 150-00 |
| విడిప్రతి | : | ₹ | 15-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641



**ఐక్య ఉపాధ్యాయ**

యుటిఎఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి,
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2573763
9494112533
Website: www.aputf.org
E-mail: ikyopadhyaya1975@gmail.com


# ప్రత్యేక హోదా సాధనకు సమిష్టి పోరాటం చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగి నాలుగేళ్ళయింది. విభజనానంతరం జరిగిన ఎన్నికలలో రాష్ట్రానికి 5 సం॥లు ప్రత్యేక హోదా యిస్తామని ప్రకటించిన వాళ్ళు ప్రతిపక్షంలోను, 10 సం॥లు కావాలని అడిగినవారు కేంద్రంలోను, కాదు 15 సం॥లు కావాలని అడిగినవారు రాష్ట్రంలోను అధికారంలోకి వచ్చారు.

అధికారంలోకి వచ్చిన తర్వాత విభజన చట్టంలోని హామీలతో పాటు, ప్రత్యేక తరగతి హోదాను అటకెక్కించారు. విభజన చట్టంలో లేదనో (వాస్తవానికి అవసరం లేదు) మరొక వంకతోనో ప్రత్యేక హోదా బదులు ప్రత్యేక ప్యాకేజి యిస్తామని నమ్మబలికారు. దానికికూడా చట్టబద్ధత కల్పించడంలో నిర్లక్ష్యతనే ప్రదర్శించారు. ప్యాకేజిలోని అంశాల ప్రకారం నిధులు కేటాయించడంలో కూడా వివక్షత ప్రదర్శించారు. మిత్ర ధర్మం పేరుతో రాష్ట్రంలో అధికారంలో ఉన్నవారు ప్రత్యేక హోదా సంజీవని కాదని, ప్యాకేజి సమ్మతమేనని కేంద్రానికి కొమ్ముకాసి ప్రజాధర్మాన్ని విస్మరించారు.

కేంద్ర ప్రభుత్వ వైఖరిని, ప్యాకేజిలో ఉన్న డొల్లతనాన్ని ప్రజాతంత్రవాదులు, ఆర్థిక వేత్తలు ఎత్తి చూపుతున్నా రాష్ట్ర పాలకులు పెడచెవిన పెట్టారు. చివరకు కేంద్రంలో ఉన్న పాలకుల దమన నీతి అర్థం అయ్యాక, ప్రజల ఆగ్రహం చవిచూశాక మరల ప్రత్యేక హోదా పల్లవి అందుకున్నారు. ఇది చేతులుకాలాక ఆకులు పట్టుకున్న చందంగా ఉంది.

కేంద్రంలోని అధికార పార్టీ మొదట నుండి ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా దురహంకార వైఖరితో రాష్ట్రాల మీద పెత్తనం చేయాలనే ఆలోచనతో ఒంటెత్తు పోకడలు పోతున్నారు. దేశంలో మతోన్మాద ధోరణులను ప్రేరేపించడంలోను, మేధావుల గొంతు నొక్కడంలోను, కార్పొరేట్ శక్తుల కొమ్ముకాయడంలోను, విగ్రహాల కూల్చివేతలోను విద్యారంగంలో కాషాయీకరణ చొప్పించడంలోను యిచ్చిన ప్రాధాన్యత రాష్ట్రాల అభివృద్ధికి యివ్వకపోవటం వారి నైజాన్ని తెలియజేస్తుంది.

రాష్ట్రంలో అధికార, విపక్షాలు పరస్పరం నిందించుకోటానికే పరిమితమై కేంద్రాన్ని పల్లెత్తుమాట అనలేకపోవడం, ప్రజాక్షేత్రంలో కేంద్రాన్ని దోషిగా నిలబెట్టటంలో విఫలమవడమే కాకుండా, రాజకీయ ప్రాధాన్యతలే తప్ప రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఏకతాటిపై నిలబడి కేంద్రాన్ని నిలదీయలేకపోవడం కేంద్రం ఈ విధంగా ప్రవర్తించడానికి మరింత ఆస్కారమిచ్చింది.

విభజన చట్టంలోని హామీలను సైతం అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది. పూర్తిస్థాయి బడ్జెట్‌లో సైతం ఆంధ్రప్రదేశ్ పట్ల వివక్షా పూరిత ధోరణినే ప్రదర్శించారు. రెవెన్యూ లోటు భర్తీ, రాజధాని నిర్మాణం, జాతీయ విద్యా సంస్థలకు నిధులు, పోలవరం నిర్మాణం యిలా ప్రతి అంశంలోను బడ్జెట్‌లో కనీస కేటాయింపులు లేవు. ఆదాయపు పన్ను విషయంలోను ఉద్యోగుల మనోభాలకు వ్యతిరేకంగానే కేంద్రం వ్యవహరించింది.

ఇప్పటికైనా ప్రజాగ్రహన్ని గమనించి రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు వారి స్వంత ఎజండాలను పక్కనపెట్టి కేంద్ర పాలకులపై సమిష్టిపోరాటం చేయాలి. అందరిని కలుపుకోవాలి. దానికోసం అధికారంలో ఉన్న వారు ఎక్కువ చొరవ చూపాలి. రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా విభజన చట్టంలోని హామీలను అమలు చేయించు కోవడంలో, ప్రత్యేక హోదా సాధించడంలో ప్రజలవైపు ఉంటారో, కేంద్రవైపు ఉంటారో తేల్చుకోవాలి.

# జాతీయం అంతర్జాతీయం

### పెట్రో ఉత్పత్తులపై 67% పన్నుపోటు

పెట్రో ఉత్పత్తుల వినియోగం కోసం మనం ఖర్చుచేసే ప్రతి రూపాయలో 67 పైసలు పన్ను వాటాగానే ఉంటోంది. ముడి చమురు ధరలు తగ్గినా ప్రజలపై భారం మాత్రం తగ్గడం లేదు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలినాళ్ళలో ముడి చమురు బ్యారెల్ ధర 108 డాలర్లు వున్నప్పుడు లీటరు పెట్రోల్ ధర 79 రూపాయలు వుండింది. నేడు 53 డాలర్లకు బ్యారెల్ ధర పడిపోయినా లీటరు పెట్రోల్ ధర దాదాపుగా అంతే వుంటోంది.

గత మూడేళ్ళలో కేంద్రం ఎక్సైజ్ టాక్స్ 300% పెంచింది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తక్కువ తింటోందా? కేంద్రానిది కాక రాష్ట్రం 31% వ్యాట్ వసూలు చేస్తూ అది చాలదన్నట్లు ప్రతి లీటరుకు నాలుగు రూపాయలు ప్రత్యేక పన్నువేసి బాదుతోంది. ఒరిస్సాలో లీటరు పెట్రోలు రూ.68 వుండగా మనకు రూ.77 వుండడానికి కారణమిదే. ముడి చమురు ధరలు తగ్గినప్పుడు చమురు కంపెనీల మెడలు వంచి పెట్రో ధరలు తగ్గించాల్సిన కేంద్రం, ఆ పనిచేయక పోగా ప్రతిసారీ ఎక్సైజ్ టాక్స్ పెంచుకొంటూ ప్రజల్ని మరింత పీల్చి పిప్పి చేస్తోంది. ఒక్కసారిగా పెంచితే ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని గత మూడేళ్ళ కాలంలో 11సార్లు కొంచెంకొంచెంగా పెంచిందీ నాటకాల కేంద్ర ప్రభుత్వం!!

### మరొక మాల్యా!

2017లో 9500 కోట్ల సొమ్మును బ్యాంకులకు ఎగవేసి పరారైన విజయ్ మాల్యా కథ ఓ ప్రక్క నడుస్తుండగానే అతనికంటే ఘనుడైన మరో ఘరానా మోసగాడి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. 11,400 కోట్ల రూపాయల బ్యాంకు స్కామ్ ఇది. దీనికి కథానాయకుడు నీరవ్ మోడీ. పంజాబ్ నేషనల్ బ్యాంకులో ప్రజలు దాచుకొన్న సొమ్మును లూటీచేసిన సెలబ్రిటీ ఈయన!

1990లో తన మామ మెహల్ చోక్సీ (పై లూటీలో ఈయన మరో సెలబ్రిటీ) దగ్గర చేరి వజ్రాల వ్యాపారం ప్రారంభించిన నీరవ్ మోడీ, 2014 నాటికీ ఫోర్బ్స్ మహాసంపన్నుల జాబితాలోకి చేరి పోయాడు. పెట్టుబడి పరమపద సోపానంలో పైకి ఎగబ్రాకడానికి అన్నేసి వందల వేలకోట్లు ఇతగాడికి ఎలా వచ్చాయో ఇప్పుడు అందరికీ అర్థమైంది. అది పంజాబ్ నేషనల్ బ్యాంకును కొల్లగొట్టడం వల్లనే. ఆ బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ గోకుల్‌నాథ్ షెట్టి అడ్డగోలుగా 150 ఎల్ఓయులు (లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్) ఇవ్వడంతో, వీటిని అడ్డం పెట్టుకొని హాంకాంగ్ బ్యాంకుల నుండి భారీగా నిధులు దండుకొన్నాడు నీరవ్‌మోడీ. ఇప్పుడాయన లక్షా నలభైనాలుగు వేల కోట్ల ప్రపంచ కుబేరుడు. మొన్న లలిత్ మోడీ, మధ్యలో మాల్యా, ఇప్పుడు నీరవ్ మోడీ – వీళ్ళంతా పరారైన ప్రముఖులు.

ఈ కేటుగాళ్ళు దేశం విడిచి పరారయినంతవరకూ ఈ స్కామ్‌ల గురించి అమాయక శిఖామణులమైన మనకు తెలీదు. రేపు కూడా 7000 కోట్ల విన్‌సమ్ డైమండ్స్ ఎగవేత దారో, మరో కోల్‌కత్తా బిజినెస్ టైకూనో, ఇంకో జైన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టు అధినేతో, తప్పుడు ధృవపత్రాల 1400కోట్ల బ్యాంకు స్కామ్ ధీరుడు బిపిన్ వోహ్రానో పరారైందాకా ఎవ్వరం తెలుసుకోలేం. ప్రభుత్వాలు చూస్తూ ఏం చేస్తున్నాయో గానీ బ్యాంకుల్లో డబ్బులు దాచుకొన్న ప్రజలంతా పాపర్ అయిపోతున్నారు.

### సిలబస్ తగ్గిస్తాం! డిటెన్షన్ తెస్తాం!! - జవ్ దేవ్‌కర్

పదవ తరగతి వరకు ప్రస్తుతం వున్న NCERT సిలబస్ సగానికి సగం తగ్గనుందని మానవ వనరుల అభివృద్ధిశాఖామంత్రి ప్రకాష్ జవ్‌దేవ్‌కర్ చెప్పారు. ప్రస్తుతం వున్న పాఠ్యాంశాలు బిఏ, బి.కాం కోర్సులతో సమానంగా వున్నాయని, వాటిని సగానికి తగ్గిస్తేనే విద్యార్థులకు ఊరట కల్గుతుందన్నారు. తద్వారా ఇతర జీవన నైపుణ్యాలపై దృష్టి సారించే సమయం విద్యార్థులకు దొరుకుందని తెలిపారు. 2019 విద్యాసంవత్సరం నుండి దీని అమలులోకి తేనున్నట్లు పేర్కొన్నారు.

అలాగే పరీక్షల విధానంలో మార్పులు, ఉపాధ్యాయుల శిక్షణలో సంస్కరణలు చేపడతామని తెలిపారు. అయితే డిటెన్షన్ విధానం అమలు చేస్తామని కూడా మంత్రి పునరుద్ఘాటించడం గమనార్హం. దీనికి సంబంధించిన బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మార్చి పరీక్షలో విద్యార్థి తప్పితే మే నెలలో అవకాశం ఇస్తారు. రెండోసారీ తప్పితే విద్యార్థి డిటెన్షన్‌కు గురౌతాడు. విద్యాహక్కు చట్టం ప్రకారం 2015నాటికి 20లక్షల మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాల్సివుండగా కేవలం 5 లక్షల మందికి మాత్రమే శిక్షణ ఇచ్చారు.

### జర్మనీలో తక్కువ పని గంటల సాధన

జర్మనీలో మెటల్ కార్మికులు ప్రస్తుతం అమలులో వున్న వారానికి 35 గంటల పనికాలం స్థానే 20గంటల పని కాలాన్ని సమ్మె ద్వారా సాధించుకొన్నారు. రెండేళ్ళపాటు ప్రయోగాత్మకంగా ఇది కొనసాగు తుంది. పని గంటల తగ్గింపుకు బదులుగా 7% జీతాలు పెంచడానికి మేనేజ్‌మెంట్ ముందుకురాగా యూనియన్ అందుకు అంగీకరించక పని గంటల తగ్గింపుకే పట్టుబట్టింది. ఇంటిదగ్గర ఎక్కువ సమయం గడపడానికే కార్మికులు ప్రాధాన్యత ఇస్తున్నారు. పిల్లల సంరక్షణ, వృద్ధ తల్లిదండ్రులను దగ్గరుండి చూసుకోవడానికి అధిక సమయం గడపడమే మరింత హెచ్చు జీతాలకన్నా ముఖ్యమని వారంటున్నారు.


కార్మికులు అలసటకు గురికాకుండా వుంటే ఉత్పాదకత ఎక్కువగా వుంటుందని జర్మనీలో సంవత్సరానికి 30రోజులు జీతంతో కూడిన సెలవులు ఇస్తారు. డ్యూటీకి చెందిన ఇ-మెయిళ్ళను సాయంత్రం 6 గంటల తర్వాత నిషేధించాలని ఇటీవల యోచిస్తున్నారు.

ఇక మన దేశంలో పనిగంటలు చూస్తే నివ్వెరపోతాం. మన దేశంలో కార్మికులకు వారానికి పనిగంటలు అక్షరాలా 52గంటలు. అసంఘటిత రంగంలో అయితే వారానికి 72 గంటలు. యూరప్‌లో వారానికి 35 గంటలు, అమెరికాలో 40 గంటలు, ఆస్ట్రేలియాలో 41 గంటలుగా వుంది.

# వెంటాడే జ్ఞాపకం ఏవిఎస్



ఏదేని ఒక ఉద్యమాన్ని ప్రారంభించిన వారు, దాన్ని నిర్మించిన వారు చరిత్రలో గుర్తుండిపోతారు. ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడుగా చెన్నుపాటి లక్ష్మయ్యకు ఆ చరిత్ర ఉండింది. యుటియఫ్ ఉద్యమాన్ని ప్రారంభించడంలోను, నిర్మించడంలోను కా॥ ఎ.వెంకట స్వామికి ఆ చరిత్ర ఉంది. తూర్పుగోదావరి జిల్లా నుండి చెన్నుపాటి సారధ్యంలోని ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యకర్తగా ప్రారంభించిన ఉద్యమ జీవితం. జీవితం కడవరకూ కొనసాగించారు. ఒక సాధారణ హయ్యర్ గ్రేడ్ ఉపాధ్యాయుడుగా వృత్తి చేపట్టి తదుపరి సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుడుగా ఉంటూ ఉపాధ్యాయ ఉద్యమంలో మమేకమయ్యాడు. చెన్నుపాటి బాటనే తన బాటగా స్వీకరించాడు. నాడు ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ తూర్పుగోదావరి జిల్లాలో బలమైన శాఖగా ఉండేది. 1968లో ఈ సంఘం చీలికకు గురైనా ఈ విచ్ఛిన్నాన్ని అధిగమించి ఫెడరేషన్‌ను కంటికి రెప్పగా కాపాడిన వారు అప్పారి వెంకటస్వామి. 1954 నుండి 1973 వరకు తూర్పు గోదావరి జిల్లాలో ఫెడరేషన్ కార్యదర్శిగా, జిల్లా ప్రధానకార్యదర్శిగా, రాష్ట్ర కౌన్సిలర్‌గా బాధ్యతలు నిర్వహించారు.



ఐ.వెంకటేశ్వరరావు
UTF రాష్ట్ర పూర్వ అధ్యక్షులు

1968 డిసెంబర్ 9న చెన్నుపాటి మరణానంతరం ఫెడరేషన్‌లో కొన్ని విషయాలపై భిన్నభిప్రాయాలు పొడచూపాయి. చర్చోపచర్చలు జరిగాయి. తూర్పుగోదావరి జిల్లా కమిటీని మరియు రాష్ట్ర వ్యాపితంగా కొన్ని సమితి పట్టణ శాఖలపై ఫెడరేషన్ నాయకత్వం క్రమశిక్షణా చర్యలు తీసుకొంది. తూర్పుగోదావరి జిల్లా కమిటీని, పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరు, ప్రకాశం, కర్నూలు జిల్లాలో సమితి, పట్టణ శాఖలను రద్దు చేశారు. ఈ నేపథ్యంలో 1974 ఆగస్టు 10న ఏవిఎస్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భవించింది. కాకినాడలో రిజిస్టరు చేయించారు. రెండు నెలల్లోనే అక్టోబర్ 20,21 తేదీలలో ప్రథమ రాష్ట్ర మహాసభ రాజమండ్రిలో జరిపి నూతన నిర్మాణాన్ని ఎన్నిక చేసుకొన్నారు. 1974 ఆగస్టు 10న వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి బాధ్యతలు చేపట్టిన వెంకటస్వామి 2000 జనవరిలో జరిగిన రజతోత్సవ మహాసభల వరకు 25 యేండ్లపాటు ప్రధానకార్యదర్శిగా పనిచేశారు.

ఫెడరేషన్ ఉద్యమ అనుభవాలు, చెన్నుపాటి లక్ష్మయ్య ఆశయాలు, త్యాగం, పని పద్ధతులు, ఆర్థిక క్రమశిక్షణ, నిర్మాణ, నిబద్ధత ఇవన్నీ అర్థం చేసుకొన్న వెంకటస్వామి యుటియఫ్ ఉద్యమం కోసం పూర్తికాలం కార్యకర్తగా పనిచేయడానికి సాహసోపేతమైన నిర్ణయం తీసుకొన్నారు. 1978లో 14 సం॥ల సర్వీసును త్యాగంచేసి స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకొన్నారు.

బ్రతుకు దెరువే భారమైన రోజులు, తనూ, తన కుటుంబం భవిష్యత్‌ను గురించి పట్టించుకోకుండానే ఉపాధ్యాయ ఉద్యమం కోసం 14 సం॥లు సర్వీసు తృణప్రాయంగా వదిలివేయడం గొప్ప త్యాగం కాక మరేమిటి? డబ్బే సర్వస్వమైన సమాజంలో బడిపంతుళ్ళ భవిష్యత్ బ్రతుకు భద్రంగా ఉండాలని తన సౌఖ్యం వదులుకొన్న నేత ఏవిఎస్.

పదిమంది కూర్చొని కాగితాలపై సంఘాన్ని స్థాపించడం పెద్ద కష్టంకాదు. కాని స్థాపించిన సంఘానికి పాలసీని, లక్ష్యాలను, నిర్మాణ పద్ధతులను వాటిని సాధించే మార్గాలను నిర్దేశించడం, అందుకు తగిన కార్యాచరణ చేయడం చాలా కష్టమైన పని. దీనికోసం తనలాగే పనిచేసేవారిని అనేకమందిని ఏరి పట్టుకున్నారు. ఉద్యమం ద్వారా తాను తీర్చిదిద్ద బడ్డాడు. ఎందరినో తీర్చిదిద్దాడు.

వెంకటస్వామి నాయకత్వంలో 25 సం॥ల (1974-2000) యుటియఫ్ ప్రస్తానాన్ని పరిశీలిస్తే మొత్తం ఉపాధ్యాయ ఉద్యమాన్ని యుటియఫ్ ఒక మలుపు తిప్పింది. 1950 నుండి 2001 వరకు రెండు తరాల ప్రతినిధిగా వ్యవహరించారు. చెన్నుపాటితరం, తన తరం ప్రతినిధులతో కొత్త పాతల మేలుకలయికగా ఉద్యమాన్ని నిర్మించారు. పెద్దల అనుభవాలు, యువతరం ఉత్సాహం, ఉత్తేజంతో ఉద్యమాన్ని ఉరకలెత్తించారు. యుటియఫ్ ప్రారంభంలో వేళ్ళమీద లెక్క పెట్టగలిగిన రాష్ట్ర నాయత్వం, 7వేల సభ్యత్వంతో ప్రారంభమైన సంఘం పాతికేళ్ళ కాలంలో పరవళ్ళు త్రొక్కి ఉమ్మడి రాష్ట్రమంతా విస్తరించి లక్ష సభ్యత్వానికి చేరుకొంది.

ఈ కాలంలో ఉద్యమాలు, నిర్మాణ విస్తరణ, ఐక్య ఉద్యమాలు, సాధించిన హక్కులు, రాయితీలు, పిఆర్‌సిల ద్వారా వచ్చిన ఫలితాలు, ఎమ్మెల్సీ ఎన్నికల విజయాలు, సంఘ కార్యాలయాల నిర్మాణం, ఐక్యఉపాధ్యాయ, రాష్ట్ర మహాసభలు, అఖిలభారత ఉద్యమాలు పరంగా ఎన్నెన్నో విజయాలు సాధించడం జరిగింది.

యుటియఫ్ లక్ష్యాలుగా అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహలను లోతైనా అవగాహనతో నిర్దేశించారు. ఏవిఎస్ ప్రతి ఉపన్యాసంలోను యుటియఫ్ కేడర్ ఈ లక్ష్యాల లోతైన అవగాహనను అర్థం చేసుకొని నిర్మాణంలోనూ, బోధనలోనూ వీటికి కట్టుబడి ఉండాలని పదే పదే ప్రస్తావించేవారు.

యుటియఫ్ నిర్మాతగా, వక్తగా, వ్యంగ్య రచయితగా, ఐక్య ఉపాధ్యాయ సంపాదకునిగా, సాహితీ ప్రియునిగా యుటియఫ్ ఉద్యమాన్ని ప్రభావితం చేసిన నేతగా ఏవిఎస్ వెంటాడే జ్ఞాపకంగా వుంటారు.

**అమరజీవి! అప్పారీ!! అరుణాంజలి!!!**

2018 మార్చి 8

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం



ఈ రోజు మహిళలు అన్ని రంగాలలో ప్రవేశిస్తున్నారు. కొన్ని రంగాలు కేవలం మహిళలే అధికులుగా ఉన్నారు. మరికొన్ని రంగాలలో అత్యున్నత శిఖరాలను అందు కుంటున్నారు. అంత రిక్షంలోనూ ఎగర గలు గుతున్నారు. ఎవరెస్టూ ఎక్కగలుగుతున్నారు. మరి ప్రపంచంలో మహిళలు సమానత్వం సాధించినట్టేనా?

నాలుగు వందలఏళ్ల నాటి మహిళల స్థితికి నేటి మహిళల స్థితికి పోలిక లేదు. ఈ స్థితికి మహిళలు చేరుకున్నది మాత్రం అనేక పోరాటాల ఫలితంగానే. మహిళ సమాజ ఉత్పత్తి ప్రక్రియ నుండి పునరుత్పత్తికి మాత్రమే పరిమితమవడంతోనే మహిళ స్థితి సమాజం లో దిగజారింది. రెండో పౌరురాలయింది. గృహానికి పరిమితమయింది. పితృస్వామ్య కబంధ హస్తాలలో నలిగిపోయింది. అయితే ఏ నాడూ ఓటమి అంగీకరించలేదు. పోగొట్టుకున్న తన స్థానం తిరిగి సంపాదించుకునేందుకు పోరాడుతూనే ఉంది . అందుకు సమాజ అభివృద్ధి కాముకులు నుండి మద్దతుని పొందుతూనే ఉంది.



కె. ఉషారాణి

అమెరికా లో కూడా 18వ శతాబ్దంలో మహిళలు హక్కుల కోసం ఉద్యమాలు చేసారు. ఇక్కడ కూడా ధనిక మహిళలు ఆస్థి హక్కుల కోసం, ఓటు హక్కులకోసం ఉద్యమాలు చేయగా బొగ్గు, ఇనుము గనులలో పనిచేసే కార్మిక స్త్రీలు, వస్త్ర పరిశ్రమలో పనిచేసే మహిళలు సమాన వేతనం కోసం, కనీస వేతనం కోసం, పని గంటలు పదిగంటల నుండి ఎమిమిది గంటలు చేయాలనీ సమ్మెలు చేసారు. ప్రదర్శనలు చేసారు. పోలీసులను పాలకులను ఎదుర్కొన్నారు. కార్మిక సంఘాలలో సంఘటితమయి పోరాటాలు చేసారు.

జర్మనీ లో కూడా మహిళలు ఓటుహక్కు కోసం పని హక్కు కోసం, సమాన పనికి సమాన వేతనం కోసం, వేతనం తో కూడిన సేవల కోసం, విద్య కోసం అనేక ఉద్యమాలు నడిపారు. క్లారా జెట్కిన్ మహిళా ఉద్యమాల్ని ప్రపంచమంతా వ్యాపించేందుకు ఎంతో కృషి చేసారు. ఆమె కృషితోనే 1907 ఆగష్టు 17న స్టాట్ గార్ట్ లో మొట్ట మొదటి మహిళా మహాసభ నిర్వహించడం జరిగింది. ఆ మహాసభలోనే అప్పటి వరకు ధనికులైన పురుషులకు మాత్రమే పరిమితమయిన ఓటు హక్కును సార్వజనీనం చేయాలనీ స్త్రీలకూ ఓటు హక్కు ఉండాలని డిమాండ్ చేయాలని నిర్ణయించడం జరిగింది.

1910 లో జరిగిన రెండవ అంతర్జాతీయ సోషలిస్టు మహిళా సదస్సు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరపాలని తీర్మానించింది. దీనిని 1911లో మార్చ్ 19న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరపాలనుకున్నారు. కారణం ఆ రోజు ప్రష్యా రాజు సాయుధులయిన కార్మికుల శక్తిని గుర్తించి వారికీ కొన్ని వాగ్దానాలు చేసాడు. అందులో ఒకటి మహిళలకు ఓటు హక్కు. అయితే ఆనాటి వాగ్దానం వాగ్దానంగానే మిగిలిపోయింది. నెరవేర్చ బడలేదు. కానీ 'ఓటు హక్కు' గుర్తించడం జరిగింది. మహిళల పోరాటాల విజయాలలో అదొక తొలి మెట్టు. 1911 లో జరిగిన అంతర్జాతీయ మహిళా మహాసభకు అపూర్వ మయిన స్పందన వచ్చింది. ప్రముఖంగా జర్మనీ, ఆస్ట్రియా, డెన్మార్క్, స్విడ్జర్లాండ్ లలో జరిగిన అంతర్జాతీయ దినోత్సవాలు మహిళలతో పోటెత్తిపోయాయి. జర్మనీ లో ముప్పై వేల మంది మహిళతో సాగిన ప్రదర్శనా సంద్రం పోలీసులను భయ భ్రాంతులను చేసింది. 1912 లో మే12న, 1913 లో మార్చ్ 2న మహిళా దినోత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా జరిగాయి. మహిళలు హక్కుల కోసం జరిగే పోరాటాలు కొనసాగుతూనే ఉన్నాయి. పాలకులు వారిని అణచివేసే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అరెస్టులు జరుగుతూనే ఉన్నాయి. అయితే మొదటి ప్రపంచ యుద్ధం మొదలవడంతో అప్పటికే చాలీ చాలని వేతనాలతో, అధిక పని భారంతో కష్టాలు పడుతున్న మహిళల కష్టాలు మరింతగా పెరిగాయి. ఆ కష్టాల నేపథ్యంలోనే 1917 మార్చి 8వ తేదీన రష్యాలోని పెట్రోగ్రాడ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. మహిళలే అధికంగా ఉన్న వస్త్ర పరిశ్రమ కార్మికులు ఆ నాడు సమ్మెకు దిగారు. అప్పటివరకు ఆదివారమే జరిగే

మహిళా దినోత్సవం మొదటి సరిగా గురువారం జరిగింది. అంటే సెలవు రోజు కాక సాధారణ పని దినం అన్నమాట. పెట్రోగ్రాడ్ లోని ఇతర పరిశ్రమలలోని కార్మికులు వీరికి మద్దతుగా సమ్మెలో చేరారు. అప్పటి ప్రధాన డిమాండ్లయిన శాంతి, ఆకలికి అంతం పలకాలన్న నినాదాలతో కార్మికులు లక్షలాదిగా సమ్మెలో పాల్గొన్నారు. అదే రాచరికం కూలిపోవడానికి చేసిన అక్టోబర్ మహా విప్లవానికి మూల మలుపయింది. మహిళలు అంతటి సమున్నత పాత్రను నిర్వహించారు. చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు.

ఆ పోరాటాల ఫలితంగానే పెద్ద ఎత్తున ఫెమినిస్ట్ ఉద్యమాలు ప్రపంచ వ్యాప్తంగా ముఖ్యం గా ఐరోపా అంతటా వ్యాపించాయి ఆ స్ఫూర్తి తోనే వలస దేశాలలో స్వతంత్రం కోసం ఉద్యమాలు ఊపందుకున్నాయి. ఆస్తి హక్కు కోసం, ఓటు హక్కు కోసం పెద్ద పెద్ద ఉద్యమాలు జరిగాయి. వందల సంవత్సరాలు పురుషులతో సమానంగా చదువుకునేందుకు, ఉన్నత విద్యకోసం, సామా జిక ఉత్పత్తిలో భాగస్వామ్యం కోసం మహిళలు పోరాడారు. ఓటు హక్కు ద్వారా పాలనలో భాగస్వాములుగా మారవచ్చని తమకు అనుకూల మయిన విధానాలు రూపొందించుకోవచ్చని కలలుకన్నారు.

**(తరువాయి 18వ పేజీలో)**




# ప్రధాని చిట్కాలతో పరీక్షల వత్తిడి తగ్గుతుందా?

"పరీక్షా పే చర్చ" పేరుతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఫిబ్రవరి 16న కొన్ని చిట్కాలతో పెద్ద సందేశమే యిచ్చారు. 10,12 తరగతుల పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థుల కోసం ఈ కార్యక్రమం వుద్దేశించబడిన్నట్లు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ వర్గాలు చెప్పుకొచ్చాయి. కానీ 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థులను భాగస్వాములను చేశారు. దేశ వ్యాప్తంగా 6 లక్షల హైస్కూళ్ళు, 35 వేల కాలేజీల్లోని 10 కోట్ల మంది విద్యార్థులు కార్యక్రమాన్ని వీక్షించే ఏర్పాట్లు చేసినట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రకాష్ జవదేకర్ చెప్పారు. ఢిల్లీలోని తాల్కతోరా స్టేడియంలో జరిగిన కార్యక్రమం దూర్‌దర్శన్, ఆకాశవాణి ద్వారా దేశమంతటా ప్రత్యక్ష ప్రసారం చేయడింది. పరీక్షలంటే భయపడవద్దని, వాటిని వినోదంగా భావించాలని, పండుగలా పాల్గొనాలని, పరీక్ష యోధుల్లా సన్నద్ధం కావాలని ప్రధాని ఉపోద్ఘాతంలో ఉద్బోధించారు. స్టేడియంలో ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్నవారితో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ఎంపిక చేయడిన విద్యార్థులతో అడిగించిన ప్రశ్నలకు సమాధానాల రూపంలో కొన్ని చిట్కాలు, సలహాలు చెప్పారు. దాదాపు గంటన్నర పైగా జరిగిన ఆ చర్చా కార్యక్రమంలోని ప్రధాని ప్రసంగం సారాంశంలో కొన్ని ముఖ్యమైన విషయాలు వున్నాయి. అహం బ్రహ్మాస్మి, ఆత్మ విశ్వాసం, యోగా, ధ్యానం, గురుశిష్య పరంపర వగైరా విషయాలను వివరించారు. చదువు కోసం సరస్వతిదేవిని పూజించినట్లే పరీక్షలు వ్రాసే సమయంలో హనుమంతుడిని తలుచుకోవాలనే విషయాలు తెలిసినవే అయినా స్వయం కృషి ప్రధానమని చెప్పారు. అంతకు ముందే ఆయన వ్రాసిన 200 పేజీల పుస్తకం "ఎగ్జామ్ వారియర్స్"లో కొన్ని చాప్టర్‌లలోని సారాంశాన్ని వివరించారు. ప్రధాని చిట్కాలు విద్యార్థులపై పరీక్షల వత్తిడిని తగ్గిస్తాయా అనేది అసలు సమస్య. అయితే ఆ పాటి చిట్కాలను దేశ ప్రధాన మంత్రే పని గట్టుకొని గొప్ప ఈవెంట్‌గా నిర్వహించాలా? అనే ప్రశ్నలు సందేహాలు సహజం.



**నాగటి నారాయణ**
**ఎస్‌టిఎఫ్‌ఐ**
**జాతీయ ఉపాధ్యక్షులు**

ఏ కార్యక్రమాన్ని అయినా తన సైద్ధాంతిక భావజాలానికీ, రాజకీయ ప్రయోజనానికి వినియోగించుకోవడంలో నరేంద్ర మోడీ నైపుణ్యం అందరికీ తెలిసిందే. ఈ కార్యక్రమంలోనూ ఆదే పని చేశారు. యోగా, ధ్యానం, సరస్వతి, హనుమాన్ అన్నీ హిందుత్వ విషయాలే కదా? ఇప్పుడు బోర్డ్ ఎగ్జామినేషన్స్ వ్రాసే విద్యార్థులు 2019 సాధారణ ఎన్నికల్లో కొత్త ఓటర్లు అవుతారు. వారందరినీ ఆకట్టుకునేందుకు ఈ కార్యక్రమాన్ని బాగా ఉపయోగించుకున్నట్లు పలువురు పరిశీలకులు విమర్శించారు. ప్రధాని హోదాలో ప్రభుత్వ ఖర్చుతో ఏక కాలంలో దేశమంతటా ఎంత భారీ ప్రచారం చేసుకున్నారో ఊహించవచ్చు. ఇందులో మరో ముఖ్యమైన విషయం హిందీని రుద్దడం. దేశ ప్రధానిగా హిందీ, ఇంగ్లీష్ రెండు భాషల్లో మాట్లాడవచ్చు. కాని మోడీ మొత్తం హిందీలోనే మాట్లాడారు. హిందీ ఏతర రాష్ట్రాల్లోని విద్యార్థులు ఉపాధ్యాయుల్లో అత్యధికులు హిందీ కంటే ఇంగ్లీష్‌లో అయితే ఎంతో కొంత అర్థం చేసుకోగలరు. కాని ప్రధాని ఆ పని చేయలేదు. ఇంగ్లీష్‌లో ప్రశ్నలు అడిగిన విద్యార్థులకు కూడా హిందీలోనే జవాబు చెప్పారు. "ఒకే దేశం ఒకే భాష'' అనే హిందుత్వ సిద్ధాంతాన్నే అమలు చేసుకున్నారు.

విద్యార్థుల బలవన్మరణాల్లో ప్రపంచంలో భారత దేశందే అగ్రస్థానం. అర్థాంతరంగా తనువు చాలిస్తున్న విద్యార్థుల సంఖ్య ఆయేటికాయేడు పెరిగిపోతోంది. 2014లో 8068 మంది, 2015లో 8934 మంది, 2016లో 9474 మంది చనిపోయినట్లు జాతీయ నేర నమోదు సంస్థ గణాంకాలు తెలియజేస్తున్నాయి. వీటిలో అధిక భాగం పబ్లిక్ పరీక్షల ముందు, ఫలితాలు వచ్చిన తరువాత వత్తిడి తట్టుకోలేక జరుగుతున్నవే. అలాంటి మరణాలకు కారణం విద్యార్థులు కారు. వారిని వత్తిడికి గురి చేస్తున్న అశాస్త్రీయ విద్యా విధానం, పరీక్ష పద్ధతులు, ఫలితాల కోసం పట్టు బడుతున్న విద్యాశాఖ అధికారులు, యాజమాన్యాలు, తల్లిదండ్రులు. ప్రైవేట్, కార్పోరేట్ కాలేజీలు చేస్తున్న వత్తిడి వల్లనే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదు పైన జాతీయ మానవ హక్కుల కమీషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) యిటీవల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇలాంటి అసలు కారణాలు పట్టించుకోకుండ వత్తిడి చేస్తున్న వారిని వదిలేసి వత్తిడికి గురౌతున్న వారికి సందేశాలు ఇవ్వడం వలన ఒరిగేది ఏముంటుంది?

విద్యారంగంపై కేంద్రం పెత్తనం పెంచుకోవడానికి మోడీ

# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యాశాఖకు 30% కేటాయించాలి

2018-19 విద్యా సంవత్సరానికి విద్యాశాఖకి రాష్ట్ర బడ్జెట్‌లో 30% కేటాయించాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డి డిమాండ్ చేశారు.

యుటియఫ్ రాష్ట్ర ఆఫీసు బేరర్ల సమావేశం మార్చి 2న విజయవాడలో షేక్ సాబ్జీ అధ్యక్షతన జరిగింది. రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా మార్చాలనే ముఖ్యమంత్రి ప్రకటనలు ఆచరణలో పెట్టాలంటే తగిన నిధులు కేటాయించాలని, విద్యాశాఖలో ఖాళీలు భర్తీ చేయాలని సమావేశం డిమాండ్ చేసింది.

విద్యాశాఖమంత్రి ప్రకటించిన "స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ" పాఠశాలలు ప్రతి పంచాయితికి ఒకటి ఏర్పాటు చేయాలన్నారు.

ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తొలగించాలని లేకుంటే ఆందోళనలు చేపడతామని ప్రకటించారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో సిపిఎస్ రద్దు చేస్తూ తీర్మానం చేయాలని సమావేశం డిమాండ్ చేశారు.

11వ పిఆర్‌సి కమిటీ వేయాలని, పిఆర్‌సి అరియర్స్ చెల్లించాలని జెఏసి ఆధ్వర్యంలో ఆందోళనలకు సిద్ధం అవుతున్నట్లు తెలియ జేశారు.

**ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా - విభజన చట్టంలోని హామీలు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ రాష్ట్ర కమిటీ తీర్మానించింది.**

ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్రం నిర్లక్ష్యవైఖరికి నిరసనగా జెఏసి ఆధ్వర్యంలో 13వ తేదీన సాయంత్రం జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, సభలో అందరూ పాల్గొనాలని యుటియఫ్ పిలుపునిచ్చింది.

మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలు మండల / జిల్లాస్థాయిలో నిర్వహించాలని తీర్మానించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్, సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, కోశాధికారి కె.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శులు గౌంటి గిరిధర్, డి.రాము, మహమ్మద్ జిలాన్, బి.శ్రీదేవి, బి.లక్ష్మీరాజా, జి.ప్రభాకరవర్మ, కె.సురేష్‌కుమార్, వి.కనకదుర్గ, సిహెచ్.పద్మావతి, ఎం.వాగ్దేవి, ఎ.కృష్ణసుందరరావు, ఎన్.గుణశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వం ఎంత తహతహలాడుతుందో కూడా ఈ ఉదంతం తెలియజేస్తుంది. ప్రధాని చర్చా కార్యక్రమాన్ని ఎంత మంది విద్యార్థులు చూశారో, విన్నారో రుజువుల (ఫోటోలు, విడియో క్లిపింగ్)తో సహా నివేదికలు పంపాలని హెచ్‌ఆర్డీ ఆదేశాలు ఇచ్చింది. చాలా ప్రభుత్వ పాఠశాలల్లో టెలివిజన్ సెట్లు లేవు, ఉన్న వాటిలో పని చేస్తున్నవి తక్కువ. రేడియోల వాడకం కూడ తగ్గిపోయింది. టీవిలు పని చేసిన చోట కూడా ప్రధాని హిందీ ప్రసంగం అర్థం కాకపోవడం వల్ల మరియు మధ్యాహ్న భోజనం చేయనివ్వకుండ రెండు గంటల వరకు బలవంతంగా కూర్చోబెట్టడం వలన విద్యార్థులు చాలా ఇబ్బంది పడ్డారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఆ కార్యక్రమాన్ని అమలు చేసేది లేదని ముందే ప్రకటించింది. పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు సెలవులు ఇచ్చామనే కారణంతో ఒడిస్సాలో అమలు చేయలేదు. తెలుగు రాష్ట్రాల్లో మరియు తమిళనాడులో మొక్కుబడిగా అమలు చేశారు. అయినా ఉమ్మడి జాబితాలోని విద్యారంగంలో విధానాల రూపకల్పన, నిధుల విడుదల బాధ్యతలకు పరిమితం కావాల్సిన కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు చూసుకోవాల్సిన పరీక్షల విషయంలో జోక్యం చేసుకోవడం ఏమిటనే ప్రశ్నలు ముందుకు వస్తున్నాయి.

పాఠాలు, పరీక్షల వత్తిడి తగ్గించి, ఆటపాటలతో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవకాశం కల్పించేందుకు సిలబసును సగం తగ్గించాలని కేంద్ర విద్యా మంత్రి చేస్తున్న ప్రకటనలు స్వాగతించదగినవి. ఆ విషయాన్ని గతంలోనే ఢిల్లీ విద్యాశాఖ మంత్రి మానిష్ సిసోడియా ప్రతిపాదించారు. అలాంటి విషయాలను చర్చించి అమలు చేస్తే నిర్మాణాత్మకంగా వుంటుంది. ప్రధానితో సహా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు పూనుకుంటే విద్యార్థులతో పాటు విద్యారంగానికి ఎంతో మేలు చేకూరుతుందని ఆశించవచ్చు. ◐

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతో పాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియ జేయగలరు.

**ఉత్తరాల ద్వారా .... "ఐక్యఉపాధ్యాయ"**, యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారివీధి, గవర్నరుపేట, విజయవాడ-520002. **E-Mail : ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

– సంపాదకవర్గం

సమకాలీనం

# ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు





కెఎస్ లక్ష్మణరావు
మాజీ శాసనమండలి సభ్యులు


ఐదు దశాబ్దాలక్రితం ఆంధ్రులు "విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు" అంటూ ఉద్యమించి విశాఖ కర్మాగారాన్ని సాధించుకున్నారు. నేడు "ప్రత్యేక హోదా-ఆంధ్రుల హక్కు" అంటూ ప్రతి ఆంధ్రుడు నినదించవలసిన సమయం ఆసన్నమైనది. పార్లమెంట్ సాక్షిగా ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఐదేళ్లపాటు ప్రత్యేక హోదా కల్పిస్తామని, ఐదేళ్లుకాదు పదేళ్లపాటు ప్రత్యేక హోదా కల్పించాలని ఆనాటి ప్రతిపక్ష నేత వెంకయ్యనాయుడు కోరటం, పదేళ్లుకాదు పదిహేనేళ్లపాటు ప్రత్యేక హోదా కల్పించాలని తిరుపతి వెంకటేశ్వర స్వామి సాక్షిగా చంద్రబాబు నాయుడు కోరటం చరిత్రలో భాగమై పోయాయి. ఆంధ్రులను మోసగిస్తూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రత్యేకహోదా బదులుగా అంగీకరించిన ప్రత్యేక ప్యాకేజికి చట్ట బద్ధత కల్పించకపోగా, ఇంతవరకు హామీ అమలు జరగలేదు. 2016 సెప్టెంబర్ 7న అరుణ్‌జైట్లీ ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజి ఎంత మాత్రం ప్రత్యేక హోదాతో సరికాదు. ప్రత్యేక హోదా సాధించ టానికి గత 4 యేళ్లుగా వివిధ రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు, మేధావుల సంఘాలు కృషి చేస్తున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కీలకమైన ప్రత్యేక హోదా రాజకీయ ఎజెండాగా మారవలసిన అవసరమున్నది.

### ప్రత్యేక హోదా – ప్రత్యేక తరగతి హోదా

భారత రాజ్యాంగం ప్రత్యేక హోదా 370వ నిబంధన ప్రకారం జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రానికి ఇచ్చినది. ఒక రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలంటే రాజ్యాంగ సవరణ అవసరం. కాని ఆంధ్రప్రదేశ్‌కు మనం కోరుతున్నది ప్రత్యేక తరగతి హోదా (స్పెషల్ కేటగిరి స్టేటస్). ఇది ఇవ్వటానికి రాజ్యాంగ సవరణ అవసరం లేదు. 1969లో గాడ్గిల్-ముఖర్జీ ఫార్ములా ద్వారా ప్రత్యేక తరగతి హోదా ఇవ్వటం ప్రారంభ మైనది. ప్రత్యేక తరగతి హోదా ఇవ్వాలంటే చట్టం కూడా అవసరం లేదు. ప్రణాళికా సంఘం సిఫార్సు చేసి, జాతీయ అభివృద్ధి మండలి ఆమోదిస్తే సరిపోతుంది. గతంలో 11 రాష్ట్రాలు - అస్సాం, నాగాలాండ్, జమ్మూ-కాశ్మీర్, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, ఉత్తరఖండ్, త్రిపుర, హిమాచల్ ప్రదేశ్, సిక్కిం ప్రత్యేక తరగతి హోదా పొందాయి. ఈ రాష్ట్రాలకు ప్రత్యేక తరగతి హోదా ఇవ్వటానికి రాజ్యాంగ సవరణగాని, ప్రత్యేక చట్టంగాని చేయలేదు.



### ప్రత్యేక వర్గ హోదా – ప్రయోజనాలు

ఒక రాష్ట్రానికి ప్రత్యేక వర్గ హోదా లభిస్తే అనేక ప్రయోజనాలు సమకూరతాయి. అవి...

ఎ) కేంద్రం అందించే ఆర్థిక సహాయం మొత్తంలో 90% గ్రాంటుగాను, 10% ఋణంగాను అందు తుంది. ప్రత్యేక వర్గ హోదా లేని రాష్ట్రాలకు 30% గ్రాంటుగాను 70% ఋణంగాను అందుతుంది.

బి) కేంద్రం ఖర్చుచేసే మొత్తం ప్రణాళిక వ్యయంలో 30% ప్రత్యేక వర్గ హోదా రాష్ట్రాలకు, 70% ఇతర రాష్ట్రాలకు అందుతుంది.

సి) ఎక్సైజ్ డ్యూటీలు, ఇతర పన్నులలో రాయితీలు లభిస్తాయి. దీని వలన పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టి పరిశ్రమ స్థాపనకు ఆసక్తి చూపుతారు.

డి) ప్రత్యేకవర్గ హోదా రాష్ట్రాలు తమ ఋణాలు చెల్లించే విషయంలో వాయిదాలు వేసుకోవచ్చు. ఋణాలను రీ-షెడ్యూల్ చేసుకో వచ్చు.

ఇ) విదేశీ ఋణ ఆధారిత ప్రాజెక్టుల నిధుల విషయంలో ఈ తరహా రాష్ట్రాలకు 90:10 నిష్పత్తిలో నిధులు లభిస్తే, మిగతా రాష్ట్రాలకు ఎంత ఇస్తే అంత తిరిగి చెల్లించే పద్ధతిలో నిధులు మంజూరు అవుతాయి.

ఎఫ్) ప్రత్యేక ప్రణాళికా సహాయం ఆధారిత ప్రాజెక్టుల నిధుల విషయంలో 90% గ్రాంటుగాను, 10% ఋణంగాను లభిస్తాయి. అదే ప్రత్యేక కేంద్ర సహాయమైతే 100% గ్రాంటుగా లభిస్తుంది.

జి) ఏక్సలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్ ప్రోగ్రాం క్రింద ప్రత్యేక వర్గ హోదా రాష్ట్రాలకు 90% గ్రాంట్‌గా లభిస్తే, మిగతా రాష్ట్రాలకు ప్రాజెక్టు వ్యయంలో 25% నిధులు మాత్రమే లభిస్తాయి.

హెచ్) ప్రత్యేకవర్గ హోదా పొందిన రాష్ట్రాలకు గిరిజన ప్రాంతాలు, కొండ ప్రాంతాలు, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు లభిస్తాయి.

### ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక వర్గ హోదా సంజీవినే

ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతమున్న పరిస్థితులలో ప్రత్యేక వర్గ హోదా సంజీవినిలాగా పనిచేస్తుంది. 2014 జూన్ 2న విభజన నాటికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలు జనాభా నిష్పత్తి 58.32:41.68 కలిగి ఉన్నాయి. అదే సమయంలో ఏపి ఆదాయం 47% ఉంటే తెలంగాణా ఆదాయం 53% ఉన్నది. విభజన అనంతరం తలసరి ఆదాయం ఏపిలో రూ.1,03,000 ఉంటే, తెలంగాణాలో రూ.1,38,000 ఉండగా, కర్నాటకలో రూ.1,40,000 ఉన్నది. విభజన నాటికి 16వేలకోట్ల లోటు బడ్జెట్‌తో రాష్ట్రం ఉన్నది. అదే తెలంగాణా రాష్ట్రానికి 3,555 కోట్ల మిగులు ఉన్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆనాడు విడుదలచేసిన శ్వేతపత్రం రాష్ట్ర

ఆర్థిక పరిస్థితి సంక్షోభ స్థితిలో ఉన్నదని వివరించినది. రెవెన్యూ లోటు 4.8%, ఆర్థిక లోటు 7.18% ఉంటుందని తెలిపినది. నూతన రాష్ట్రంలో వేతనాలు, పింఛన్లు ఖర్చు దాని సొంత రెవెన్యూలో 73% మేర ఉంటుంది. ఉమ్మడి రాష్ట్రంతో పోలిస్తే ఇది 58% ఎక్కువ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల రాష్ట్రీయోత్పత్తి ఉమ్మడి రాష్ట్ర జిఎస్‌డిపిలో 55.7% మాత్రమే. 58% జనాభా కలిగిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ఉమ్మడి రాష్ట్రంలో "విలువ ఆధారిత పన్ను" (వ్యాట్‌లో) 46.6% మాత్రమే లభిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో 13 జిల్లాలలో పారిశ్రామికాభివృద్ధి గత ఆరు దశాబ్దాలలో పరిమితంగానే జరిగినది. ఒక విశాఖపట్నం నగరాన్ని మినహాయిస్తే మిగిలిన ఏ ప్రాంతంలోను భారీ పరిశ్రమల స్థాపన జరగలేదు. గత ఆరు దశాబ్దాలుగా పారిశ్రామికాభివృద్ధి హైదరాబాద్ చుట్టూ కేంద్రీకృతమైనది. బిహెచ్ఇఎల్, ఐడిపిఎల్, మిధాని, డిఆర్‌డిఎల్, ఆల్విన్, హెచ్ఎంటి వంటి ఎన్నో పరిశ్రమలు హైదరాబాద్‌లో ఏర్పడ్డాయి. వేలాదిమందికి ఉపాధి కల్పన జరిగినది. అనేక జాతీయ పరిశోధనా సంస్థలు హైదరాబాద్‌లో అభివృద్ధి చెందాయి. పారిశ్రామికీకరణ ద్వారానే అభివృద్ధి జరుగుతుందనే వాదనకు హైదరాబాద్ ఉదాహరణగా నిలిచినది. ఉమ్మడి రాష్ట్రంలో ఐటి రంగం అభివృద్ధి చెంది షుమారు 65వేల కోట్ల ఎగుమతులు జరగగా, ప్రస్తుతం ఏపి నుండి కేవలం 1,600 కోట్ల ఐటి రంగ ఎగుమతులు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికీకరణ జరగాలంటే ప్రత్యేక వర్గ హోదా అవసరం.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 366 ఇంజనీరింగ్ కళాశాలలు, 30 విశ్వ విద్యాలయాలు, 120 బి.ఫార్మసీ కళాశాలలు, 1174 డిగ్రీ కళాశాలలు, 320 ఎంసిఏ, ఎంబిఏ కళాశాలలు కొనసాగుతున్నాయి. వీటి నుండి ప్రతి సంవత్సరం షుమారు 4 లక్షలమంది విద్యార్థులు డిగ్రీలు పూర్తిచేసి బయటకు వస్తున్నారు. వీరికి ఉపాధి అవకాశాలు పెరగాలంటే రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు, ఐటి రంగ పరిశ్రమలను స్థాపించాలి. ప్రత్యేక వర్గ హోదా ద్వారా లభించే రాయితీలతో పారిశ్రామికవేత్తలను ఆకర్షించవచ్చు.

### ప్రత్యేక వర్గ హోదా – భిన్నమైన వాదనలు – సమాధానాలు

1. **విభజన చట్టంలో లేదు :** బిజెపి నాయకుడు సిద్దార్థ సింగ్‌తో సహా అనేకమంది బిజెపి నాయకులు, మంత్రులు ప్రత్యేక హోదా గురించి విభజన చట్టంలో చేర్చలేదని వాదిస్తున్నారు. ఒక రాష్ట్రానికి ప్రత్యేక వర్గ హోదా ఇవ్వటానికి రాజ్యాంగ సవరణగాని, చట్టంలో చేర్చటంగాని అవసరం లేదు. గతంలో ఇచ్చిన 11 రాష్ట్రాలకు ప్రణాళికా సంఘం సిఫార్సులతో, జాతీయ అభివృద్ధి మండలి ఆమోదంతో జరిగినది. ఆంధ్రప్రదేశ్‌కు కూడా అదే విధంగా ఇవ్వవచ్చు.
2. **ప్రణాళికా సంఘం రద్దయిపోయినది :** కొంతమంది ప్రణాళికా సంఘం రద్దయిపోయినది కాబట్టి ప్రత్యేక వర్గ హోదా ఇవ్వటం సాధ్యంకాదని వాదిస్తున్నారు. 1950లో ఏర్పడిన ప్రణాళికా సంఘం 2014 డిసెంబర్‌తో రద్దయినది. 2015 జనవరి 1 నుండి 'నీతిఆయోగ్' ఏర్పడినది. గతంలో ప్రణాళికా సంఘం నిర్వహించిన బాధ్యతలను ప్రస్తుతం నీతిఆయోగ్ నిర్వర్తిస్తున్నది. అందువలన ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక వర్గ హోదాను నీతి ఆయోగ్ ద్వారా సిఫార్సు చేయించి, జాతీయ అభివృద్ధి మండలి ఆమోదించవచ్చు.
3. **14వ ఆర్థిక సంఘం ఇవ్వొద్దు అని చెప్పినది :** భారత రాజ్యాంగం 280వ నిబంధన ప్రకారం 5 ఏళ్ళకొకసారి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ సంఘం కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆర్థిక వనరుల పంపిణీకి మార్గదర్శక సూత్రాలను రూపొందిస్తుంది. 2013 జనవరి 2న 14వ ఆర్థిక సంఘం వై.వి.రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సంఘం 2015 ఫిబ్రవరి 24న నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించినది. ఈ సంఘం రాష్ట్రాలకిచ్చే పన్నుల వాటాను 32% నుండి 42%కి పెంచినది. ఈ వాటా అన్ని రాష్ట్రాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌కి కూడా పెరిగినది తప్పితే ప్రత్యేకంగా ఒరిగిందేమీ లేదు. ఆర్థిక సంఘానికి, ప్రత్యేక హోదాకు ఎటువంటి సంబంధం లేదు. ప్రత్యేక హోదా మంజూరు చేసే అంశం ఆర్థిక సంఘం పరిధిలోనిది కాదు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఒక సెమినార్‌లో 14వ ఆర్థిక సంఘం సభ్యులు అభిజిత్‌సేన్ మాట్లాడుతూ 14వ ఆర్థిక సంఘం ప్రత్యేక హోదా గురించి ఎటువంటి ప్రస్తావనలు చేయలేదని చెప్పారు. కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ ఏ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వొద్దని ఆర్థిక సంఘం సిఫార్సు చేసినదని చెప్పటం ఆంధ్రులను వంచించటమే. గత రెండేళ్ళలో ఏపికి 70వేల కోట్లకుపైగా సహాయం అందించామని కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి జయంత్‌సిన్హా చెప్పారు. దేశ జనాభాలో 4% ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు ఇతర రాష్ట్రాలకు ఇచ్చినట్లే ఇచ్చారు తప్ప, అదనంగా ఇచ్చినదేమీ లేదు.
4. **ఇతర రాష్ట్రాలు అడుగుతున్నాయి :** ప్రత్యేక వర్గ హోదాను ఆంధ్రప్రదేశ్‌తోపాటు బీహార్, ఒడిస్సా, గోవా, కర్నాటక వంటి రాష్ట్రాలు కూడా అడుగుతున్నాయి అని కొంతమంది కేంద్ర మంత్రులు, నాయకులు వాదిస్తున్నారు. ఆ రాష్ట్రాలకు ఇస్తారా? లేదా? అనేది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అనవసరం. ఆ రాష్ట్రాలకు కూడా ఇస్తే ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎటువంటి అభ్యంతరం లేదు. కాని ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు, పారిశ్రామికీకరణ, ఉపాధి అవసరాల దృష్ట్యా ప్రత్యేక వర్గ హోదా అవసరం. ఆ రాష్ట్రాలను ఒప్పించవలసిన బాధ్యత కేంద్రంపై ఉన్నది.
5. **ఆనాటి ప్రధాని హామీకి విలువ ఉన్నదా? :** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా అంశం విభజన చట్టంలో లేదంటూ కేంద్ర ప్రభుత్వం తప్పించుకోవటానికి వీల్లేదని సముద్ర చట్టాల అంతర్జాతీయ న్యాయమూర్తి, రాజ్యాంగ నిపుణుడు, పద్మభూషణ్ డా॥ పి.సి.రావు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై చర్చ సందర్భంలో ఆనాటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ఆంధ్రప్రదేశ్‌కు ఐదేళ్ళపాటు ప్రత్యేక హోదా కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీకి న్యాయబద్ధత ఉంటుందని డాక్టర్ రావ్ చెప్పారు. బిల్లు ఆమోదం పొందకముందే ప్రధానమంత్రి భారతీయ జనతాపార్టీ నాయకులు అరుణ్‌జైట్లీ, వెంకయ్య నాయుడులతో చర్చించి రూపొందించారు కాబట్టి, ఇప్పుడు వారిద్దరూ చట్టంలో ప్రత్యేక హోదా చేర్చలేదని చెప్పటం భావ్యం కాదని డాక్టర్ పి.సి.రావ్ పేర్కొన్నారు. ఆనాడు ప్రధానమంత్రి ఇచ్చిన హామీకి చట్టబద్ధత ఉన్నది కాబట్టి వెంటనే ఏపికి ప్రత్యేక హోదా ప్రకటించాలి.



# ఫలితాలే పాత్రిపదికా? ప్రమాణాలు కాదా...?

పాఠ్యాంశాలు ఆచరణాత్మకంగా లేకుంటే ఫలితాలు అంతంత మాత్రంగా ఉంటాయి. నేటి పాఠ్యాంశాలు జీవన వికాసాన్ని విస్మరించే విధంగా ఉన్నాయి. జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎలా అధిగమించాలో విద్యార్థిదశలోనే నేర్పిస్తే భవిష్యత్ మీద వారికి భరోసా కలుగుతుంది. జీవితంలో పరీక్షలు ముందొస్తే విద్యార్థిదశలో పరీక్షలు విద్యాసంవత్సరం చివరలో వస్తాయి. దురదృష్టవశాత్తు విద్యార్థి జీవితం నిత్యం పరీక్షలతోనే ముడిపడిపోయింది. నిరంతర సమగ్ర మూల్యాంకనం అమలుచేసినతర్వాత విద్యార్థిలతో పాటు ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.

సిసిఈ విధానం అమలుచేయడానికి ముందు ప్రతి విద్యా సంవత్సరంలో జులైనెలాఖరులో, ఆగష్టు నెలాఖరులో, నవంబర్ నెలాఖరులో మరల జనవరి నెలాఖరులో నాలుగు యూనిట్‌టెస్ట్‌లు జరిగేవి. అదేవిధంగా సెప్టెంబర్ నెలలో క్వార్టర్లీ పరీక్షలు, డిసెంబర్‌నెలలో అర్థసంవత్సర పరీక్షలు, మార్చి నెలాఖరులో వార్షిక పరీక్షలు జరిగేవి. కానీ నిరంతర సమగ్ర మూల్యాంకనం అమలులోకి వచ్చిన తర్వాత పరీక్షావిధానం పూర్తిగా అస్తవ్యస్తం అయి పోయింది. యూనిట్ టెస్ట్‌ల స్థానంలో ఫార్మేటివ్ అసెస్‌మెంట్‌లు వచ్చాయి. త్రైమాసిక మరియు అర్థసంవత్సర పరీక్ష ల స్థానంలో సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షలు వచ్చాయి. ప్రతి విద్యాసంవత్సరం ప్రారంభానికిముందే ఆంధ్రప్రదేశ్ ఎస్ సి ఇ ఆర్ టి అకడమిక్ క్యాలెండర్‌ను విద్యావేత్తలు మరియు ఉపాధ్యాయసంఘాలతో చర్చించి విడుదలచేస్తుంది. దానినను సరించి ఆ విద్యాసంవత్సరంలో నిర్వహించవలసిన అకడమిక్ కార్యక్రమాలు అంటే ప్రతి తరగతికి, ప్రతి సబ్జెక్టుకు సంబంధించి ఏయే నెలల్లో ఏయే పాఠ్యాంశాలు బోధించాలో అదేవిధంగా ప్రభుత్వం విద్యాశాఖ నిర్ణయించిన ప్రత్యేక కార్యక్రమాలు, సైన్స్‌డే, వన మహోత్సవం వంటి ఎక్స్‌ట్రా కరిక్యులం కార్యక్రమాలు నిర్దేశించబడతాయి. అదేవిధంగా పరీక్షలు ఏనెలలో ఏయే తేదీలలో జరగాలో కూడా ముందుగానే తెలియజేయబడతాయి.



**ఎస్.పి.మనోహర్ కుమార్**
UTF కృష్ణా జిల్లా అధ్యక్షులు

ఈ విద్యాసంవత్సరంలో విద్యాశాఖ ఏపరీక్షలను సరిగా జరపలేకపోయింది. జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు పని నామమాత్రంగా అయిపోయింది. సమ్మేటివ్ పరీక్షలు ఎంత గందర గోళంగా జరిగాయో మనకు తెలుసు. సిసిఇ విధానంలో నిరంతర మూల్యాంకనం చేయవలసినది ఆ పాఠ్యాంశాల్ని బోధించిన ఉపాధ్యాయుడు. విద్యార్థిస్థాయికి అనుగుణంగా ఆయా సామర్థ్యాలను ఉపాధ్యాయుడు పరీక్షద్వారా మూల్యాంకనం చేస్తాడు. కానీ పరీక్షపేపరును రాష్ట్రస్థాయిలో ముద్రించి వాటిని డిసిఇబిల ద్వారా అన్ని పాఠశాలలకు పంపిణీ చేయడం జరిగింది. కానీ పరీక్ష పేపర్లు ముందుగానే వాట్సప్, యూట్యూబ్ లద్వారా లీక్ కావడంతో ప్రభుత్వం సమ్మేటివ్ పరీక్షలను రద్దుచేసింది. నేటికీ పరీక్షపేపర్ల లీక్‌కు కారణమయినవారిని ప్రకటించడంగానీ, వారిపై చర్యలు తీసుకోవడం గానీ జరుగలేదు. పరీక్షపేపర్ల ముద్రణ, రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు పంపిణీ పేరుతో కోట్లాదిరూపాయలు నష్టం వాటిల్లినా కారకులపై ఎటువంటి చర్యతీసుకోలేని ప్రభుత్వ విధానం గర్హనీయం. జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డును నామమాత్రంగా చేయడం, పరీక్ష విధానాన్ని రాష్ట్ర స్థాయికి కేంద్రీకృతం చేయడం వ్యవస్థలో లోపాన్ని చూపిస్తుంది.

ఎస్ ఎ -1ను రద్దుచేసిన విద్యాశాఖ ఐదు నెలలు గడిచినా పరీక్షలను నిర్వహిస్తారో లేదో అనే అనిశ్చితి పరిస్థితిని కొనసాగించి డిసెంబర్‌నెలలో ఎస్ ఎ-2 పరీక్షలు జరపాల్సిన సమయంలో ఎస్‌ఎ-1 ను నిర్వహించింది. ఈ దఫా మరోవిచిత్రం ఏమిటంటే ఆబ్జెక్టివ్ పరీక్షావిధానంలో 8 మరియు 9 వ తరగతులకు నిర్వహిం చారు. విద్యార్థులకు విశ్లేషణ సామర్థ్యం, విషయ పరిజ్ఞానం, సృజనాత్మకత పెంపొందించేందుకు ఉపయోగపడే విధానాన్ని ఎత్తివేసి బహుళైచ్ఛిక విధానంలో పరీక్షలు నిర్వహించడం జరిగింది. విద్యావేత్తలు, మేధావులు, ఉపాధ్యాయ వర్గం ఎంతగా వ్యతిరేకించినా విద్యాశాఖ 8,9 విద్యార్థులకు ఓఎంఆర్ ఆన్సర్ షీట్ ద్వారా ఆబ్జెక్టివ్ విధానంలో పరీక్షలను నిర్వహించింది. అదే ఉపాధ్యాయులనైతే మూడు రోజుల్లో మూల్యాంకనంచేసి మార్కులు ఆన్‌లైన్ చేయాలని ఒత్తిడి పెట్టే అధికారులు మాత్రం అదికూడా అసమగ్రంగా ఇవ్వడం జరిగింది. కానీ ఆ పరీక్షల ఫలితాలను మూడునెలల తర్వాత ఫిబ్రవరి చివరిలో ప్రకటించడం జరిగింది. అదే ఉపాధ్యాయులైతే అదేవారంలో ఆయా పరీక్షల పేపర్ల మూల్యాంకనం జరిపి విద్యార్థులకు మార్కులు అదేవిధంగా విద్యార్థి చేసిన తప్పులు సరిచేసుకొనేవిధంగా, వారికి మార్గదర్శనం చేసేవారు. కానీ ఈ ఆబ్జెక్టివ్ విధానంలో ఓఎంఆర్ ఆన్సర్ షీట్ కావడంతో విద్యార్థులకు తాముచేసిన తప్పులు సరిచేసుకొనే అవకాశంలేకుండా పోయింది.

పదవ తరగతి విద్యార్థులకు మార్చి 15వతేదీనుంచి పబ్లిక్ పరీక్షలు జరగబోతున్నాయి. కానీ అంతకు ముందు జరుగుచున్న ప్రీ- ఫైనల్ పరీక్షలు ఫిబ్రవరి26 వతేదీనుంచి మార్చి10వతేదీ వరకూ జరుగుతాయి. 5 రోజుల గ్యాప్‌తో మరల విద్యార్థి పబ్లిక్ పరీక్షలను ఎదుర్కోవాలి. కనీస ఒత్తిడిని తట్టుకునే విధంగా, పునరభ్యసనానికి అనుగుణంగా తగినంత సమయం పబ్లిక్ పరీక్షల ముందు ఇవ్వాల్సిఉంది. కానీ విద్యాశాఖ తన అనాలోచిత చర్యలతో

విద్యార్థులను ఉపాధ్యాయులను తీవ్ర గందరగోళానికి,ఆందోళనకు ఒత్తిడికి గురిచేస్తుంది. దీనికి తోడు పబ్లిక్ పరీక్షలలో 100% ఫలితాలు రావాల్సిందేనంటూ అధికారులు ఉపాధ్యాయులను తీవ్ర వత్తిడికి లోనయ్యేట్లు చేస్తున్నారు.

దేశ ప్రధాని ఢిల్లీలోని తాల్కతోరా స్టేడియంలో విద్యార్థులతో నిర్వహించిన "పరీక్షా పర్ చర్చా" కార్యక్రమంలో పరీక్షలంటే భయపడవద్దని, వాటిని వినోదంగా భావించాలని, పండుగలా పాల్గొనాలని, పరీక్షాయోధుల్లా పాల్గొనాలని చెప్పారు. వాస్తవ పరిస్థితి ఏవిధంగా ఉందో పాలకవర్గాలు తెలుసుకోవాలి. విద్యార్థుల అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన ఆయన వాస్తవానికి దూరంగా తన సైద్ధాంతిక భావజాలాన్ని ప్రకటిస్తూ అహం బ్రహ్మాస్మి, యోగా,ధ్యానం, గురుశిష్యపరంపర, చదువుకోసం సరస్వతిదేవిని పూజించినట్టే పరీక్షల సమయంలో హనుమంతుడ్ని తలచుకోవాలని చెప్పడం ద్వారా తన భావజాలానికి విద్యార్థులు లోనయ్యేట్లు చేయడం నిజంగా దారుణం.తన 'ఎగ్జామ్ వారియర్స్' పుస్తకాన్ని ప్రమోట్ చేసుకునే విధంగా విద్యార్థులతో చర్చలను నడపడం జరిగింది. శాస్త్రీయ విజ్ఞానాన్ని, ప్రయోగాల ద్వారా నిరూపితమయ్యే నిజాలు ఫలితాలను చెప్పాల్సిన పాలకులు ఏవిధంగా ప్రవర్తిస్తున్నారో కేంద్ర మానవ వనరుల సహాయమంత్రి సత్యపాల్ సింగ్ ప్రకటనల్లో మనకు తెలుస్తుంది. డార్విన్ సిద్ధాంతాన్ని, మానవ పరిణామక్రమాన్ని తప్పుపట్టేవిధంగా మరియు పాఠశాలలు వాస్తు సరిగా లేనందువల్లే విద్యార్థులు సరిగా చదవలేకపోతున్నారని ప్రకటనలు, ఇవ్వడం వారి విద్యావిజ్ఞత ఎలాంటిదో తెలుస్తుంది.

కేంద్రంలోగానీ రాష్ట్రంలోగానీ విద్యారంగం, పరీక్షావిధానం అందరికీ అమోదయోగ్యమయిన విధానంగా లేదన్నది సుస్పష్టం. పరీక్షలు వికేంద్రీకరణ విధానంలోనే జరిగినట్లయితే విద్యార్థిని ఉపాధ్యాయుడు ఆయావిద్యార్థుల స్థాయిననుసరించి అంచనా వేయగలుగుతారు. అలా లేనట్లయితే నిరంతర సమగ్ర మూల్యాం కనంలో నిరంతర మరియు సమగ్ర అనేవి ఎగిరిపోయి ఒక్క మూల్యాంకనం మాత్రమే మిగులుతుంది.విద్యార్థి పాస్ అయినాడా? లేక ఫెయిల్ అయినాడా? అనేదానికి ఇచ్చే విలువ విద్యార్థి నేర్చుకున్న జీవననైపుణ్యాలకు ఇవ్వకపోవడం వలన నేడు ప్రమాణాలకంటే ఫలితాలకు ఎక్కువ విలువనిస్తున్నారు. ఇది మన విద్యావ్యవస్థకు మంచిది కాదు. విద్యాసంవత్సరం మొదట్లోనే అకడమిక్ క్యాలండర్‌ను ఉపాధ్యాయ సంఘాలతో, విద్యావేత్తలతో మేధావులతో చర్చించి ఖరారుచేసి వాటిని ఎటువంటి మార్పులు లేకుండా అమలుచేయాలి.

## ఏపిఎస్ వర్ధంతి సభలు జరపండి

ఉపాధ్యాయ ఉద్యమ అగ్రనాయకులు, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అమరజీవి అప్పారి వెంకటస్వామి 2001 మార్చి 21న మరణించారు. ఆదర్శ వంతమైన, త్యాగపూరితమైన ఆయన జీవితం నేటితరం ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకం. రాష్ట్రంలో అన్ని జిల్లా / డివిజన్ / పట్టణ / మండల కేంద్రాలలో మార్చి 21 నుండి 31 వరకు ఏపిఎస్ వర్ధంతి సభలు నిర్వహించి నివాళులర్పించాలని, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలో నెలకొన్న ఉపాధ్యాయ సమస్యలు, విద్యారంగ పరిస్థితులను వివరించి తదుపరి కార్యాచరణకు ఉపాధ్యాయులను సిద్ధం చేయాలని యుటియఫ్ కోరుతున్నది.

కవిత

# అకాల యంత్రం

– పి. హెచ్. ఎస్. ఆర్. ప్రసాద్, సీతానగరం,తూ॥గో॥ జిల్లా

అంతకు ముందు వరకూ
అక్కడ
అంతా సవ్యంగానే జరిగేది
తొలివేకువ ఝామున కోడి కూసినట్లు!
నవ వసంత ఋతువున కోయిల పాడినట్లు!!
అంతుకు ముందు వరకూ
అక్కడ
అంతా సహజంగానే జరిగేది
పిల్ల తెమ్మెర స్పర్శకు
పూలబాల నవ్వినట్లు!
తూర్పుగాలి పిలుపుకు
వరిచేను తుళ్ళినట్లు!!
అక్కడ
ఒక తరగతి గదిలో
అక్షరాల దారుల వెంట
చేతివేళ్ళు ఒద్దికగా అడుగులు వేసేవి
మరో తరగతి గదిలో
అంకెల బారుల వెంట
చిట్టి బుర్రలు ఉత్కంఠతో పరుగులు తీసేవి
తలెత్తుకుని నిలబడే ప్రశ్నలూ
భుజంతట్టి దారిచూపే సమాధానాలు
వీటన్నింటితో
పాఠశాల విజ్ఞాన చంద్రశాల లా ఉండేది
ఉన్నట్టుండి
ఈ
చదువులమ్మ పుట్టినింటికి
'కాల' దోషం పట్టింది
ఎక్కడినుంచి వచ్చిందో
ఒక మాయదారి యంత్రం
జాతకరత్న మిడతంబొట్లు లా
ఊడిపడింది
దీనికి గజినీ లా గుర్తింపు సమస్య
రోజు చూస్తున్నా
ఎవరు నువ్వంటుంది?
మర్యాద రామన్నలమని కళ్ళెర్రజేస్తే
'ఆధార్' మేంటి అంటుంది?
నిన్ను నిన్నుగా గుర్తించడానికి
ఇది...
కళ్ళు తేలేస్తుంది
గుడ్లు మిటకరిస్తుంది
తెల్లమొహమేస్తుంది
చివరికి నీ మొహాన
ఒక ఇంటూ మార్కు పారేసి
బయోమెట్రిక్ మిస్ మేచ్ అంటుంది
ఈ ప్రారబ్దం గురించి
కాల జ్ఞానంలో బ్రహ్మంగారు చెప్పే ఉండొచ్చు
ఈ ఉత్పాతం గురించి
'టైమ్ మెషిన్'లో హెచ్.జి.వెల్స్ ఊహించే ఉండొచ్చు
ఏది ఏమైనా
ప్రభుత్వ పాఠశాలలకు
ఇక రాబోయేదంతా...
అకాలమే!!
ఆచార్యా!!!



# పిల్లలు సొంతంగా నేర్చుకుంటారా?
## (Self Learning)

టీచర్ సహకారంలేకుండా పిల్లలు స్వయంగా నేర్చుకోగలరా? అలా నేర్చుకోగల్గితే ఎలాంటి విషయాలు నేర్చుకొంటారు? వారికై వారు ఎలా సాధన చేస్తారు? ఇందుకు సంబంధించి నా తరగతి గదిలో జరిగిన ఒక సంఘటన వివరిస్తాను.

నేను 2,3 తరగతులకు గణితం చెబుతున్నాను. పిల్లలు అవధానంలో ఉన్నారో లేదోనని ఒకసారి పరిశీలించాను. 3వ తరగతి విద్యార్థి వంశీ తలవంచుకొని ఏదో చేస్తున్నాడు.

"వంశీ ఏమి చేస్తున్నావు?" అడిగాను.

"బొమ్మలేసుకొంటున్నాను"

"నేను చెప్పే లెక్కలు చేయవా?"

"చేయను"

"ఎందుకని?"

"బొమ్మలేసుకోవాలనిపిస్తున్నది"

"సరే నీ ఇష్టం"

పిల్లలకూ నాకూ మధ్య ఒక ఒప్పందం ఉంది. నేను చెప్పేది ఇష్టం లేకుంటే అరవకుండా బయటకు వెళ్ళకుండా క్లాసులోనే వారికిష్టమైన పనిచేసుకోవచ్చు. మా ఒప్పందానికి నేను కట్టుబడి ఉండాలిగదా!



సి.వి. కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

ఇది ఉదయం జరిగింది. మధ్యాహ్నం కూడా బొమ్మలు వేసుకొంటూనే ఉన్నాడు. నా పెద్దరికం తొంగి చూడ బోయింది. దాంతోపాటు నాకు కుతూహలం కూడా కలిగింది.

ఆ మరునాడు కూడా బొమ్మలు వేసుకొంటూనే వున్నాడు. అలా మూడు రోజులు ఏకధాటిగా సాధన చేస్తూనే ఉన్నాడు.

వంశీ గురించి అతని స్నేహితుల్ని పక్కంటి పిల్లల్ని విచారించాను. ఇంట్లో గూడా బొమ్మలు వేసుకుంటూనే ఉన్నాడట. తల్లిదండ్రులు అరుస్తున్నా పట్టించుకోలేదని చెప్పారు.

నాకు మరింత కుతూహలం కల్గింది. ఆ బొమ్మలు చూడాలను కొన్నాను. వంశీ నోట్ బుక్ తీసుకొని చూసాను. మొదట పాఠ్య పుస్తకాలలోని బొమ్మలు గీసాడు. ఆ తర్వాత స్వయంగా చెట్లు, పువ్వులు, రకరకాల వస్తువుల బొమ్మలు వేశాడు. మొదట చూసి వేసిన బొమ్మలకు చూడకుండా వేసిన బొమ్మలకూ కొట్టవచ్చినట్లు తేడా కన్పించింది. ఆ గీతల్లో "ఒక శైలి" కన్పించింది. చక్కటి గీతలు గుండ్రటి వంపులు, చేయి తిరిగిన చిత్ర లేఖకుడు గీసిన గీతల్లా (స్ట్రోక్స్) ఉన్నాయి. నేను ఆశ్చర్యపోయాను. ఫ్రీహ్యాండ్ – చేతితో అలవోకగా పెన్సిల్ తిప్పగల సామర్థ్యం సంపాదించాడు. పిల్లవాడి చేతికి మెదడుకు అనుసంధానం కుదిరింది. తనకు అప్పుడప్పుడే ఏర్పడుతున్న ఒక నైపుణ్యాన్ని స్వాధీనం చేసుకోడానికి ప్రయత్నించాడు. అది ఎక్కడ చేజారిపోతుందోనని ఒడిసి పట్టుకోడానికి తన శక్తి సామర్థ్యాలను (ప్రతిభను) పూర్తిగా వినియోగించాడు. అందుకే నన్ను నా క్లాసును తల్లిదండ్రులను పట్టించుకోలేదు. పరిసరాలను మరిచిపోయాడు.

ఇది ఎలా జరిగింది? పిల్లలకిగాని పెద్దలకు గాని ప్రత్యేక అభిరుచులు ఉంటాయి. వాటి వెల్లడికి సమయం సందర్భాలు ఉంటాయి. ఆ ప్రత్యేక సందర్భాలలో తమను తాము మరిచిపోతారు. తాము నేర్చుకొంటున్నామనే సంగతి తెలియకుండా సాధన చేస్తారు. అది చాకిరిలా ఉండదు. అందులో కష్టం ఉండదు.

అప్పుడో అరగంట, ఇప్పుడో అరగంట, ఎప్పుడైనా ఒకసారి కొద్ది సేపు ఆ పిల్లవాడు బొమ్మలు వేసి ఉంటే ఏమి జరిగిఉండేది? ఆ పిచ్చి పనులు ఆపి నేను చెప్పింది చేయమని నిర్బంధించి ఉంటే ఏమి జరిగేది? ఆ బిడ్డ ఎన్నటికీ నేర్చుకొని ఉండే వాడుకాదు. ఇది సంగీతం చిత్రలేఖనం వంటి లలితకళల విషయంలోనే కాదు. సైన్సు, గణితం, భాష వంటి విషయాలలో కొన్ని రోజులు మొత్తంగా ఒక సబ్జెక్టుకే పరిమితం అయితే ఏమవుతుంది.? విసిగిపోతారని భయమా? విసుగు పుట్టినప్పుడే మార్చుకొంటారు గదా! లేదా ఎవరికిష్టమైన సబ్జెక్టు వాళ్ళు చదువుకొంటారు.

పిల్లలకూ టీచరుకూ దేనికెంత సమయం కేటాయిం చాలో నిర్ణయించుకొనే హక్కు లేదు. చెప్పే వాళ్ళుకూ నేర్చుకొనేవాళ్ళకూ ఏ హక్కు ఉండదు. ఇష్టాయిష్టాలు ఉండ కూడదు. పిల్లలూ టీచర్లూ ఎవరో చెప్పిన పనిచేసే కూలీలు.

ఆహారం (అన్నం) ఎలా అరుగుతుందో అని ఒక విద్యార్థికి సందేహం వచ్చిందనుకోండి, ఆ సందేహం తీర్చుకోవా లంటే 2018 మార్చి 30వరకు ఆగాలి. ఆ రోజు 3వ పీరియడులో మాత్రమే తెలుసుకోవాలి. ఎందుకంటే ఆ పాఠం అప్పుడు మాత్రమే చెప్పుకోవాలని ప్రణాళికముందే తయారై ఉంటుంది. ఎంత అద్భుతమోగదా!

# సమస్యలు పరిష్కారానికై ఆందోళనలు - ఫ్యాప్టో పిలుపు



ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారం చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ప్రత్యేక పోరాటాలకు సిద్ధం కావాలని ఫ్యాప్టో పిలుపునిచ్చింది.

06.03.2018 తేదీన ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి అధ్యక్షత జరిగిన ఫ్యాప్టో రాష్ట్ర సెక్రటేరియట్ పోరాట కార్యక్రమాలు నిర్ణయించింది.

1. సిపిఎస్ రద్దు కోసం పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో రెండు దశల పోరాటం చేపట్టిన ప్రభుత్వంలో కదలిక రానందున 'ఛలో అసెంబ్లీ' కార్యక్రమం చేపట్టాలి.
2. పిఆర్‌సి 10 నెలల బకాయిలు, 11వ పిఆర్‌సి ఏర్పాటు, బోధనేతర పనులు రద్దు, సర్వీసురూల్స్, మున్సిపల్ టీచర్ల బదిలీలు పదోన్నతులు, 2008 డిఎస్‌సి హామీ పత్రాల టీచర్లకు వేతన వ్యత్యాసంలో సవరణ, స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు, అర్థవేతన సెలవులను నగదుగా మార్చుకొనే సౌకర్యం, ఎయిడెడ్ టీచర్ల జీతాలు & పదోన్నతులు, మోడల్ స్కూల్స్ టీచర్లకు జీతాలు, పండిట్ & పిఇటి అప్‌గ్రేడ్ పోస్టులను వంద శాతం ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని
3. ప్రస్తుతం పాఠశాలల్లో బోధన జరగకుండా అనేక బోధనేతర కార్యక్రమాలు రోజుకు 2 సార్లు ఫోటోలు తీసి పంపడం, టాయ్‌లెట్స్ శుభ్రం చేయు పర్యవేక్షణ, ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ నమోదు, అనవసర వీడియో, టెలికాన్ఫరెన్స్‌లు తదితర కార్యక్రమాలు రద్దు చేయాలని
4. ఎపిటెల్స్ ఈ-హాజరు సంబంధించి ఇస్తున్న అసంబద్ధమైన నిబంధనలు తొలగించాలని, ఉన్నత పాఠశాలల్లో వున్న అరకొర స్కావెంజర్స్‌కు జూన్ - 2017 నుండి జీతాలు మంజూరు చేయాలని, ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాల్లో సి.సి. కెమెరాలు పెడితే అన్ని కేంద్రాల్లో పెట్టాలి. లేదా అన్ని కేంద్రాల్లో తొలగించాలి.
5. కోర్టు తీర్పు ననుసరించి ఉన్నత పాఠశాలల సీనియర్ ప్రధానోపాధ్యాయులను ఉప విద్యాశాఖాధికారులు (డివైఇవోలు) గా కొనసాగే ఉత్తర్వులు జారీ చేయలని
6. వచ్చే నూతన విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే 6 నుండి 10 తరగతుల విద్యార్థులందరికి సైకిళ్ళు, యూనిఫామ్స్, ఉచిత పాఠ్యపుస్తకాలు సలకాలంలో ఇవ్వాలని డిమాండ్స్‌తో ఆందోళనలు చేపయాలని నిర్ణయించారు.

**మార్చి 15వ తేదీన నల్లబ్యాడ్జీలతో అన్ని మండల కేంద్రాల్లో నిరసనలు, ర్యాలీలు నిర్వహించాలి.**

**మార్చి 15 నుండి పరీక్షల డ్యూటీలకి హాజరయ్యే ఉపాధ్యాయులందరూ నల్లబ్యాడ్జీలతో హాజరు కావాలని.**

**ఏప్రిల్ 3 లేదా 4 తేదీల్లో ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాలవద్ద పికెటింగ్ చేపట్టాలని ఫ్యాప్టో పిలుపునిచ్చింది.**

---

ఒక టీచరూ పిల్లలూ వారం రోజులు సైన్సు ప్రయోగాలు చేస్తూ నేర్చుకోవాలని నిర్ణయించుకున్నారనుకొందాం. ఏమవుతుంది? ఒక వారమంతా ఇష్టమొచ్చిన పుస్తకాలు చదువుతూనో, నాటికలు వేస్తూనో ఉంటే ఏమవుతుంది?

ఒక విషయం మీద ఆలోచనలు సాగుతూ ఉంటాయి. క్లాసు ఆసక్తిగా జరుగుతూ ఉంటుంది. పిల్లలూ టీచరూ లోతుగా విషయం లోపలికి వెళ్ళి ఉంటారు. మరో రెండు గంటలు అలాగే ఆ విషయాన్ని ఆస్వాదిస్తూ కొత్త విషయాలు తెలుసుకుంటూనో సాధన చేస్తూనో ఉండగలరు. కాని ఇంతలోనే గంట మోగుతుంది. మొత్తం ఎక్కడి దక్కడ పడేసి మూడ్ (మానసిక స్థితి) మార్చేసుకొని మరో సబ్జెక్టులోకి ప్రవేశించడం అంటే ఎంత కష్టమో అసంబద్ధమో మనం ఆలోచించడం లేదు.


మనం కొన్ని పద్ధతులు రూపొందించుకొన్నాం. **విషయాన్ని కాలాన్ని ముక్కలుచేసి సహజంగా నేర్చుకొనే పద్ధతికి విరుద్ధంగా నేర్పించాలనుకొంటున్నాం. మనం ఏర్పాటు చేసుకొన్న పద్ధతులతో నిబంధనలతో కుస్తీ పడుతున్నాం. అసలు విషయం పక్కకు పోయింది.** అందువల్ల జ్ఞాన తృష్ణ నశించింది.

మెదడుకు అపారమైన శక్తి ఉంది. శరీరాన్ని బలవంతంగా నిర్బంధించగలమేగాని మనస్సును నిర్బంధించలేం. అది స్వేచ్ఛగా నిరంతరం ఆలోచిస్తూనే ఉంటుంది. ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా నిర్బంధంగా నేర్పించబూనుకొంటే మనస్సు ప్రతిఘటిస్తుంది. ఆ మానసిక ప్రతిఘటన వలన పిల్లలు నేర్చుకోలేక పోతున్నారు. **మనస్సుకు నచ్చింది, ఇష్ట మొచ్చినంతకాలం నేర్చుకునే అవకాశం ఉంటే పిల్లలు ఎంత ఆనందిస్తారో ఎంత బాగా నేర్చుకుంటారో గదా!**

టీచర్లనుండి పిల్లలూ, పిల్లల నుండి టీచర్లూ విముక్తులు కావాలి. టీచర్లు తమ పెద్దరికాన్ని వదులుకొని సమాన స్థాయి స్నేహితులుగా పిల్లల్ని పరిగణించగల్గితే చాలు - పిల్లల్ని స్వయంగా నేర్చుకొనేటట్లు ప్రోత్సహించి తాము సహకారం మాత్రమే అందించే సహాయకులుగా ఉన్నప్పుడు ఇది సాధ్యమే.

ఎందుకంటే పిల్లలు తమనుతాము అదుపులో పెట్టుకోవలసిన బాధ్యత వారిదే అవుతుంది. నేర్చుకోవలసిన అవసరం వారు గుర్తిస్తారు. టీచర్ స్నేహితుడైతే ప్రతిఘటన దానికై అది సమసి పోతుంది.

# మనకాలపు మహా మేధావి





అనేకమంది తత్వవేత్తలు, శాస్త్రవేత్తలు మన అవగాహనను, ఆలోచలను విప్లవీకరించారు. కదిలే మేఘాలను, ఎగిరేపక్షుల్ని, వీచే గాలిని, భూమిని, సూర్యుణ్ణి, నక్షత్రాలను భౌతిక ప్రపంచపు అద్భుతాలుగా చూస్తామేగానీ పూజించే శక్తులుగా కాదు. ఎందుకంటే మనకు వైజ్ఞానిక దృష్టి వుంది. ఇది ఎందరో రుషులు ప్రకృతి నియమాలను విశదపర్చడం వల్ల, సూత్రాలను ఏర్పర్చడం వల్ల వచ్చింది. బుద్ధుడు, సోక్రటీస్, అరిస్టాటిల్, కాంట్, హెగెల్, వరాహమిహిరుడు – ఇలా ఎంతోమంది మన భ్రమల తెరలు తొలగించారు. సంక్లిష్టమైన "వాస్తవాన్ని" చూడడానికి ఒక దృక్పథాన్ని ఇచ్చారు. నేటి మన ఆధునిక దృక్పథానికి ఎంతోమంది చేసిన పరిశోధనలు కారణమైనా, అందులో ఓ నలుగురైదుగురు చేసిన కృషి విశిష్టమైనదీ, మలుపు తిప్పినదీ. అందులో ఒకరు కోపర్నికస్. స్వర్గ నరకాలనే సంకుచిత కల్పిత లోకాల ధార్మికతను పటాపంచలు చేశాడీయన. భూమి కేంద్రం కాదు, భూమికి పైన కింద లోకాలు లేవు, ఇది సూర్యుని చుట్టూ తిరిగే ఒక గ్రహం మాత్రమే అని తేటతెల్లం చేశాడు. మరొకరు డార్విన్. సృష్టి గురించిన మతమౌఢ్యాన్ని ఈయన బద్దలుకొట్టాడు. సకల జీవరాశి పరిణామ ఫలితమని, ఉన్నదున్నట్లుగా ఎవ్వరూ సృష్టించలేదని తేల్చేశాడు. ఇంకొకరు కారల్ మార్క్స్. కష్టాలకు కారణం గత జన్మల పాప ఫలం కాదు దోపిడీ అని, దానికి పరిష్కారం పోరాటం అని చెప్పాడు. చరాచరజగత్తులో లాగా సమాజంలోనూ చలనం వుంది. అది గతితార్కిక పద్ధతిలో మార్పుకు లోనవుతుంది అని సమాజ పరిణామ క్రమాన్ని విశదపర్చాడు. ఇక ఐన్‌స్టీన్. యూక్లిడ్ నుండి న్యూటన్ వరకూ వందల సంవత్సరాలుగా చలామణిలో వున్న భౌతిక శాస్త్రాన్ని తిరగ రాశాడు. విశ్వాన్ని అర్థం చేసుకోడానికి అత్యాధునికమైన దృష్టి ఇచ్చాడు.



సిహెచ్. శ్రీహరి
ఐక్యఉపాధ్యాయ
సంపాదకవర్గ సభ్యులు

ఐన్‌స్టీన్ ప్రకటించిన సాపేక్ష సిద్ధాంతాన్ని అవగాహన చేసుకోవడంలోను, అంగీకరించడంలోనూ 100 ఏళ్ళ క్రితం మొదలైన చర్చ నేటికీ కొనసాగుతోంది. ఐన్‌స్టీన్ 1905 నుండి 1915 వరకూ సాపేక్ష సిద్ధాంతం మీద కృషి చేశారు. అప్పట్లో చాలామందికి అది అర్థం కాలేదు. (ఇప్పటికి కూడా అంత సులభం కాదనుకోండి!) ఓ ముగ్గురో నల్గురో అర్థం చేసుకొన్నా పోల్చిచూసుకొనే, ప్రయోగం ద్వారా పరీక్షించుకొనే అవకాశం ఆ రోజుల్లో లేదు. వ్యవహారిక జ్ఞానానికి అందని స్థలకాలాన్ని, స్థలకాలం వంపుని ఎలా రుజువు పర్చాలి?



1919లో ప్రొ॥ ఎడ్డింగ్‌టన్ బృందం బ్రెజిల్ సాగర తీరంలో వున్న అబ్జర్వేటరీ నుండి సంపూర్ణ సూర్యగ్రహణం రోజున పరిశీలించిన మీదట ఐన్‌స్టీన్ సిద్ధాంతం రుజువు పర్చబడింది. దీంతో రాత్రికిరాత్రే గొప్ప శాస్త్రవేత్తగా ఐన్‌స్టీన్ అవతరించాడు. ''సైన్స్‌లో విప్లవం'' అని, "ప్రపంచ చరిత్రలో సరికొత్త మహనీయుడు" అని టైమ్స్ లాంటి అన్ని ప్రపంచ పత్రికలు పతాక శీర్షికలు ప్రచురించాయి. ఆయన ఊహించినవి, లెక్కల్లో తేల్చి చెప్పినవి నిరూపితం చేసుకోవడా నికి ఇప్పటికీ పరిశోధనలు సాగుతున్నాయి. ఇటీవల గురుత్వతరంగాల ఉనికి తెల్సుకోవడం ఇందులో భాగం.

**వైజ్ఞానిక కృషి**

ఐన్‌స్టీన్ విశ్వాన్ని అవగాహన చేసుకోవడంలో మన దృక్పథాన్ని మార్చాడు. అప్పటివరకు విశ్వాన్ని అర్థం చేసుకోవడానికి "న్యూటన్ ఆలోచనలే" ప్రమాణాలు. అవి వ్యవహారిక జ్ఞానానికి అచ్చుగుదినట్లు సరిపోయేవి. ఉదాహరణకు ఒక వస్తువు బాహ్యబల ప్రయోగంతోనే కదులుతుంది, పెద్ద body చిన్న bodyను ఆకర్షిస్తుంది, కాలంవేరు స్థలంవేరు, స్థలకాలాలు నిరపేక్షమైనవి ఇత్యాదిగా న్యూటన్ సిద్ధాంతం విశ్వాంతరాళంలో భారీ పదార్థాల చలనాన్ని, వాటి వంపు మార్గాల్ని వివరించకలేకపోయింది. ఐన్‌స్టీన్ ఆ పని చేశాడు. ఇప్పటి ఆధునిక శాస్త్రాలకు పునాదియైన నాలుగు కీలక సిద్ధాంతాలను ఆయన అభివృద్ధి పర్చాడు.

1. **క్వాంటం సిద్ధాంతం :** సూక్ష్మ ప్రపంచం గురించిన సిద్ధాంతం ఇది. కాంతి కణాలుగా వుంటుందని న్యూటన్ చెప్పాడు. కాంతి తరంగాలుగా వుంటుంది, ఈథర్ అనే యానకం ద్వారా ప్రసరిస్తుందని హైగెన్స్ చెప్పాడు. కాంతి విద్యుదయస్కాంత తరంగాలుగా వుంటుందని, దీనికి యానకం అవసరం లేదని మాక్స్‌వెల్ విప్లవాత్మక ఆవిష్కరణ చేశాడు. ఐన్‌స్టీన్ మిత్రుడు ప్లాంక్ కాంతి "శక్తి ప్యాకెట్లు" (క్వాంటమ్)గా వుంటుందని చెప్పాడు.

ఐన్‌స్టీన్ "ఫోటాన్‌ల శక్తి లోహపు పలకలోని ఎలక్ట్రాన్‌ల బంధన శక్తికి సమానమైతే ఎలాక్ట్రాన్లు విడగొట్టబడి బయటకు వచ్చేస్తాయని" కనుగొన్నాడు. జడ పదార్థంలో వున్న మహాశక్తి నుండి విడుదలౌతున్న అణుధార్మికతను ఈ పరిశోధన తెలిపింది. దీనికే ఐన్‌స్టీన్‌కు నోబుల్ బహుమతి వచ్చింది. క్వాంటమ్ మెకానిక్స్‌లో వున్న అనిశ్చితత్వం మీద ఐన్‌స్టీన్‌కు అసహనం వుండేది. "దేవుడు పాచికలాడడు" అని అందుకే అనేవాడు.

2. **బ్రౌనీయన్ చలనం :** అంటే క్రమరహిత చలనం. నీటిపై మొక్కల పుప్పొడి రేణువులు క్రమరహిత చలనం కల్గివుంటాయని బ్రౌన్ అనే వృక్ష శాస్త్రవేత్త కనుగొనడంతో దానికాపేరు వచ్చింది. నీళ్ళలో కలిసిన పాలకణాలు, కిటికీనుండి వెలువడే ఎండలో ధూళి కణాలు ఇలాంటి చలనం కల్గివుంటాయి. దీనిపై చేసిన కృషిలో ఐన్‌స్టీన్ అణువుల వేగం 600 మీ/ని గా వుంటుందని తెలిపాడు. ఎడారులలో ఇసుక దిబ్బలు, స్టాక్ మార్కెట్ ఒడిదుడుకులు, క్వాంటం సిద్ధాంతం – వీటి అధ్యయనంలో బ్రౌనీయన్ చలనందే ప్రధాన పాత్ర.

3. **విశిష్ట సాపేక్ష సిద్ధాంతం :** ఒక వస్తువు స్థానం పొడవు, వెడల్పు, ఎత్తు అనే మూడు నిర్దేశితాలతో చెపుతాం. కానీ ఒక సంఘటన చెప్పడానికి ఇవి మాత్రం చాలవు. కాలం కూడా చెప్పాలి. వేరువేరు చోట్ల వున్న పరిశీలకులకు సంఘటనలు వేరువేరుగా వున్నట్లు కనిపిస్తాయి. చూసే వ్యక్తి స్థానాన్ని బట్టి సంఘటన వుంటుంది. అంటే సాపేక్షతను కల్గివుంటుంది. నిరపేక్షమైనది ఏదీ లేదు అని ఐన్‌స్టీన్ చెప్పాడు. ఉదాహరణకు కదిలే రైలులో మన ఎదురుగా కూర్చున్న వ్యక్తి పల్లీలు నోట్లో ఎగరేసుకొంటూ తినడం చూస్తున్నా మనుకోండి. అతను తాను కూర్చొన్న స్థలంలోనే పల్లీలు తింటున్నట్లు కనిపిస్తుంది. మరొకవ్యక్తి ఇదే సంఘటనను రైలు బయట స్థిరంగా నిలబడి చూస్తున్నాడను కోండి. మొదట నోట్లో వేసుకొన్న పల్లీలు. రెండవసారి నోట్లో వేసుకొన్న పల్లీలు ఒకే స్థలంలో జరిగినట్లు కాదు. రెండవసారికి రైలు ముందుకు పోవడం వల్ల వేరే స్థలంలో ఆ సంఘటన జరిగినట్లు కనిపిస్తుంది. ఇంతకీ రైలు లోపల కూర్చొన్న వ్యక్తి దృష్టి నిజమా, బయటనుంచి చూసే వ్యక్తిదా? కాబట్టి స్థలం సాపేక్షమైనది.



స్థలకాలం బల్లపరువుగా లేదు, అది వంపు తిరిగివుంది అని చెప్పాడు. విమానంలో నుండి వదిలిన వస్తువు సరళరేఖలో పడదు, వక్ర రేఖలో భూమిని చేరుతుంది. న్యూటన్ చెప్పినట్లు గ్రహాలైనా, నక్షత్రాలైనా గురుత్వా కర్షణ వల్ల వంపు తిరిగిన కక్ష్యల లో తిరగడం లేదు. ఐన్‌స్టీన్ చెప్పిన విధంగా వంపు తిరిగి వున్న స్థలకాలంలో తిరుగుతున్నాయి. ఇంకా మన సాధారణ వ్యవహారిక జ్ఞానానికి అందని – వేగం వల్ల వస్తువు పొడవు తగ్గడం, కాలం నెమ్మదించడం, ద్రవ్యరాశి పెరగడం లాంటివి సాపేక్ష సిద్ధాంతం చెప్పింది. ఇవన్నీ నిజమని *LIGO* లాంటి పరిశోధనలు నిర్ధారిస్తున్నాయి.

4. **ద్రవ్యరాశి, శక్తి సమీకరణం :** ద్రవ్యరాశిగా శక్తిగా మారుతుంది. ఇది మన అనుభవ జ్ఞానంలో వస్తువులు మండడం ద్వారా చూస్తున్నాం. శక్తి ద్రవ్యరాశిగా మారడాన్ని ఇటీవల పరిశోధనలో కనుగొన్నారు. రుణాత్మక ఎలక్ట్రానులు, ధనావేశ పాజిట్రాన్‌లు కలపడం ద్వారా కొత్త కణాలు ఏర్పడినట్లు కనుగొన్నారు. సాంప్రదాయ భౌతిక శాస్త్రం ద్రవ్యరాశి, శక్తి వేరు వేరు అని చెప్పింది. అవి రెండూ ఒకటే అని ఐన్‌స్టీన్ ప్రపంచ ప్రఖ్యాత $E=mc^2$ సమీకరణం ప్రతిపాదించాడు. ప్రపంచంలో ఏ మూల అయినా కాస్తోకూస్తో చదువుకొన్న వారికి ఈ సమీకరణం తెలిసే వుంటుంది.

**ఐన్‌స్టీన్ జీవితం**

1879 మార్చి 14న జర్మనీలో ఉల్మ్ నగరంలో ఒక మధ్య తరగతి యూదు కుటుంబంలో జన్మించాడు. చిన్న వయస్సులో సక్రమైన ఎదుగుదల లేకపోవడంతో ఐన్‌స్టీన్ తల్లి ఆందోళన చెందేది. తొమ్మిదేళ్ళ వయస్సులో కూడా ఆగాగి నెమ్మదిగా మాట్లాడేవాడు. చిన్న తనంలో అనారోగ్యంతో వున్నప్పుడు వాళ్ళనాన్న కంపాస్ తెచ్చిచ్చాడు. దానిని ఎటు తిప్పినా దానిలో ముల్లు ఉత్తరం వైపే చూపడం విడ్డూరంగా అన్పించింది. తర్వాత కాలంలో ఈ సంఘటన గురించి ఇలా చెప్పుకొన్నాడు. “ఆ అనుభవం నామీద గాఢమైన ముద్రవేసింది. మనకు కన్పించే విషయాల వెనుక ఏదో లోతైన రహస్యం ఉందన్న స్ఫురణ కలిగింది. మనం చిన్నప్పటి నుండి రోజూ చూస్తున్న విషయాలకు అలవాటుపడిపోతాం. అవి మనలో ఏరకమైన స్పందన కల్గించవు. పడే వస్తువులు, వీచే గాలి, కురిసే వాన, పైన కదులు తున్నా కిందపడని చందమామ ఇవేమీ మనల్ని ఆశ్చర్యపర్చవు. జీవ పదార్థానికి, జీవరహిత పదార్థానికి తేడా మనల్ని కలిచివేయదు”.

ఐన్‌స్టీన్ జీవితం ఆయన మాటల్లోనే చెప్పాలంటే రాజకీయాలకు, సమీకరణలకు మధ్య విభజితమైంది. మొదటి ప్రపంచ యుద్ధం కాలంలో యుద్ధ వ్యతిరేక ప్రదర్శనల్లో ఆయన పాల్గొన్నాడు. సైన్యంలో చేరడానికి నిరాకరించవలసినదిగా పిలుపునిచ్చాడు. సహాయ నిరాకరణ లాంటి శాంతియుత ఉద్యమాన్ని సూచించాడు. యుద్ధం తర్వాత వివిధ దేశాల మధ్య సామరస్యానికి కృషి చేశాడు. అయితే ఇవేమీ ఆనాటి ప్రజామోదానికి నోచుకోలేదు. ఆయనను ఒక యూదునిగానే చూసి ద్వేషించారు. యూదు సమర్థకుడంటూ ఆయన సిద్ధాంతాలపై దాడి చేశారు. “ఐన్‌స్టీన్‌కు వ్యతిరేకంగా నూరుగురు రచయితలు” అనే గ్రంథం వెలువడింది. ఈ గ్రంథంపై స్పందిస్తూ ఐన్‌స్టీన్” నేను నిజంగా పొరపాటు చేసివుంటే ఒక్కరు సరిపోయి వుండేవారు” అని తిప్పికొట్టాడు. హిట్లరుకు వ్యతిరేకంగా నిలబడ్డాడు. గోబెల్స్ తగులబెట్టిన అభ్యుదయ సాహిత్యంలో ఐన్‌స్టీన్ పుస్తకాలూ వుండేవి. ఐన్‌స్టీన్ తలకు వెల నిర్ణయించారు. నాజీల ప్రమాదం ముంచుకు రావడంతో తర్వాతి కాలంలో శాంతియుత వాదాన్ని విడనాడాడు. బెర్లిన్ వార్తా పత్రిక పతాక శీర్షికలో “ఐన్‌స్టీన్ నుంచి ఒక శుభవార్త. ఆయన జర్మనీకి రావడం లేదు” అంటూ ప్రచురించింది.

అమెరికాలో మెకార్థియిజం అభ్యుదయ శక్తుల్ని ఊచకోత కోస్తున్న కాలంలో ప్రగతిశీల “మంత్లీరివ్యూ” పత్రిక మొదలైంది. దీనికి చందా కట్టడం ప్రమాదకరం. ఉరితాడు మెడకు వేసుకోవడం లాంటిది. అటువంటి పత్రిక మొదటి సంచికలో “సోషలిజం ఎందుకు?” అనే వ్యాసం ఐన్‌స్టీన్ రాశాడు. “ప్రజలతో ఎన్నుకోబడ్డ ప్రజా ప్రభుత్వాలు కూడా లాభాలకోసం జరిగే ఈ దోపిడీని, అరాచకాలను నిర్మూలించ లేవు. ఎందుకంటే అవి పెట్టుబడి దారుల అండలో కొనసాగుతున్నాయి. ఒక్క సోషలిస్టు ఆర్థిక వ్యవస్థలో మాత్రమే భద్ర సమాజం మనగలుగుతుంది” అని రాశాడు. ఇప్పటికీ ప్రతి సంవత్సరం ‘మే’ నెల సంచికలో ఐన్‌స్టీన్ వ్యాసాన్ని పునర్ముద్రిస్తున్నారు.

రహస్య పత్రాలను సోవియట్‌కు అందజేశారనే తప్పుడుకేసు శాస్త్రవేత్తలైన రోజన్‌బర్గ్ దంపతులపై బనాయించగా వారిని రక్షించడా నికి ఐన్‌స్టీన్ తీవ్రంగా శ్రమించాడు. కానీ కాపాడలేకపోయాడు. చివరకు ఆ దంపతులు వారిని ఎలక్ట్రికల్ ఛేర్‌లో చంపబడ్డారు. నీగ్రోలపట్ల వివక్ష భరించలేకపోయే వాడు. వారి ప్రదర్శనల్లో విరివిగా పాల్గొనే వాడు. అమెరికాలో ప్రగతిశీల శక్తులు ప్రోగ్రెసివ్ పార్టీ ఏర్పర్చి, 1948లో అధ్యక్షి అభ్యర్థిగా హెన్రీవాలెస్‌ను నిలబెట్టారు. ఐన్‌స్టీన్ వీరికి పూర్తి మద్దతు ఇచ్చాడు.

ఐన్‌స్టీన్ మహా మేధావి, ప్రజాశాస్త్రవేత్త, వైజ్ఞానిక విప్లవకారుడు. ఐన్‌స్టీన్‌ను విస్తృతంగా అధ్యయనం చేయాలి. 100 ఏళ్ళ తర్వాత కూడా ఆయన సిద్ధాంతాలు అవగాహన చేసుకోకపోతే మనం ఎక్కడున్నట్లు? ఎటువంటి ప్రాపంచిక జ్ఞానం కల్గివున్నట్లు? అధ్యయనం చేయడమే కాదు, విస్తృతంగా ప్రచారంలో పెట్టాలి. మార్చి 14న అన్ని హైస్కూళ్ళలో ఐన్‌స్టీన్ జయంతిని జరుపుకోవాలి.

### మున్సిపల్ ఉపాధ్యాయుల సీనియార్టీ లిస్టుల లోపాలు సవరించాలి

మున్సిపల్ ఉపాధ్యాయుల ప్రమోషన్స్ కొరకు సీనియార్టీ లిస్టులు తయారు చేయుటకు ఒక్కొక్క ఆర్‌డి ఒక్కొక్క పద్ధతి పాటించారు. ప్రభుత్వ ఉత్తర్వులకు భిన్నంగా లిస్టులు ప్రకటించారు. వాటిపై వచ్చిన అప్పీల్సు పరిష్కరించాలని మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి కరికాల వలవన్ మరియు డిప్యూటి సెక్రటరీ వీరాంజనేయులు మున్సిపల్ డైరెక్టర్ కన్నబాబుకి ప్రాతినిధ్యం చేయడమైనది.

1. సీనియార్టీ లిస్టులు తయారు చేయడంలో అందరు ఆర్‌డిలు ఒకే పద్ధతి పాటించాలి.
2. స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు అర్హతగల కేటగిరి-3 ఉపాధ్యాయుల లిస్టులు సబ్జెక్టు వారీగా తయారుచేయాలి.
3. ఒకే కార్పొరేషన్ ఉన్న జిల్లాల్లో ప్రస్తుతం ఉన్న సీనియార్టీ లిస్టులు కొనసాగించాలి.
4. ప్రధానోపాధ్యాయుల పోస్టుల ప్రమోషన్స్ సీనియార్టీ లిస్టుల్లో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలను ఫీడర్ కేటగిరిగా చేర్చాలి.
5. ఒకే జిల్లాలో ఒక మున్సిపాలిటి నుండి మరొక మున్సిపాలిటికి బదిలీ అయిన వారికి సర్వీసులో చేరిన తేదీనే ప్రాతిపదికగా సీనియార్టీ లిస్టులు చేర్చాలి.
6. ఇంటర్ సే సీనియార్టీ లిస్టులు తయారు చేయనప్పుడు ఏపి సబార్డినేట్ సర్వీస్ రూల్స్‌ని అమలు చేయాలి.
7. కోర్టు కేసులను సత్వరమే పరిష్కరించి ప్రమోషన్స్ షెడ్యూలు ప్రకటించాలి.


### ఎస్ఏ-1 పరీక్ష మార్కులు ఆన్‌లైన్‌లో చేసే బాధ్యత ఎంఇఓకే ఇవ్వాలి

5వ తరగతి ఎస్ఏ-1 పరీక్షల మార్కులు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని ఉపాధ్యాయులకు ఇచ్చిన ఆదేశాలు రద్దు చేయాలి. ఎంఇఓ కార్యాలయంలోనే మార్కులు అప్‌లోడ్ చేయునట్లు ఉత్తర్వులు ఇవ్వాలని ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది.

ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ కృష్ణారెడ్డి వెంటనే స్పందించి 5వ తరగతి ఎస్ఏ-1 మార్కులు అప్‌లోడ్ చేయుటకు ఎంఇఓలు బాధ్యత తీసుకుని ఎంఆర్‌సిల్లో చేయాలని ఆదేశాలు ఇచ్చారు.

### ఈ-హాజరు, ఏపి టెల్ యాప్‌లో లోపాలు సవరించాలి

ఉపాధ్యాయులు ఈ-హాజరు వేయడంలో ఏపి టెల్ యాప్ అప్‌డేట్ చేయడంలో ఏర్పడిన లోపాలవల్ల హాజరు నమోదు కాని ఉపాధ్యాయులకు ఇచ్చిన మెమోలు ఉపసంహరించుకోవాలని యుటియఫ్ రాష్ట్ర సంఘం విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, డెప్యూటీ సెక్రటరీలకు ప్రాతినిధ్యం చేయడైమైనది.



ఏపి టెల్ యాప్ అప్‌డేట్ చేయడంలో అనేక లోపాలు ఉన్నాయని అవన్నీ సరి చేయాలని, ఉపాధ్యాయుల సెలవుల వివరాలు డ్రాయింగ్ ఆఫీసర్ల (ఎంఇఓ / హెచ్ఎంలు) వద్ద వుంటాయి. కావున తగినంత సమయం ఇచ్చి లీవ్ అకౌంట్‌లు నమోదు చేయాల్సిన బాధ్యత డ్రాయింగ్ ఆఫీసర్లకే ఇవ్వాలని కోరడమైనది.

### ఎయిడెడ్ ఉపాధ్యాయులకు జీతాల బడ్జెట్ ఇవ్వాలి

ఎయిడెడ్ ఉపాధ్యాయులకు జనవరి, ఫిబ్రవరి జీతాలు కొరకు విద్యాశాఖ నుండి వచ్చిన ప్రతిపాదనలు మేరకు బడ్జెట్ మంజూరు ఆర్థికశాఖ అధికారులకు ప్రాతినిధ్యం చేయడమైనది.

### పాటిపల్లి మోడల్ స్కూలుకు 20% హెచ్ఆర్ఏ ఇవ్వాలి

విశాఖ జిల్లా మండపాలక మండలం పాటిపల్లి గ్రామం విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నుండి 8 కి.మీ. లోపు ఉన్నది కావున 20% హెచ్ఆర్ఏకు అర్హత కలిగిఉందని జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ ఇచ్చిఉన్నారు.

సదరు ఉత్తర్వులు ఆధారంగా పాటిపల్లి మోడల్ హైస్కూలుకు 20% హెచ్ఆర్ఏ అమలుచేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని విద్యా కమీషనర్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది.

### మార్చి 8 - స్పెషల్ క్యాజువల్ సెలవు ఇవ్వాలి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8వ తేదీన విద్యాశాఖలోని ఉపాధ్యాయినులకు, ఉద్యోగినులకు స్పెషల్ క్యాజువల్ సెలవు మంజూరు చేయాలని ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్‌కు యుటియఫ్ రాష్ట్ర సంఘం ప్రాతినిధ్యం చేసింది. మార్చి 8 స్పెషల్ క్యాజువల్ సెలవు మంజూరు చేయుటకు అంగీకరించి ఉత్తర్వులు ఇవ్వడమైనది.


**ఐక్య ఉపాధ్యాయలో ప్రకటనల రేట్లు**

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | - | ₹ 30,000 |
| 2వ కవర్ పేజీ (కలర్) | - | ₹ 20,000 |
| 3వ కవర్ పేజీ (కలర్) | - | ₹ 20,000 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | - | ₹ 10,000 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్)ఆప్షనల్ | - | ₹ 11,000 |

**ఐక్య ఉపాధ్యాయ చందా రేట్లు**

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | - | ₹ 150 |
| అర్థదశాబ్ది చందా | - | ₹ 650 |
| దశాబ్ది చందా | - | ₹ 1250 |

(6వ పేజీ తరువాయి)

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రపంచ వ్యాప్తంగా ఎన్ని ఉద్యమాలు జరిగినా రష్యా విప్లవ కాలంలో సమాజంలో మహిళల పాత్రను గుర్తించిన తరువాత, అక్కడ మహిళల వీరోచిత పాత్రతో విప్లవం విజయవంతమయిన తరువాతనే మహిళలకు సమాన హక్కులు–ఆస్థి హక్కు, ఓటు హక్కు వచ్చాయి. మొట్ట మొదటి సారిగా సోషలిస్టు సమాజంలో మహిళకు పురుషులతో సమానంగా అన్ని హక్కులూ చట్టబద్ధం చేసిన తరువాతే ప్రపంచ వ్యాప్తంగా మహిళలకు హక్కులు ఇవ్వబడ్డాయి. అంటే మహిళలు కోరుకునే సమానత్వం మొదటిసారిగా అమలు జరిగినది సోషలిస్టు సమాజంలోనే.

రష్యా లోవిజయవంతమయిన విప్లవప్రభావం అప్పటి బ్రిటిష్ వలస దేశంగాఉండిన భారతదేశం పై కూడా పడింది. ఆ స్ఫూర్తి తో ఇక్కడకూడా మహిళలకు పురుషులతో సమానంగా స్వాతంత్రోద్య మంలో పాల్గొని, ఓటుహక్కు కోసం డిమాండ్ చేయడం, సాధించు కోవడం జరిగింది. ఆ కారణంగానే అమెరికాలో కన్నాముందు మనదేశం మహిళలు ఓటుహక్కును సాధించుకున్నారు !

మరి స్వతంత్రం తోనే సమాన హక్కులను సాధించుకున్నభారత ప్రజలకు ఈ రోజు భారత దేశప్రధానే భేటి బచావో, భేటీ పడావో అనే నినాదాలు ఎందుకివ్వవలసి వచ్చింది? అంతెందుకు, గర్భస్థ ఆడ శిశువును అంతం చేయకుండా ఉండేందుకు పిండ నిర్ధారణ పరీక్షలు చేయకూడదని శాసనాలు ఎందుకు చేయవలసి వచ్చింది?

డెబ్బయి ఏళ్ళ కిందట ఓటుహక్కు ఆస్థి హక్కు పొందిన మహిళ, భూమ్మీద జన్మించే హక్కుకోసం ఎదురుచూడడం ఎంత దౌర్భాగ్యం! అదే ఈనాటి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మన ముందున్న సవాలు! సమానత్వ చట్టాలు అమలులో అసమానత్వం ముందు తలవంచుతున్నాయి. భారతదేశ జనాభాలో స్త్రీలు 48 5% మాత్రమే ఉన్నారు. అందులో 51.3 %మంది 15నుండి 60 సంవత్సరాల శ్రమ చేయగల వయసులో ఉన్నవారు . అందులో 13 % మాత్రమే వేతన జీవులు. అందులోను ప్రభుత్వోద్యోగులు మరింత తక్కువగా దాదాపు రెండు శాతం మంది మాత్రమే ఉన్నారు. వీరి సంఖ్య కూడా నానాటికి కుంచించుకు పోతున్నది.

అంటే స్వతంత్ర భారత దేశం లో మహిళలలో అత్యధికులు సామాజిక, ఆర్థిక భద్రతకు దూరంగానే ఉన్నారని మనం అంచనాకు రావచ్చు. వాస్తవ అంకెలు కూడా ఇవే చెపుతున్నాయి. భారతదేశంలో మహిళలతో 96 % ఏ సామజిక రక్షణ లేకుండా జీవిస్తున్నారు. కుంచించుకు పోతున్న ప్రభుత్వ రంగం, కొనసాగుతున్న ప్రపంచ సంక్షోభం మహిళా సాధికారికతను ప్రశ్నార్థకం చేసింది.

ఇందుకు కారణాలు మనం సులువుగానే ఊహించ వచ్చు. సేవలన్నీ ప్రైవేటీకరించబడడంతో కుటుంబానికి అవసరమయిన సేవలు మహిళలు బయటనుండి పొందలేక పోతున్నారు. అంటే మహిళ, కుటుంబానికి అవసరమయిన రక రకాల సేవల కోసం బయట వ్యక్తులను నియమించుకోవడం వలన అయ్యేఖర్చుకంటే ఆమె బయట పనిచేయడం వలన వచ్చే వేతనం తక్కువగా ఉంటుదన్న మాట! ఇంటినుంచి పని చేసే విధానాల్ని అమలు చేయడం వలన మహిళలకు వెసులు బాటు కలుగుతుందనేది వాదన. నిజానికి యజమానికి ఇంటి అద్దెలు, ఇతర సౌకర్యాలు కల్పించవలసిన భారం తగ్గుతుంది. 'పీస్ రేట్' అంటే కూడా జరిగేదిదే. ఇప్పటికే వ్యవసాయం గనులు తప్ప మిగిలిన అన్ని రంగాలలో మహిళలు తక్కువ సంఖ్యలో ఉన్నారు. ఎక్కడ తొలగించవలసి వచ్చినా మొదటిగా ఉద్యోగం పోగొట్టుకునేది మహిళలే. తగ్గుతున్న వ్యవసాయ సేద్యం ఎకరాలు, పెరుగుతున్న యాంత్రీకరణ మహిళలకు వ్యవసాయ రంగంలో ఉపాదికుంచించింది. ఇందుకు తోడు పెరుగుతున్న వలసలు.

అంతే కాదు. స్థిరమయిన ఉద్యోగం, జీతం లేక పోవడం మహిళలను లైంగిక దోపిడీకి కూడా గురిచేస్తుంది. 'meetoo' ఉద్యమం చెపుతున్నది ఈ లైంగిక దోపిడీ గురించే. అసమాన వేతనాలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నాయి. భారత దేశంలో కూడా పదవి స్థాయి పెరుగుతున్న కొలది అసమానతలు పెరుగుతున్నా యన్నది మరో గమనించ వలసిన అంశం. స్థాయి పెరుగుతున్న కొలది అసమానతలు పెరిగి పై స్థాయిలలో మహిళలకు పురుషులకు మధ్య డెబ్బయి శాతం వేతన వ్యత్యాసాలు ఉంటున్నాయి.

భారతదేశంలో ఉద్యోగినులు తగ్గడానికి మరో కారణం స్వయం ఉపాధులు. తక్కువ వేతనాలు ఉండేపనులు, వేతనాలు లేని పనులు మహిళల కోసం ప్రత్యేకంగా కేటాయించ బడుతుంటాయి! – చిన్న పిల్లల పోషణ, ముసలివారి సేవలు మహిళలకే!! ఇప్పటికీ నైపుణ్యం అవసరమయిన ఉత్పత్తి రంగాలలో మహిళల పాత్ర నామ మాత్రమే. మినాల్ సంపత్, అనురాధ టికె లాంటి ఇస్రో శాస్త్రవేత్తలు, శాంత కుమారిలాంటి శాస్త్రవేత్తలు ఉన్నావారిని వేళ్ళపై మాత్రమే లెక్కించవచ్చు. మహిళలు అన్ని రంగాలలోకి అడుగు పెడుతున్నార న్నది ఎంత నిజమో వారు ఆ స్థానానికి చేరుకునేందుకు పురుషుల కంటే మూడురెట్లు అధికంగా శ్రమించవలసి వస్తున్నదన్నది కూడా అంతే నిజం. ఆ అవకాశాలు అందరికి అందని చందమామ చందంగా ఉన్నాయన్నదీ మరో చేదు నిజం.

మహిళా దినోత్సవ సందర్భంగా మనం గుర్తు చేసుకోవలసిన అంశాలివే. సమాజంలో సమానత్వానికి మనం ఎంత దూరంలో ఉన్నామో తెలుసుకుంటే అది సాధించేందుకు ఎంచేయాలనే పథకాన్ని రచించుకోగలం. ఇప్పటికే అన్నీ మనకు అందుబాటులో ఉన్నా యనుకుంటే సంబరాలతో సరిపెట్టుకుంటాం. మరో చీరో, నగో కొనుక్కుని మహిళా దినోత్సవం జరుపుకుంటాం!

అందుకు ఈ నాటి మహిళలు ఇప్పటి వరకు పొందిన హక్కులు పోరాటాల ద్వారానే పొందారు, మరింత సమానత్వం సాధించాలంటే ఆ పోరాటాలు కొనసాగించాలని, పూర్తి స్థాయిలో సమానత్వం సాధించే వరకు పోరాటాలు కొనసాగిస్తూనే ఉండాలని గమనించాలి. మార్చ్ 8 మనకు అదే గుర్తుచేస్తున్నది.

ఈ ఏడూ ఎన్నడూ లేనంత ఎక్కువగా మహిళలు మహిళల హక్కుల కోసం, సమానత్వం కోసం, న్యాయం కోసం ఉద్యమాలు నడిపారు. లైంగిక వేధింపులు, భ్రూణహత్యలు దగ్గరినుండి రాజకీయ వేదుకలలో ప్రాతినిధ్యం వరకు అనేక సమస్యలపై మహిళలు కదులు తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రదర్శనలు చేసారు. ప్రచారాలు చేసారు. అమెరికాలోను ఇతర దేశాలలోను సాగిన 'మీటూ 'లోను' 'టైంఇసప్' ఉద్యమం లోను మనం దీనిని చూసాం. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని యునైటెడ్ కమిషన్‌లోని 62వ సెషన్ ప్రపంచంలో 'మహిళల స్థానానికి 'ప్రత్యేక ప్రాధాన్యతను ఇవ్వాలని నిర్ణయించింది. ఈసారి మహిళా దినోత్సవం ప్రపంచంలోనే నాలుగోవంతున్న గ్రామీణ మహిళల హక్కుల గురించి ప్రచారం చేయాలనీ నిర్ణయించింది. నిజానికి మన దేశంలో గ్రామీణ మహిళల సంఖ్య దేశ జనాభాలో 60% ఉన్నది. మనం కూడా ఈ పిలుపునందుకుని మహిళల సమస్యల వైపు, ముఖ్యంగా గ్రామీణ మహిళల సమస్యల వైపు దృష్టి సారించి మహిళాభ్యుదయానికి చేయి చేయి కలుపుదాం.

# సమస్యలపై నిరసనలు - ధర్నాలు

**తూర్పుగోదావరి జిల్లా**

### బోధనేతర పనులు రద్దు చేయాలి

బయోమెట్రిక్ హాజరుపై ఉపాధ్యాయులను ఒత్తిడి చేయరాదని, ఏపి టెల్ యాప్‌నందు సెలవులను నమోదు చేయాలనే ఆదేశాలను ఉపసంహరించుకోవాలని, స్వచ్ఛ యాప్, యండిఎం యాప్‌లలో ప్రతిరోజూ సమాచారాన్ని అప్‌లోడ్ చేయాలనే ఆదేశాలను ఉపసంహరించుకోవాలని, విద్యార్థులచే ర్యాలీలు నిర్వహించడం మానుకోవాలని, పాఠశాలలను ప్రభుత్వ ప్రచార కేంద్రాలుగా మార్చవద్దని, ఉపాధ్యాయులను కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేయాలని, ఉపాధ్యాయులకు అక్రమంగా ఇచ్చిన మెమోలు ఉపసంహరించుకోవాలని, అశాస్త్రీయ విధానాలు, మూఢవిశ్వాసాలు పెంపొందించే కార్యక్రమాలను నిర్వహించాలనే ఆదేశాలను రుద్దడాన్ని మానుకోవాలనే డిమాండ్లపై జిల్లాలోని మండల / పట్టణ / నగర శాఖల బాధ్యులు ఆయా కేంద్రాలలో వినతిపత్రాలు సమర్పించారు.

పి.గన్నవరం మండల శాఖ జిల్లా కార్యదర్శి కె.సురేష్‌కుమార్, మండల శాఖ ప్రధానబాధ్యులు కత్తుల ఆనందరావు, కె.శివరామ కృష్ణల ఆధ్వర్యంలో పి.గన్నవరం శాసనసభ్యులు పులపర్తి నారాయణ మూర్తికి వినపత్రాన్ని ఇచ్చారు. అమలాపురం విద్యా డివిజన్ హైస్కూల్ కమిటీ బాధ్యులు జె.సత్యనారాయణ, యం.వెంకటేశ్వరరావు, డిఆర్‌కె వర్మ, యు.శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అమలాపురం ఉపవిద్యాశాఖాధికారి అందజేశారు. జిల్లా కార్యదర్శి కె.వి.వి. నాగేశ్వరరావు నేతృత్వంలో రామచంద్రపురం ఉప విద్యాశాఖాధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. రాజమండ్రి విద్యా డివిజన్ హైస్కూల్ కమిటీ బాధ్యులు ఎన్.వెంకటేశ్వరరావు, ఎ.షరీఫ్, కె.భీమయ్య, టి.జి. వాషింగ్టన్, ఎన్.అరుణకుమారి, జె.రూపస్ రావుల ఆధ్వర్యంలో రాజమండ్రి ఉప విద్యాశాఖాధికారికి అందజేశారు. జిల్లా గౌరవాధ్యక్షులు జోగా అప్పారావు నేతృత్వంలో కాకినాడ ఉప విద్యా శాఖాధికారికి వినతి పత్రాన్ని అందజేశారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

### ఉపాధ్యాయులపై ఆన్‌లైన్ పని భారాన్ని తగ్గించాలి




**భీమవరం :** యుటియఫ్ పశ్చిమగోదావరి జిల్లా శాఖ పిలుపు మేరకు ప్రధానోపాధ్యాయులపై ఆన్‌లైన్ పనిభారాన్ని తగ్గించాలని కోరుతూ, యుటియఫ్ భీమవరం డివిజన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 19న భీమవరం యుటియఫ్ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి, ఎంఇఓ, డిఐ, డివైఇఓలకు వినతిపత్రం సమర్పించారు.

ర్యాలీని ప్రారంభించిన జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య మాట్లాడుతూ రాష్ట్ర విద్యా ప్రణాళికలో లేని అంశాలపై అధికారులు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల బోధన కుంటుపడుతుందని అన్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు సంబంధించిన ఆన్‌లైన్ వర్క్‌ను ఆయా ప్రధానోపాధ్యాయులే చేయించాలని విద్యాశాఖాధికారులు ప్రధానోపాధ్యాయులపై ఒత్తిడి తేవడం వల్ల పాఠశాలలు వదలి నెట్ సెంటర్ల చుట్టూ తిరగవలసి వస్తుంది. ఎటువంటి ఆన్‌లైన్ వర్క్ అయినా మండల కేంద్రంలోనే చేయించుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు ఎం.ఐ.విజయకుమార్, రాష్ట్ర కౌన్సిలర్ పి.సీతారామరాజు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాసరావు, పూర్వపు జిల్లా కార్యదర్శి సిహెచ్.వి.సత్యనారాయణ మండల అధ్యక్షుడు జి.అబ్రహం, పట్టణ అధ్యక్షుడు కెవి మల్లీశ్వర రావు, ప్రధానకార్యదర్శి ఎం.రవితేజ, పిల్లి శ్రీనివాస్, ఆర్.రాజేశ్వర శర్మ, పివిఆర్ఎస్ఎస్ సూర్యనారాయణ, సత్యనారాయణ, జివి మురళీధర్, ఎన్‌డివి ప్రసాద్, సిహెచ్.విజయసారథి, కే.గణేష్‌బాబు, బి.రాజకుమార్, ఎన్.నర్సింహయ్య, కె.శ్రీరామకృష్ణ ప్రసాద్, వీరబాబు, గోపాలకృష్ణ, వెంకటేశ్వరరావు, రమేష్‌బాబు, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### బంద్‌కు మద్ధతుగా యుటియఫ్ ర్యాలీ

**భీమవరం :** ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర బడ్జెటల్‌లో జరిగిన అన్యాయానికి వ్యతి రేఖంగా వివిధ రాజకీయ పార్టీలు ఇచ్చిన బంద్‌కు మద్ధతుగా యుటియఫ్ రాష్ట్ర శాఖ పిలుపులో భాగంగా భీమవరం డివిజన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8న భీమవరంలో నిరసన ప్రదర్శన చేసినారు. అనంతరం తహశీల్దారుకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి పాల్గొన్నారు. బి.గోపిమూర్తి మాట్లాడుతూ గత బడ్జెట్‌లో విద్యకు 3.7% నిధులు కేటాయించగా ఈ బడ్జెట్‌లో 3.48 శాతానికి తగ్గించడం జరిగిందన్నారు. ఎస్ఎస్ఏ, ఆర్ఎంఎస్ఏ, మధ్యాహ్నభోజన పథక నిధులులో కోత విధించారన్నారు.

జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పించాలని, విభజన సందర్భంగా ఇచ్చిన హామీలన్నిటినీ అమలు చేయాలన్నారు. మరో జిల్లా కార్యదర్శి ఎం.ఐ. విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఆదాయపుపన్ను మినహాయింపును 5 లక్షలకు పెంచాలని, సేవింగ్స్ 3 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ పి.సీతారామరాజు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాసరాజు, పాలకోడేరు, భీమవరం మండల అధ్యక్షులు పి.ఎస్.విజయరామరాజు, జి.అబ్రహం, మల్లుల శ్రీనివాస్, అబ్దుల్ అమర్, ఎ.సురేష్‌కుమార్, బి.ఆర్.శర్మ, సూర్యనారాయణ, సత్యనారాయణ, చంద్రరావు, రవిప్రకాష్ రెడ్డి, రాజకుమార్, వి.సూర్యకుమార్, బి.నాగబాబు, సుకుమార్, త్రిమూర్తులు, గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించరాదని ర్యాలీలు, వినతి పత్రాలు సమర్పణ- యుటియఫ్



ఉపాధ్యాయులను ప్రతిరోజు ఉదయం మరియు మధ్యాహ్నం బాత్‌రూములు ఆన్‌లైన్ ద్వారా యాప్‌లలో అప్‌లోడ్ చేయాలనే ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని ఉపాధ్యాయులపై ఆన్‌లైన్ భారాన్ని తొలగించాలని మరియు ప్రాధమిక, ప్రాధమికోన్నత పాఠశాలలకు సంబంధించిన ఆన్‌లైన్ వర్క్ ఉపాధ్యాయులతో కాకుండా ప్రత్యామ్నాయం చూసుకోవాలని, ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్లను ఆన్‌లైన్ వర్క్‌కు ఉపయోగించరాదని , ఉపాధ్యాయుల సెలవులు, లోకల్ సెలవులు, ఐచ్ఛిక సెలవులపై ఆంక్షలు విధించ రాదని ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 19న 48 మండల, 7 పట్టణ కేంద్రాల్లో నిరసన ర్యాలీలు నిర్వహించి డి.వై.ఈ.వో, ఎం.ఈ.వో, డిప్యూటి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్‌లతోపాటుగా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో వినతి పత్రాలు సమర్పించినట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, బి.గోపిమూర్తిలు ఒక ప్రకటనలో ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ నిరసన ప్రదర్శనల్లో అన్ని కేంద్రాలల్లో మొత్తంగా 4 వేల మంది ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు వారు తెలిపారు. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో మార్చి 1వ తేదీన జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రాతినిధ్యం చేసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపీమూర్తితో పాటుగా జిల్లా కోశాధికారి జి.వి.సూరపరాజు, ఏలూరు నగర ప్రధాన కార్యదర్శి జి.సాయిశ్రీనివాస్, ఏలూరు రూరల్ కార్యదర్శి బి.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు బోధనేతర పనులుపై రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని చేపడతాం



విద్యాహక్కు చట్టం ప్రకారంఉపాధ్యాయులను జనాభా లెక్కల సేకరించి, ఎన్నికలు తప్ప ఎటువంటి బోధనేతర పనులు అప్పగించ వద్దని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డి డిమాండ్ చేసారు. యుటియఫ్ పశ్చిమ గోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మార్చిన స్థానిక యుటియఫ్ జిల్లా కార్యాలయం నుండి జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. ధర్నా శిబిరానికి యుటియఫ్ జిల్లాశాఖ అధ్యక్షులు పి.జయకర్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ ఉపా ధ్యాయులకు ఎటువంటి కంప్యూటర్స్, నెట్ సౌకర్యం లేకపోయి నప్పటికీ సమ్మెటివ్, ఫార్మెటివ్ మార్కులు ఆన్‌లైన్ చేయడం, పిటిఏ, ఎస్ఎంసి సమావేశాలు, అంగన్‌వాడీ యాప్‌లు మరుదొడ్ల ఫొటోలు, కిచెన్ గార్డెన్ ఫోటోలు అప్‌లోడ్ చేయటం వంటి బోధనేతర కార్యక్రమాలు అప్పగించడం వలన విద్యార్థులకు బోధించాల్సిన విలువైన సమయం హరించుకుతోందన్నారు. దీని వలన విద్యార్థులు నష్టపోతున్నా రన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ల జోక్యం విద్యాశాఖలో పెరిగిపోవడం వలన కలెక్టర్లు రకరకాల బోధనేతర కార్యక్రమాలను కల్పించడం వలన ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారన్నారు. ఎపిటెల్ యాప్‌లో ఉపాధ్యాయుల సెలవులు అప్‌లోడ్ చేయాల్సిన బాధ్యతలు యంఇవోలదేనని ఉపా ధ్యాయులదికాదని అన్నారు. ఎపిటెల్ యాప్‌లో సాంకేతిక అవాంతరాలు ఏర్పడటం వలన హాజరు నమోదు లేకపోవడం వలన ఉపాధ్యాయులకు జారీ చేసిన మెమోలు ఉప సంహరించుకోకపోతే డిఈవోల కార్యాలయముల ఎదుట రాష్ట్ర వ్యాప్త ప్రత్యక్ష ఆందోళన చేపడతామన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీలు రాము సూర్యారావు, బొడ్డు నాగేశ్వరరావులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు ఉపరాష్ట్ర పతి పర్యటనలకు విద్యార్థులను తరలిస్తున్నారని, ఓటర్ల దినోత్సవం, స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాలలో విద్యార్థులను ర్యాలీలకు తరలించి వారి విలువైన సమయాన్ని హరిస్తున్నారని, కార్పోరేట్, ప్రయివేట్ స్కూళ్ళలో విద్యార్దులతో ర్యాలీలు చేయాలని అన్నారు. పాఠశాల, విద్యాశాఖలో ఉపాధ్యాయులకు కేటాయిస్తున్న బోధనేతర పనులపై శాసన మండలిలో చర్చిస్తామని విద్యాహక్కు చట్టం అమలు కోసం పోరాడతామని ప్రకటించారు. ధర్నాలో రాష్ట్ర కార్యదర్శి వి.కనక దుర్గ, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపీమూర్తి, జిల్లా గౌరవాధ్యక్షులు సి.హెచ్.జగన్మోహనరావు, జిల్లా సహాధ్యక్షులు ఎకెవి రామభద్రం, కె.హరిప్రియ, కోశాధికారి జి.వి.సూరపరాజు, జిల్లా మహిళా కార్యదర్శి బి.సుభాషిణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.నరసింహరావు, కె.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం డిఇఓ ఉత్తర్వులకు ఆహ్వానించారని ఆన్‌లైన్ పని ఎంఆర్‌సిలతో చేయించాలని, ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్లను బోధనేతర పనులకు వినియోగించకుండా ఆదేశాలు ఇచ్చినట్లు డిఇఓ తెలిపారని, ప్లే ఫీల్డ్ గురించి సిఇఓతో మాట్లాడతానని హామీచ్చారని అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు తెలిపారు.

## విద్యుత్ కార్మికుల సమ్మెకు మద్దతు




విద్యుత్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం 11 రోజులుగా చేస్తున్న సమ్మెకు యుటియఫ్ మద్దతు ప్రకటిస్తోందని వారి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపిమూర్తి కోరారు. భీమవరంలో ర్యాలీగా వెళ్ళి కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సిహెచ్ పట్టాభిరామయ్య, ఎం.ఐ.విజయకుమార్, రాష్ట్ర కౌన్సిలర్ పి.సీతారామరాజు, ఆడిట్ కమిటీ కన్వీనర్ పి.శ్రీనివాస రాజు, భీమవరం రూరల్ అధ్యక్షులు జి.అబ్రహం, టౌన్ ప్రధాన కార్యదర్శి ఎమ్.రవితేజ, కె.త్రిమూర్తులు, ఎ.అమర్, పి.శ్రీనివాస్, బి.నాగబాబు, టి.వి.సత్యనారాయణరాజు, వి.శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణా జిల్లా

## సిపిఎస్ రద్దు కోరుతూ జరిగిన పాదయాత్రలో యుటియఫ్




సిపిఎస్ రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన పాదయాత్ర విజయవాడ చేరుకున్న సందర్భంగా ఆయన స్వాగతం పలుకుతూ సిపిఎస్ రద్దుకోసం రాజకీయ నిర్ణయం తీసుకోవాలని లేదంటే పోరాటం తీవ్రతరం చేస్తామని అన్నారు. మార్చి 2న మచిలీపట్నంలో బయలుదేరిన పాత్ర గుడూరు, పామర్రు, ఉయ్యూరు మీదుగా 3వ రోజు మార్చి 4న విజయవాడ చేరుకుంది. ఈ పాదయాత్రలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి కె.ఎల్.శ్రీనాథ్, కలిదిండి మండల అధ్యక్షుడు నున్న ఆంజనేయులు, జయరాజు, శివశ్రీ, టి.నాగేశ్వరరావు, వెంకట్రావు, రామకృష్ణనాయుడు, కొండల రావు పాల్గొన్నారు.

తొలుత పాదయాత్రను మచిలీపట్నంలో జిల్లా ప్రధానకార్యదర్శి కె.ఏ.ఉమామహేశ్వరరావు, జిల్లా సహాధ్యక్షుడు లెనిన్‌బాబు ప్రారంభిం చగా, పామర్రు సెంటర్‌లో జిల్లా గౌరవాధ్యక్షులు జి.రమేష్, జిల్లా కార్యదర్శులు గోవర్ధనరావు, సీతారామయ్య, రాంప్రసాద్‌ల ఆధ్వర్యంలో 60మంది కార్యకర్తలు స్వాగతం పలికారు.

విజయవాడలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కృష్ణ సుందరరావు, జిల్లా అధ్యక్షులు ఎస్‌పి మనోహర్ కుమార్ స్వాగతం పలికి ప్రసంగించారు. నగరంలో ప్రదర్శనగా వస్తున్న బృందాన్ని పోలీసులు అరెస్టు చేశారు.

## ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు చొరవతో పదవ తరగతి విద్యార్థులకు పౌష్టికాహారం

గుంటూరు జిల్లా పరిషత్ నిధుల నుండి గత 8 సం॥లుగా ప్రతి సంవత్సరం జిల్లా పరిషత్ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం జరుగుతోంది. కాని ఈ సంవత్సరం అందుకొరకు ఎటువంటి నిధులు కేటాయించక పోవడంతో శాసన మండలి సభ్యులు బొడ్డు నాగేశ్వరరావు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. ప్లే కార్డ్‌తో నిరసన తెలియజేశారు. స్పందించిన జిల్లా పరిషత్ పౌష్టికాహారం కోసం 21 లక్షలు బడ్జెట్ విడుదలచేస్తూ ఉత్తర్వులు విడుదల చేయడం జరిగింది. ఎమ్మెల్సీ చేసిన కృషి పట్ల యుటియఫ్ జిల్లా శాఖ అభినందనలు తెలియజేసింది.

### అనంతపురం జిల్లా

## పదోన్నతుల కౌన్సిలింగ్‌లో గందరగోళం



మున్సిపల్ ఆర్‌డి కార్యాలయంలో ఫిబ్రవరి 21న నిర్వహించిన మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయుల పదోన్నతుల కౌన్సిలింగ్‌లో గందరగోళం నెలకొంది. కౌన్సిలింగ్ విధానాన్ని తప్పుబడుతూ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పలువురు నిరసన వ్యక్తం చేశారు. అకస్మాత్తుగా మొబైల్‌కు సమాచారం అందజేసి కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని ఎలా ఆదేశిస్తారంటూ మండిపడ్డారు. దీంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. డిఇఓ సమక్షంలో ఆర్‌డి రవీంద్రబాబుతో వాగ్వాదానికి దిగారు. పదోన్నతులపై తాము తెల్పిన అభ్యంతరాలకు ఎందుకు సమాధానమివ్వలేదని నిలదీశారు. ఫైనల్ మెరిట్‌లిస్టు జాబితాను డిస్‌ప్లే చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిలింగ్‌ను బాయ్‌కాట్ చేస్తున్నట్లు ప్రకటించి అక్కడినుంచి బయట కెళ్లిపోయారు. ఆర్‌డిను కలసిన వారిలో యుటియఫ్ ఎస్‌వివి రమణయ్య, పిఆర్‌టియు శ్రీధర్‌రెడ్డి, ఎస్‌టియు రామాంజనేయులు, ఫణిభూషణ్, ఏపిటిఎఫ్ అశోక్‌కుమార్, ఆర్‌యుపిపి తులసి రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు.

# 01.07.2017 నుండి 31.12.2017 వరకు రిటైరైన/మరణించిన వారికి జిఐఎస్ లెక్కింపు పట్టిక (జిఓ ఎంఎస్ నం.3 ఆర్థిక; తేది.26.01.2018)

| Year of Start | ACCUMULATED SAVING FUND OF ONE UNIT APSEGIS UP TO A MONTH IN THE YEAR -2017 MONTHS OF MATURITY IN THE YEAR 2017 | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 2017 JAN | 2017 FEB | 2017 MAR | 2017 APR | 2017 MAY | 2017 JUNE | 2017 JULY | 2017 AUG | 2017 SEP | 2017 OCT | 2017 NOV | 2017 DEC |
| 1984 | 19683.87 | 19825.62 | 19967.44 | 20109.33 | 20253.92 | 20398.58 | 20534.92 | 20678.92 | 20822.99 | 20967.13 | 21113.94 | 21260.81 |
| 1985 | 18021.60 | 18152.27 | 18283.01 | 18412.31 | 18544.05 | 18675.86 | 18806.20 | 18938.96 | 19071.81 | 19204.70 | 19340.05 | 19475.47 |
| 1986 | 16515.67 | 16636.30 | 16757.00 | 16876.39 | 16998.01 | 17119.71 | 17240.06 | 17362.65 | 17485.30 | 17608.02 | 17733.00 | 17858.04 |
| 1987 | 15151.37 | 15262.90 | 15374.50 | 15484.91 | 15597.38 | 15709.91 | 15821.22 | 15934.59 | 16048.02 | 16161.51 | 16277.09 | 16392.73 |
| 1988 | 13915.37 | 14018.67 | 14122.03 | 14224.30 | 14328.47 | 14432.71 | 14535.82 | 14640.83 | 14745.91 | 14851.05 | 14958.10 | 15065.23 |
| 1989 | 12795.63 | 12891.46 | 12987.35 | 13082.25 | 13178.90 | 13275.62 | 13371.32 | 13468.75 | 13566.26 | 13663.83 | 13763.17 | 13862.58 |
| 1990 | 11781.19 | 11870.26 | 11959.39 | 12047.61 | 12137.45 | 12227.36 | 12316.33 | 12406.91 | 12497.56 | 12588.27 | 12680.62 | 12773.03 |
| 1991 | 10862.16 | 10945.10 | 11028.11 | 11110.28 | 11193.95 | 11277.68 | 11360.56 | 11444.93 | 11529.36 | 11613.87 | 11699.88 | 11785.96 |
| 1992 | 10029.57 | 10106.96 | 10184.42 | 10261.11 | 10339.18 | 10417.33 | 10494.68 | 10573.42 | 10652.23 | 10731.11 | 10811.38 | 10891.73 |
| 1993 | 9275.28 | 9347.64 | 9420.07 | 9491.79 | 9564.80 | 9637.88 | 9710.24 | 9783.88 | 9857.59 | 9931.37 | 10006.44 | 10081.59 |
| 1994 | 8566.87 | 8634.48 | 8702.17 | 8769.20 | 8837.43 | 8905.73 | 8973.37 | 9042.20 | 9111.09 | 9180.06 | 9250.23 | 9320.46 |
| 1995 | 7631.10 | 7692.48 | 7753.92 | 7814.80 | 7876.74 | 7938.76 | 8000.19 | 8062.69 | 8125.26 | 8187.90 | 8251.62 | 8315.41 |
| 1996 | 6799.68 | 6855.51 | 6911.41 | 6966.82 | 7023.18 | 7079.62 | 7135.54 | 7192.42 | 7249.37 | 7306.38 | 7364.38 | 7422.44 |
| 1997 | 6060.98 | 6111.88 | 6162.86 | 6213.40 | 6264.80 | 6316.28 | 6367.30 | 6419.19 | 6471.14 | 6523.17 | 6576.07 | 6629.04 |
| 1998 | 5404.65 | 5451.18 | 5497.78 | 5544.00 | 5590.99 | 5638.06 | 5684.73 | 5732.19 | 5779.70 | 5827.29 | 5875.67 | 5924.11 |
| 1999 | 4821.50 | 4864.15 | 4906.86 | 4949.24 | 4992.32 | 5035.48 | 5078.28 | 5121.79 | 5165.37 | 5209.01 | 5253.37 | 5297.80 |
| 2000 | 4302.45 | 4341.63 | 4380.88 | 4419.85 | 4459.44 | 4499.11 | 4538.48 | 4578.48 | 4618.54 | 4658.68 | 4699.46 | 4740.31 |
| 2001 | 3835.82 | 3871.89 | 3908.03 | 3943.92 | 3980.39 | 4016.92 | 4053.19 | 4090.04 | 4126.95 | 4163.93 | 4201.50 | 4239.13 |
| 2002 | 3411.06 | 3444.30 | 3477.61 | 3510.71 | 3544.32 | 3578.00 | 3611.45 | 3645.43 | 3679.47 | 3713.58 | 3748.22 | 3782.93 |
| 2003 | 3022.61 | 3053.26 | 3083.98 | 3114.52 | 3145.52 | 3176.60 | 3207.48 | 3238.83 | 3270.24 | 3301.73 | 3333.69 | 3365.72 |
| 2004 | 2666.58 | 2694.86 | 2723.21 | 2751.40 | 2780.01 | 2808.70 | 2837.22 | 2866.16 | 2895.17 | 2924.25 | 2953.76 | 2983.33 |
| 2005 | 2337.90 | 2363.99 | 2390.14 | 2416.17 | 2442.58 | 2469.05 | 2495.40 | 2522.12 | 2548.90 | 2575.76 | 2603.00 | 2630.31 |
| 2006 | 2034.25 | 2058.31 | 2082.44 | 2106.47 | 2130.84 | 2155.28 | 2179.60 | 2204.27 | 2229.01 | 2253.81 | 2278.96 | 2304.18 |
| 2007 | 1753.72 | 1775.91 | 1798.17 | 1820.36 | 1842.84 | 1865.39 | 1887.86 | 1910.63 | 1933.47 | 1956.38 | 1979.60 | 2002.88 |
| 2008 | 1494.56 | 1515.02 | 1535.55 | 1556.03 | 1576.77 | 1597.59 | 1618.34 | 1639.36 | 1660.44 | 1681.60 | 1703.03 | 1724.53 |
| 2009 | 1255.13 | 1273.99 | 1292.93 | 1311.83 | 1330.97 | 1350.18 | 1369.34 | 1388.74 | 1408.21 | 1427.75 | 1447.53 | 1467.37 |
| 2010 | 1033.93 | 1051.33 | 1068.79 | 1086.23 | 1103.88 | 1121.60 | 1139.30 | 1157.21 | 1175.18 | 1193.22 | 1211.48 | 1229.80 |
| 2011 | 829.58 | 845.61 | 861.71 | 877.81 | 894.09 | 910.44 | 926.78 | 943.31 | 959.90 | 976.56 | 993.41 | 1010.32 |
| 2012 | 64.37 | 656.14 | 670.99 | 685.85 | 700.86 | 715.95 | 731.04 | 746.29 | 761.61 | 777.00 | 792.55 | 808.17 |
| 2013 | 468.78 | 482.41 | 496.10 | 509.83 | 523.68 | 537.61 | 551.56 | 565.64 | 579.80 | 594.02 | 608.38 | 622.81 |
| 2014 | 310.44 | 323.01 | 335.65 | 348.33 | 361.13 | 373.99 | 386.89 | 399.90 | 412.99 | 426.14 | 439.41 | 452.75 |
| 2015 | 165.16 | 176.76 | 188.43 | 200.16 | 211.98 | 223.86 | 235.80 | 247.83 | 259.93 | 272.10 | 284.37 | 296.71 |
| 2016 | 31.71 | 42.42 | 53.20 | 64.05 | 74.97 | 85.96 | 97.02 | 108.15 | 119.35 | 130.61 | 141.96 | 153.38 |
| 2017 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 10.50 | 21.07 |

# ప్రశ్నోత్తరాలు



*నిర్వహణ :* టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు,
ఐక్య ఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు
mail : ikyopadhyaya1975@gmail.com

ప్రశ్న : **నేను ఇటీవల ఒక మగబిడ్డను ప్రసవించాను. బిడ్డను వెంటిలేషన్‌పై ఉంచారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ క్లెయిమ్ చేయవచ్చా? ఎంత చెల్లిస్తారు? అలానే నా డెలివరీ ఖర్చులను కూడా క్లెయిమ్ చేయవచ్చా?**

**-పి.సుజాత, పాలకొల్లు**

**జవాబు :** చేయవచ్చు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ గరిష్టంగా రెండు లక్షల వరకూ చెల్లిస్తారు. జిఓ ఎంఎస్ నం.74 హెల్త్ & మెడికల్, తేది.15.03.2005 ప్రకారం డెలివరీ ఖర్చులను కూడా క్లెయిమ్ చేయవచ్చు. అయితే మీరు క్లెయిమ్ చేసే ఆసుపత్రి రిఫరల్ హాస్పిటల్ అయి వుండాలి.

ప్రశ్న : **నేను ఇంటర్‌లో ఎంపిసి మరియు డిగ్రీలో లెక్కలు, ఫిజిక్స్, జియాలజీ చదివాను. బిఇడిలో గణితం, పిఎస్ మెథడాలజీ లు కలిగి యున్నాను. నేను స్కూల్ అసిస్టెంట్ (పిఎస్) ప్రమోషన్‌కు అర్హుడనేనా?**

**-ఎ.వెంకటరావు, పెదగాడవిల్లి**

**జవాబు :** స్కూల్ అసిస్టెంట్ (పిఎస్)గా ప్రమోషన్ పొందాలంటే జిఓ ఎంఎస్ నం.25 విద్య; తేది.28.01.2009 ప్రకారం డిగ్రీలో ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీ, ఫిజికల్ కెమిస్ట్రీ లేదా అప్లైడ్ కెమిస్ట్రీ చదివి ఉండాలి.

ప్రశ్న : **శిశుసంరక్షణ సెలవు (చైల్డ్‌కేర్ లీవు) ఇద్దరు పిల్లలకు ఒక్కొక్కరికి 60 రోజులా? లేక మొత్తం 60 రోజులా?**

**-పి.కాత్యాయని, విశాఖపట్నం**

**జవాబు :** జిఓ ఎంఎస్ నం.132 ఆర్థిక, తేది.06.07.2016 ప్రకారం ఇద్దరు పిల్లలకు కలిపి రెండు నెలల చైల్డ్‌కేర్ లీవు అనుమతించబడుతుంది.

ప్రశ్న : **ఒక ఉపాధ్యాయిని చైల్డ్‌కేర్ లీవుకు దరఖాస్తుచేయగా ఆమెకు ముగ్గురు బిడ్డలు ఉన్నారని తిరస్కరించారు. సరియైనదేనా?**

**-బి.నరసింహారావు, విశాఖపట్నం**

**జవాబు :** సరియైనదికాదు. జిఓ ఎంఎస్ నం.132 ఆర్థిక; తేది.06. 07.2016 ప్రకారం ఇద్దరు పిల్లలకు చైల్డ్‌కేర్ లీవ్ వర్తిస్తుం దని పేర్కొన్నారు. ఇద్దరు పిల్లలను మాత్రమే కలిగి ఉండాలని ఆ ఉత్తర్వులలో లేదు.

ప్రశ్న : **వినికిడి లోపం ఉన్న ఉద్యోగులకు అలవెన్స్ రూ. 1350/-ల నుండి 2000/-లకు పెంచిన ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చినవంటున్నారు. ఆ ఉత్తర్వుల సంఖ్య తెలుపగలరు.**

**-సర్కార్ పట్నాయక్, నక్కపల్లి**

**జవాబు :** జిఓ ఎంఎస్ నం.11; తేది.03.08.2017 ద్వారా వినికిడి లోపం ఉన్న ఉద్యోగులకు కూడా కన్వేయన్స్ అల వెన్స్ రూ.1350/-లు మంజూరు చేయడం జరిగింది. రూ. 2000/-లకు పెంచిన ఉత్తర్వులేవీ రాలేదు.

ప్రశ్న : **ఎస్ఎస్‌సి సర్టిఫికెట్ పోయింది. డూప్లికేట్ సర్టిఫికెట్ ఎలా పొందాలి.**

**- బి.మీరావలి, నెల్లూరు**

**జవాబు :** www.bse.ap.gov.in వెబ్‌సైట్‌లో డూప్లికేట్ సర్టిఫికెట్ కొరకు అప్లికేషన్ లభిస్తుంది. అప్లికేషన్‌తోపాటు, పోలీస్ సర్టిఫికెట్, రూ.250/-ల చలానా, రూ.50/- స్టాంప్ పేపర్‌పై అఫిడవిట్ జతచేసి మీరు చదివిన పాఠశాల ప్రధానోపాధ్యాయుని ద్వారా ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్‌కు పంపుకోవాలి.

ప్రశ్న : **నేను 31.08.2017న ఉద్యోగ విరమణ చేశాను. నా జిఐఎస్ లెక్కింపుకొరకు దరఖాస్తు చేయగా ఇంకా జిఓ రాలేదంటున్నారు. జిఓ ఎప్పుడు వస్తుందో తెలియ జేయగలరు.**

**-కె.పురుషోత్తం, గుంటూరు**

**జవాబు :** 01.07.2017 నుండి 31.12.2017 వరకు రిటైరైన / మరణించిన వారికి జిఐఎస్ చెల్లింపుకొరకు జిఓ ఎంఎస్ నం.3 ఆర్థిక; తేది.26.01.2018 ద్వారా లెక్కింపు పట్టికలు విడుదల చేశారు. పట్టిక ఈనెల సంచికలో ప్రచురించడం జరిగింది. పరిశీలించ గలరు.

ప్రశ్న : **ఎస్ఎంసి సమావేశాలకు తల్లిదండ్రులందరినీ పిలవాలా?**

**- జి.నారాయణ చిత్తూరు**

**జవాబు :** తల్లిదండ్రులందరిని అవసరం లేదు. ఎస్ఎంసి సభ్యుల వరకు పిలిస్తే సరిపోతుంది.

## పాఠకులకు గమనిక

ఇ–మెయిల్ **(ikyopadhyaya1975@gmail.com)** లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, గ్రామం, జిల్లా పేరు, ఫోన్ నంబరు, ఐక్య ఉపాధ్యాయ చందానంబరు తప్పనిసరిగా వ్రాయాలి. ప్రశ్నలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. జిఓ / మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటియఫ్ కార్యాలయాలను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు.

# సదస్సులు - సమావేశాలు

## శ్రీకాకుళం జిల్లా

### సిపిఎస్‌ను రద్దు చేయాలి



సిపిఎస్‌ను రద్దుచేస్తూ అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేయాలని యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 25న యుటియఫ్ శ్రీకాకుళం జిల్లా కార్యాలయంలో కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రత్యేక హోదా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్వీస్‌రూల్స్ సమస్య పరిష్కరించి విద్యారంగంలో ప్రతిష్టంభన తొలగించాలని, 11వ పిఆర్‌సిని నియమించాలని, మున్సిపల్ టీచర్ల ప్రమోషన్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ వంశధార నిర్వాసితుల నష్టపరిహారం పంపిణీలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలపై ప్రశ్నిస్తే యుటియఫ్ కొత్తూరు మండలశాఖ ప్రధానకార్యదర్శి బర్రి పురుషోత్తంపై అక్రమ అట్రాసిటీ కేసును బనాయించడాన్ని తీవ్రంగా ఖండించారు. కేసును ఉపసంహరించాలని, అక్రమార్కులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర, జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా ప్రకటించాలి



రాష్ట్ర విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వ హామీకి ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా ప్రకటించాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి డిమాండ్ చేశారు. శ్రీకాకుళంలో ఫిబ్రవరి 21న ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పాలక, ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు నెపం పెట్టకుండా ఐక్యతతో ప్రత్యేక హోదా కోసం, రాష్ట్రానికి రావలసిన నిధులకోసం కేంద్రంతో పోరాడాలని కోరారు. రాష్ట్ర బడ్జెట్‌లో 30%, కేంద్ర బడ్జెట్‌లో 10 శాతం, జిడిపిలో 6శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలన్నారు. పిఆర్‌సి బకాయిలను విడుదల చేయాలని, 11వ పిఆర్‌సిని నియమించాలని, సిపిఎస్ రద్దు చేయాలని, సర్వీస్‌రూల్స్ సమస్య పరిష్కరించాలని బాబురెడ్డి డిమాండ్ చేశారు.

రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ 2017 ఆగస్టులో నియమించబడిన 2002 డిఎస్‌సి హిందీ పండితులకు జీతాలు చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రెడ్డి మోహనరావు, చౌదరి రవీంద్రతోపాటు అప్పారావు, ఎస్.కిశోర్‌కుమార్, వై.ఉమాశంకర్‌లు పాల్గొన్నారు.

## విశాఖపట్నం జిల్లా

### విద్యారంగ పరిక్షణకు నడుం బిగించాలి



ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు నడుం బిగించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి రాము ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. చిట్టివలసలో డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు ఫిబ్రవరి 25న నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న అనాలోచిత విధానాల వలన విద్యా వ్యవస్థ వెనక్కి నెట్టబడుతుందన్నారు. ఐరిష్ బయోమెట్రిక్ విధానాల వలన గ్రామీణ ప్రాంతాల్లోని ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికే నోటీసులు జారీ చేశారని దీనిని యుటియఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 10 నెలలు పిఆర్‌సి బకాయిలు చెల్లించాలన్నారు. 11వ పిఆర్‌సిని నియమించాలన్నారు. తరగతి గదిలో బోధనకే పరిమితం కాకుండా సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. "విద్యారంగం చరిత్ర, ప్రస్తుత పరిణామాలు" అంశంపై యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు పాఠ్యాంశాన్ని బోధించారు.

ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వర రావు "సర్వీస్‌రూల్స్" వివిధ నిబంధనలను బోధించారు. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కెకె జాజులు ప్రిన్సిపల్‌గా వ్యవహరించిన ఈ తరగతుల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి వైఆర్‌కె ప్రసాద్, బి.సన్యాసి నాయుడు, దాసరి నాగేశ్వరరావు, ఎం.అప్పల నాయుడు, ఎ.పైడి రాజు, యు.రాంబాబు, కోటేశ్వరరావు, కృష్ణారావు పాల్గొన్నారు.

ఈ శిక్షణా తరగతులను జిల్లా కార్యదర్శి బి.సన్యాసి నాయుడు సారధ్యంలో భీమిలి మండలశాఖ అధ్యక్షులు ఎం.అప్పలనాయుడు, ప్రధానకార్యదర్శి బి.పైడిరాజు, ఆనందపురం మండల శాఖ

అధ్యక్షులు డి.నాగేశ్వరరావు, ప్రధానకార్యదర్శి కె.రామసత్య నారాయణ, పద్మనాభం మండల శాఖ అధ్యక్షులు ఎస్.కృష్ణారావు, ప్రధానకార్యదర్శి టి.కృష్ణ, ప్రిన్సిపాల్‌గా జిల్లా అధ్యక్షులు కె.కె. జాజులు వ్యవహరించారు. ప్రధానకార్యదర్శి వై.ఏ.ఆర్.కె.ప్రసాద్ కర్తవ్యాలు తెలియజేశారు.

### తూర్పుగోదావరి జిల్లా

#### పెన్షన్ రద్దుకు కారకులెవరో గుర్తించి పోరాటాలు చేయాలి



పాత పెన్షన్ రద్దుకు, పిఎఫ్ఆర్‌డిఏ చట్టం కావడానికి ఎవరు బాధ్యులో గుర్తించి పోరాడాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ అన్నారు. ఫిబ్రవరి 4వ తేదీన కాకినాడ యుటియఫ్ హోమ్‌నందు యుటియఫ్ తూర్పుగోదావరి అధ్యక్షులు డి.వి. రాఘవులు అధ్యక్షతన జరిగిన సిపిఎస్ వర్క్‌షాప్‌నందు ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. జిల్లా ప్రధానకార్యదర్శి టి. కామేశ్వరరావు వర్క్‌షాప్‌నందు ఐఎంఎఫ్ విడుదల చేసిన ఓల్డ్ ఏజ్ క్రైసిస్ డాక్యుమెంట్ మొదలు నూతన పెన్షన్ తీసుకురావడం, పిఎఫ్ ఆర్‌డిఏ చట్టం కావడం, సార్వత్రిక సమ్మెలు చేయడం, యుటియఫ్, ఎస్‌టిఎఫ్‌ఐగా చేసిన పోరాటాలు, తదుపరి కాలంలో వచ్చిన అస్థిత్వ ఉద్యమాలు తీరుతెన్నులు నుండి నేటి పెన్షన్ సాధన సమితి ఏర్పాటు వరకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

వర్క్‌షాప్‌కు విచ్చేసిన మండల/పట్టణ/నగర శాఖల సిపిఎస్ కమిటీ సభ్యులు, కన్వీనర్లు భవిష్యత్తులో పోరాటాలను బలోపేతం చేస్తామన్నారు. వర్క్‌షాప్‌నందు జిల్లా ఆఫీస్ బేరర్స్ టి.వి.జి.జి. ఆర్.చక్రవర్తి, వి.సోనీ, కె.సురేష్‌కుమార్, యు.వి.సత్యనారాయణ, యం.శివాజీ, యస్. వీరబాబు, జిల్లా ఆడిట్ కన్వీనర్ కె.వి.ప్రసాద్ బాబులు హాజరైనారు.

#### పేద, మధ్యతరగతి వేతన జీవులకు నిరాశ కలిగించిన కేంద్ర బడ్జెట్

కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగాను, పేద మధ్య తరగతి వేతన జీవులకు నిరాశపరిచే విధంగా ఉందని జిల్లాలో 39 కేంద్రాలలో ఫిబ్రవరి 26,27, 28 తేదీలలో జరిగిన వర్క్‌షాపులలో బోధకులు అభిప్రాయపడ్డారు. పరోక్ష పన్నులను పెంచిందని, విద్యా రంగానికి కేటాయింపులు తగ్గించిందన్నారు. రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వి.రాఘవులు, టి.కామేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు ఎన్.విశ్వ నాథ్, కె.సురేష్‌కుమార్, జి.వి.రమణ, కె.వి.వి.నాగేశ్వరరావు, యస్.యస్.వి.చలపతి, టి.జి.వాషిగ్టన్, ఎ.షరీఫ్, యస్. నాగేశ్వర రావు, జి.వి.ప్రసాద్, జిల్లా సహాధ్యక్షులు యం.విజయగౌరి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఆర్.ప్రసాదరావు, జిహెచ్‌యస్‌పి వర్మ, ఆయా కేంద్రాలలో కేంద్ర బడ్జెట్‌పై అవగాహన కల్పించారు.

#### మాతృభాషకు ప్రాధాన్యత కల్పించాలి

**కాకినాడ :** మాతృభాషకు సముచిత స్థానం కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనని డాక్టర్ శిరీష అన్నారు. ఫిబ్రవరి 21న కాకినాడలో జరిగిన మాతృభాష పరిరక్షణ దీక్షలో ఆమె మాట్లాడారు. దీక్షకు యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు అధ్యక్షత వహించి మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృత, కళారంగాల ఐక్యవేదిక కన్వీనర్ డి.చంద్రశేఖర్, కృష్ణ బాబు, ఎస్‌టిఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.రాజు, వీరబాబు, సిహెచ్. సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

#### పతాక గేయరచయిత గంగిశెట్టి వర్ధంతి

**పి.గన్నవరం :** ఫిబ్రవరి 28న యుటియఫ్ పతాక గేయరచయిత అమరజీవి కదలి గంగిశెట్టి 33వ వర్ధంతి పి.గన్నవరం మండల శాఖ అధ్యక్షుడు కత్తుల ఆనందరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కదలి శ్రీనివాస్, ఎన్.ఏడుకొండలు, జి.శ్రీనివాస్, డిఎస్.రమేష్, ఎం.వి.రమణ, బి.సూర్యరావు, బి.ఏడు కొండలు, ఎస్.సత్యం, లక్ష్మణవర్మ తదితరులు పాల్గొన్నారు.

#### జాతీయ సైన్సు దినోత్సవం

**పి.గన్నవరం :** ఫిబ్రవరి 28న జాతీయ సైన్సు దినోత్సవం పి.గన్నవరం మండల శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మండలశాఖ అధ్యక్షుడు కత్తుల ఆనందరావు మాట్లాడుతూ సివి రామన్ దేశం గర్వించదగిన వ్యక్తి అని ఆయన చేసిన కృషికి నోబుల్ పురస్కారం పొందారని ఆయన బావి శాస్త్రవేత్తలకు మార్గదర్శకుడని అన్నారు. పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కదలి శ్రీనివాస్, ఎన్.ఏడుకొండలు, జి.శ్రీనివాస్, డిఎస్.రమేష్, ఎం.వి.రమణ, బి.సూర్యరావు, బి.ఏడు కొండలు, ఎస్.సత్యం, లక్ష్మణవర్మ తదితరులు పాల్గొన్నారు.

### పశ్చిమగోదావరి జిల్లా

#### స్వయంపోషక స్వతంత్ర పాఠశాలల చట్టంను ఉపసంహరించుకోవాలి

స్వయంపోషక స్వతంత్ర పాఠశాలల చట్టంవలన ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యమవుతుందని పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ విఠపు బాల సుబ్రహ్మణ్యం అన్నారు. స్వయం పోషక స్వతంత్ర పాఠశాలల చట్టం –2017 "ప్రభుత్వం విద్యారంగంపై ప్రభావం" అనే అంశంపై యుటియఫ్ ఆధ్వర్యంలో జరిగిన విద్యా సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. సదస్సుకు జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి అధ్యక్షత వహించారు. బాలసుబ్రహ్మణ్యం తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఈ చట్టం కార్పొరేట్ విద్యారంగానికి కొమ్ముకాసే విధంగా ఉందన్నారు. భారత వాణిజ్య మండలి రూపొందించిన ఈ చట్టం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉందని, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ఎటువంటి హక్కులు లేవని అన్నారు. వెంటనే ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ విద్య ప్రభుత్వరంగంలో ఉన్న దేశాలు మాత్రమే విద్యలో మొదటి స్థానంలో

ఉన్నాయన్నారు. గోపిమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవటానికి యుటియఫ్ కృషి చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వి.కనకదుర్గ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.నరసింహారావు, కె.శ్రీదేవి, సహాధ్యక్షులు కె.హరిప్రియ, జిల్లా కార్యదర్శులు ఆర్.రవికుమార్, ఎమ్.ఐ.విజయకుమార్, సిహెచ్. పట్టాభిరామయ్య, పి.శివప్రసాద్, వి.డి.గంగాధర్, పి.సీతారామరాజు, పి.విష్ణుమూర్తి, ఎమ్.వెంకటేశ్వరరావు, ఎన్.సువర్ణరాజు, కె.వెంకటేశ్వ రరావు, సిహెచ్.శిరీష, ఎస్.జయప్రభ, 200మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ప్రత్యేక హెూదాపై రాష్ట్ర ప్రభుత్వానిది రోజుకోమాట




**తణుకు అర్బన్ :** ప్రత్యేకహెూదా అంటే సంజీవినా అని ఒకసారి, ప్రత్యేక హెూదా ఇవ్వాల్సిందేనంటూ మరోసారి రాష్ట్ర ప్రభుత్వం మాటలు మారుస్తోందని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జీ విమర్శించారు. తణుకు ఎన్‌జిఓ హెూంలో ఫిబ్రవరి 7న ఆయన విలేకరులతో మాట్లాడారు. కీలక అంశమైన ప్రత్యేకహెూదాపై సరైన అవగాహన లేనట్టు ప్రభుత్వం ప్రవర్తిస్తోందన్నారు. హెూదా ఫలం పొందుతున్న 11 రాష్ట్రాలు పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందా యన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపట్ల మెతకగా వ్యవహరించడం కారణంగానే విభజన చట్టంలోని హామీలు నెరవేరని పరిస్థితులు వచ్చాయన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం దాటవేత ధోరణి అవలంభిస్తోందని, పదో పిఆర్‌సికి సంబంధించి రూ.5వేల కోట్లు బకాయి పడిందని అన్నారు. పాఠశాల్లోని ఉపాధ్యాయుల పోస్టులన్నీ భర్తీ చేయాలని, మూడు డిఏ బకాయిలు వెంటనే చెల్లించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను బోధనేతర పనులకు ఉపయోగించడం కారణంగా విద్యార్థులకు బోధన సమయం తగ్గు తోందని, తక్షణమే విద్యాహక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయులను బోధనకే వినియోగించాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఒక్కసారి కూడా డిఎస్‌సి నిర్వహించలేదని విమర్శించారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి పిల్లి విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 10% నిధులు కేటాయించాలి

**ఏలూరు :** కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యారంగానికి 10% నిధులు కేటాయించాలని మరియు విభజన చట్టంలోని హామీలు అమలు చేయాలని కోరుతూ యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏలూరు యుటియఫ్ కార్యాలయం నుండి ఫిబ్రవరి 8న ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2018-19 సం॥నకు కేటాయించిన బడ్జెట్‌లో విద్యారంగానికి గత యేడాది 3.7% నిధులు ఇవ్వగా ఈ యేడాది 3.48%కి కుదించారని అన్నారు. ఆర్ఎంఎస్ఏ, ఎస్ఎస్ఏ, మధ్యాహ్న భోజన పథకం నిధులు అరకొరగా ఉన్నాయని, రాష్ట్ర విభజన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించాల్సిన ఉన్నత విద్యా సంస్థలకు లక్ష పదివేలకోట్లు అవసరంకాగా 237 కోట్లు కేటాయించారు. విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని, కేవలం 85వేల 10 కోట్లు మాత్రమే ఇచ్చారని అన్నారు. బడ్జెట్‌లో 10% విద్యారంగానికి కేటాయించాలని రాష్ట్ర విభజన సందర్భంగా హామీ ఇచ్చిన ఉన్నత విద్యా సంస్థలకు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు.




అనంతరం జిల్లా అధ్యక్షులు పి.జయకర్ మాట్లాడుతూ నికరంగా నిజాయితీగా ఆదాయపు పన్ను చెల్లించేది ఉద్యోగ వర్గాలే అని అలాంటి వారికి గత నాలుగేళ్ళుగా ఎలాంటి రాయితీలు లేకుండా చేశారని అన్నారు. పన్ను మినహాయింపు కనీసం 5 లక్షలకు పెంచాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.కనకదుర్గ, జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి, జిల్లా కోశాధికారి జి.వి.సూరప రాజు, జిల్లా కార్యదర్శులు ఆర్.రవికుమార్, కె.శ్రీదేవి, బి.సుభాషిణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.నరసింహారావు, ఏలూరు, పెదపాడు, పెదవేగి, దెందులూరు, ఏలూరు పట్టణ శాఖ కార్యకర్తలు పాల్గొన్నారు.

### స్టడీసర్కిల్ వర్క్‌షాప్



మార్చి 4న పశ్చిమగోదావరి జిల్లా స్టడీసర్కిల్ వర్క్‌షాప్ ఏలూరులోని జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పి.జయకర్ అధ్యక్షతన జరిగింది. ప్రధానవక్తగా రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ పాల్గొని అధ్యయనం యొక్క ఆవశ్యకతను వివరించారు. స్టడీసర్కిల్స్ ద్వారా నాయకత్వ స్థాయి అభివృద్ధి చెందుతుందన్నారు. జిల్లాలలో 26 కేంద్రాలలో స్టడీసర్కిల్స్ నిర్వహించాలని నిర్ణయించారు. జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి, జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్. జగన్మోహనరావు, ఎం.వి.శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### సమాంతర ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించాలి




ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల్లో సమాంతరంగా ఇంగ్లీష్ మీడియం పెట్టడానికి ఉత్తర్వులిచ్చిందని, దానిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 738 పాఠశాలల్లో సమాంతరంగా ఇంగ్లీషు మీడియం పెట్టడానికి నిర్ణయించారని, అయితే ఇప్పుడే ఇద్దరు, ముగ్గురు ఉపాధ్యాయులతో, తీవ్రమైన ఒత్తిడి పరిస్థితుల మధ్య ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారని, అందువల్ల సమాంతర ఇంగ్లీషు మీడియం పాఠశాలలకు అదనంగా ఉపాధ్యాయులను కేటాయించాలని, యుటియఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ అన్నారు.

యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ఫిబ్రవరి 10న జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తాండవకృష్ణ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్నిరద్దుచేయాలని పోరాటాలు ఉధృతం చేస్తామని చెప్పారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ఐక్యఉపాధ్యాయ పత్రిక క్యాంపెయిన్‌ను పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని అన్నారు. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ బడ్జెట్‌లో కేంద్రం ఉద్యోగుల, ఉపాధ్యాయులకు మొండిచెయ్యి చూపిందని, విద్యారంగానికి 6% నిధులు కేటాయించాల్సి ఉండగా 3.48%తో సరిపెట్టారని, కార్పొరేట్ వ్యాపారులకు రాయితీలిచ్చి, ఉపాధ్యాయులకు మాత్రం ఆదాయపన్ను స్లాబులు అలాగే ఉంచారని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.గౌస్, సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, జి.విజయసారధి, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు, ఆడిట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### ఎఫ్ఆర్‌డిఐ బిల్లు ఉపసహరించుకోవాలి




**వినుకొండ :** కేంద్ర ప్రభుత్వం ఎఫ్ఆర్‌డిఐ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని యుటియఫ్ జిల్లా కార్యదర్శి సుందరరావు కోరారు. ఫిబ్రవరి 18న వినుకొండలో "ఎఫ్ఆర్‌డిఐ బిల్లు – పర్యవసానాలు" అను అంశంపై జరిగిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇ.వెంకటరెడ్డి, బి.ప్రభాకరరావు, ఎ.నాగేశ్వరరావు, సాంబశివరావు, రామానుజరెడ్డి, రామారావు, నాగేంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

### మోడల్ స్కూల్స్‌కు ప్రజల్లో మంచి ఆదరణ




గుంటూరులోని యుటియఫ్ ఆఫీసునందు ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్ టీచర్స్ ఫెడరేషన్ 2వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మురళీమోహన్ అధ్యక్షతన ఫిబ్రవరి 25న జరిగింది.

ముఖ్య అతిథిగా విచ్చేసిన పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి.బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మోడల్ స్కూల్స్ పట్ల ప్రజల్లో మంచి ఆదరణ ఉందని, వీటిని స్వయం ప్రతిపత్తితో రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని, గౌరవాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై వుందని అన్నారు.

ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ మోడల్ స్కూల్స్ టీచర్లకు హెల్త్‌కార్డులు, పిఆర్‌సి బకాయిలు, పెన్షన్ విధానం వంటి కనీస సౌకర్యాలను కల్పించాలని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించటానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ముందుటారని అదే సందర్భంలో స్కూల్స్‌ని కాపాడుకోవాల్సిన బాధ్యతను విస్మరించరాదని సూచించారు.

మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ మోడల్ స్కూల్స్‌లో సీట్ల కోసం పోటీ ఎక్కువగా ఉందని, దీనికి ఉపాధ్యాయులు బాగా కృషి చేయడంవల్లే ఫలితాలలో రాష్ట్రంలో అన్ని మేనేజ్‌మెంట్స్ కంటే మోడల్ స్కూల్స్ ముందున్నాయని అన్నారు. కాని మోడల్ స్కూల్స్ పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు.

హాస్టల్స్ చుట్టూ ప్రహరీలు నిర్మించాలని, పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని, స్వయం ప్రతిపత్తితో మోడల్ స్కూల్స్‌ని రాష్ట్ర ప్రభుత్వమే నడపాలని, జీతాలు 010 పద్దు ద్వారా చెల్లించాలని, రెండవ ఫేజ్‌లో చేరిన పిజిటి మరియు టిజిటిల ఫిట్‌మెంట్‌లో తేడాను సరిచేయాలని, జనరల్ ట్రాన్స్‌ఫర్‌లు చేపట్టాలని, కారుణ్య నియామకాలను చేయాలని వంటి పలు తీర్మానాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది.

అనంతరం రాష్ట్ర అధ్యక్షుడుగా ఎస్.మురళీమోహన్, ప్రధాన కార్యదర్శిగా ఎన్.బాసుబాబు, కోశాధికారిగా డి.సుజాత, గౌరవాధ్యక్షులుగా జి.లక్ష్మీనారాయణ, సహాధ్యక్షులుగా పి.హైమావతి, పి.చంద్రశేఖర్, కార్యదర్శులుగా బి.సోమయ్య, ఎన్.నెల్సన్ కిషోర్, బి.విద్యాసాగర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ నూతన కమిటీ చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

## యుటియఫ్ కార్యాలయాలు ఉద్యమ కేంద్రాలుగా పనిచేయాలి



**కొల్లూరు :** యుటియఫ్ కార్యాలయాలు ఉపాధ్యాయ, ప్రజా ఉద్యమ కేంద్రాలుగా పనిచేయాలని యుటియఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. జనవరి 28న కొల్లూరు మండల కేంద్రంలో 8లక్షల వ్యయంతో ప్రజా సంఘాల కార్యాలయం పైన నిర్మించిన యుటియఫ్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మండలశాఖ అధ్యక్షుడు పరిశుద్ధ రావు అధ్యక్షత వహించారు. వెంకటేశ్వరరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ విద్యారంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు తగ్గిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ యుటియఫ్ కార్యాలయంలో స్టడీసర్కిల్స్ నిర్వహిస్తూ ఉపాధ్యాయులలో అవగాహన పెంచాలని సూచించారు. మాజీ శాసన మండలి సభ్యులు కెఎస్ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో యుటియఫ్ పెద్ద సంఘంగా ఉండటం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదన్నారు. మండల పరిషత్ అధ్యక్షులు కె.మధు సూధనప్రసాద్ యుటియఫ్ కార్యక్రమాలను అభినందించారు.

రాష్ట్ర సహాధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భవన నిర్మాణాలకు ఉపాధ్యాయులు సహకరించడం, యుటియఫ్ పట్ల వారికున్న విశ్వాసాన్ని తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి, జెపిటిసి అప్పయ్య, డెప్యూటి డిఇఓ సుబ్బారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి నేతాజి, రాష్ట్ర ప్రచురణల కమిటీ ఛైర్మన్ ఎన్.తాండవకృష్ణ, ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు, మాజీ ఎంపిపి ఎ.కృషానందం, జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు, విద్యావికాస వేదిక రాష్ట్ర నాయకులు జి.ప్రభుదాసు, జిల్లా కోశాధికారి పి.ప్రేమ్ కుమార్, జిల్లా కార్యదర్శులు జి.శాంతారావు, సుందరరావు, షకీలా బేగం, ఆడిట్ కమిటీ సభ్యులు కె.వి.కేదారనాథ్, మండలశాఖ ప్రధాన కార్యదర్శి ఎన్.వి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

## స్టడీసర్కిల్ నిర్వహణపై వర్క్‌షాపు

నెల్లూరు యుటియఫ్ కార్యాలయంనందు ఫిబ్రవరి 4న స్టడీసర్కిల్ పై వర్క్‌షాపు జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకొని తగిన విధంగా ఉద్యమాలు చేపట్టకపోతే మన వ్యవస్థను కాపాడుకోలేమని, మన హక్కులు కాపాడుకోడానికి, వ్యవస్థను నిలబెట్టుకోవడానికి సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల్లో సామాజిక చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అధ్యయన కేంద్రాలు విస్తృతంగా నిర్వహించాలని, స్టడీసర్కిల్స్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు.



జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో 14 కేంద్రాల్లో స్టడీసర్కిళ్ళు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. ఐక్యఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు సిహెచ్.శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రం సూచించిన అంశాలతో పాటు మరికొన్ని స్థానిక అంశాలపై స్టడీసర్కిల్ నిర్వహించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు, సహాధ్యక్షులు జిజె రాజశేఖర్, జిల్లా కార్యదర్శులు ఎం.కుమారస్వామి, ఎస్.కె.మస్తాన్, సీనియర్ నాయకులు జివి భాస్కర్, బోధకులు నిర్వాహకులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

## ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించొద్దు



ఉపాధ్యాయులకు ఎలాంటి బోధనేతర పనులు అప్పగించరాదని కోరుతూ మార్చి 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో, 22న జిల్లా కేంద్రాలలో ర్యాలీలు, ధర్నాలు నిర్వహిస్తున్నామని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా పేర్కొన్నారు. మార్చి 4న యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీరాజా మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేయకుండా పాఠశాలల్లో మరుగుదొడ్లను ఉదయం, సాయంత్రం ఫోటోలు తీసి అప్‌లోడ్ చేయడం, కిచెన్ గార్డెన్లు పెంచడం, ఫార్మేటివ్, సమ్మేటివ్ మార్కులు ఆన్‌లైన్ చేయడం, అమ్మకు వందనం తదితరాలతో విలువైన బోధన సమయం హరించుకుపోతోందన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ప్రభుత్వం ఇలాంటివి చేయగలదా అని ప్రశ్నించారు.

ప్రభుత్వ పాఠశాలల పనితీరును దెబ్బతీసే విధంగా బోధనేతర పనులు ఉన్నాయన్నారు. నాసిరకమైన బయోమెట్రిక్ యంత్రాల వల్ల, ఐరిష్‌ల వల్ల బోధనా సమయం వృధా అవుతోందన్నారు. పరీక్ష విధానం చాలా గందరగోళంగా ఉందనీ సిసిఈ విధానమే

లోపభూయిష్టంగా ఉందనీ దానిని రద్దు చేయాలని తెలిపారు. ఎమ్మార్సీలకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు బోధనేతర సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మహేష్‌బాబు, మస్తానయ్య, రమణ, శ్రీనివాసులు, సహాధ్యక్షుడు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

**విద్యారంగ పరిక్షణకు ఉద్యమాలే శరణ్యం**



**డోన్ :** ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఉద్యమాలే శరణ్యమని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 18న మండలశాఖ అధ్యక్షులు కె.లక్ష్మయ్య అధ్యక్షతన డివిజన్ స్థాయి విద్యా చైతన్య సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు సాబ్జీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నీతిఅయోగ్ నివేదికను బూచిగా చూపుతూ ప్రభుత్వ విద్య నాసిరకంగా ఉందని, ప్రభుత్వమే ప్రభుత్వ విద్యారంగాన్ని చులకన చేస్తోందన్నారు. ప్రైవేటు విద్యను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్యారంగంలో విద్యేతర కార్యక్రమాలైన అమ్మకు వందనం, సూర్య నమస్కారాలు, ర్యాలీలు తదితర కార్యక్రమాలతో విద్యార్థుల విలువైన సమయాన్ని దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. రేషనలైజేషన్ పేరుతో వేల పాఠశాలలు మూసివేతకు గురయ్యాయయని వాపోయారు. పురపాలక పాఠశాలలను నారాయణ విద్యా సంస్థలకు ఫౌండేషన్ కోర్సుల పేరుతో అప్పగించే ప్రయత్నం తగదన్నారు. ఆదర్శ ప్రాథమిక పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెడుతున్నా సరిపడా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడం లేదని మండిపడ్డారు.

పూర్వపు రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎన్.నరసింహుడు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులు ప్రభుత్వ విద్యారంగాన్ని కబళించేందుకు యత్నిస్తున్నాయని, దాన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఉపా ధ్యాయులు హక్కులు కోరడమే కాదు బాధ్యతతో పనిచేయాలని కోరారు.

కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎ.ప్రభాకర్, విశ్రాంత ఎంఇఓ కె.సంగీతరావు, ప్రధానోపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు జె.రామ చంద్రుడు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎల్లప్ప, జె. సుధాకర్, జిల్లా నాయకులు బి.మాణిక్యంశెట్టి, జయరాజ్, శంకర్ రెడ్డి, హేమంత్, లతీఫ్, సుబ్బారెడ్డి, డోన్, ప్యాపిలి, కృష్ణగిరి మండలాల నాయకులు ఎన్ఎస్ బాబు, శేషారెడ్డి, బి.వై.సుబ్బ రాయుడు, నరసింహారెడ్డి, రఘునాయక్, రామకృష్ణారెడ్డి, డి.రమేష్, ఖలీల్, లక్ష్మీకాంతరెడ్డి పాల్గొన్నారు. సదస్సుకు ముందు భారీ ర్యాలీ నిర్వహించారు.

**ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యమవుతోంది**



**ఆదోని పట్టణం :** మారుతున్న సరళీకృత ఆర్థిక విధానాల్లో భాగంగా ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యమయిపోతోందని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జీ ఫిబ్రవరి 19న ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచీకరణ "ప్రభావాలు–ఉపాధ్యాయుల కర్తవ్యాలు" అనే అంశంపై యుటియఫ్ ఆధ్వర్యంలో విద్యా సదస్సు జరిగింది. జిల్లా నాయకులు రామశేషయ్య అధ్యక్షతన జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్పొరేట్ శక్తులు విద్యారంగంలో చొరబడటమే ఇందుకు కారణమని తెలిపారు. ఈ విధానాలను తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉంద న్నారు. ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న సెల్ఫ్‌ఫైనాన్స్‌డ్ పాఠశాలల ఏర్పాటును తిప్పికొట్టకపోతే ప్రభుత్వ పాఠశాలల మనుగడ కష్టతర మవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వైపు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు లేవంటూనే మరోవైపు బోధనేతర పనులు అప్పజెప్ప టంలో అంతర్యమేమిటో తెలుసుకోవాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి కె. సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపించే నాటికి సిపిఎస్ రద్దుకు ప్రతి ఒక్కరు సన్నద్ధం కావాలన్నారు. బడ్జెట్‌లో విద్యా రంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరకొర నిధులతో సరిపుచ్చు తున్నారని ఆరోపించారు.

అనంతరం కోసిగి, ఎమ్మిగనూరు, మంత్రాలయంలో పర్యటించిన సాబ్జీ ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించారు. ఆయనతోపాటు జిల్లా అధ్యక్షులు ఎల్లప్ప, ప్రధానకార్యదర్శి జె.సుధాకర్, సహాధ్యక్షులు నాగమణి, రామకృష్ణారెడ్డి, సుభానందరావు విజయకుమార్, దావీదు, దేవ సహాయం, మాదన్న, నాగరాజు, అల్లాబకాష్, రాఘవేంద్ర, భాస్కర్, హనుమంతు, శాంతిరాజా, సురేష్, రాజు,రవి, సంపత్, నగేష్, లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఈ–హాజరులో ఏపిటెల్ లోపాలు సవరించాలి**



**ఎమ్మిగనూర్ :** రాష్ట్రంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఈ–హాజరు సెలవు నమోదుకు ఉపయోగిస్తున్న ఏపిటెల్ లోపాలు సవరించాలని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జె.ఎల్లప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్చి 3న ఎమ్మిగనూర్‌లో యుటియఫ్ మండల ప్రధానకార్యదర్శి నల్లారెడ్డి అధ్యక్షతన ముఖ్య

కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎల్లప్ప మాట్లాడుతూ ఉపాధ్యాయులు సెలవు పెట్టాలంటే ఏపిటెల్ యాప్ ద్వారా సబ్‌మిట్ చేయాలని, అలా చేయకుండా పాఠశాలకు సెలవు పెడితే ఈ-హాజరు వేయలేదని మెసేజ్‌లు వస్తున్నాయని, ఈ మెసేజ్‌లు సెలవు దినాల్లో కూడా వచ్చేవన్నారు. అర్థరోజు సెలవు పెట్టాలంటే యాప్‌లో అవకాశం లేదన్నారు. ఉపాధ్యాయులు సర్వీస్ రిజిష్టర్లు ఎంఇఓల వద్ద ఉంటాయని, ఏపిటెల్‌లో సెలవుల బాధ్యత ఎంఇఓలకు ఇవ్వాలని కోరారు. యాప్‌లో పూర్తి స్థాయిలో అప్‌లోడ్ చేసిన తరువాతే అమలు చేయాలన్నారు. అప్ పే సెలవులను ఎంఇఓ, హెచ్‌ఎంలు అప్‌డేట్ చేయాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా సహాధ్యక్షురాలు ఎం.నాగమణి మాట్లాడుతూ మార్చి 8న అన్ని మండల కేంద్రాల్లో మహిళా దినోత్సవం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ బి.రాఘవేంద్ర, వివిధ మండలాల బాధ్యులు లక్ష్మన్న, సుధాకర్, పాపయ్య, కౌలన్న, భాస్కర్, మల్లికార్జున, హనీఫ్, నాగేశ్వరరావు, రాజు, భాగ్యరాజు, రాజు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

### విభజన చట్టంలోని హామీలు అమలు చేయాలి



కేంద్ర ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని హామీల అమలుకు కావలసిన నిధులు కేటాయించడంలో విఫలమయిందని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌కె సాబ్జీ అన్నారు. అనంతపురంలో ఫిబ్రవరి 18న జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఎం.సుధాకర్ అధ్యక్షతన వహించారు. సాబ్జీ మాట్లాడుతూ అనంతపురంలో నెలకొల్పాల్సిన కేంద్రీయ విశ్వ విద్యాలయం ప్రస్తావనే లేదన్నారు. జాతీయ విద్యా సంస్థల ఏర్పాటుకు కావలసిన నిధులలో 5 శాతంకూడా విడుదల చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిఆర్‌సి బకాయిలు విడుదలచేయాలని, 11వ పిఆర్‌సి నియమించాలని, పెండింగ్‌లోఉన్న డిఏలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ 398 వేతన స్పెషల్ టీచర్ల సర్వీసుకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, ఎయిడెడ్ పాఠశాలల్లోని ఖాళీలను భర్తీ చేయాలన్నారు. జిల్లా గౌరవాధ్యక్షులు నాగేంద్రబాబు, ప్రధానకార్యదర్శి రమణయ్యలు మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. ఈ సమావేశంలో జయచంద్రారెడ్డి, కోటేశ్వరప్ప, ఈశ్వరయ్య, అనిల్‌కుమార్, రామప్ప చౌదరి, సాయినాథ్‌బాబు, దేవేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ సన్మాన సభ



ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జయప్రభ పదవీ విరమణ సన్మాన సభ ఫిబ్రవరి 28న తణుకులో జరిగింది. ఈ సన్మాన సభకు రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ, జిల్లా అధ్యక్షులు పి. జయకర్, రాష్ట్ర ప్రచురణల కమిటీ మెంబర్ టి.జె.జయ కుమార్, తణుకు రూరల్ యూనిట్ బి.రవిప్రసాద్, తణుకు మహిళా కార్యదర్శి నిర్మల, ఆర్.కర్నేలు, సలీమ్, కోటేశ్వర రావు, స్వాతి, ఎ.కళ్యాణి, ఎస్.ఎల్లేశ్వరి అనేక మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురా లుగా విద్యార్థిని విద్యార్థులు ఎదుగుదలకు తీవ్రమైన కృషి చేయుటయేగాక ఉద్యమ నేతగా ఉపాధ్యాయులను చక్కటి ఉద్యమ మార్గంలో నడిపినారని కొనియాడారు. అంతేగాక రాష్ట్ర కమిటీ తరపున ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ ఎప్పుడు వారి సేవలను సంఘ అభివృద్ధికి ఇవ్వాలని పేర్కొన్నారు.

### యుటియఫ్ ఆధ్వర్యంలో మోడల్ పరీక్ష



**గోకవరం :** యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండల శాఖ ఆధ్వర్యంలో అకడమిక్ సెల్ కన్వీనర్ సాయిబాబూ, నవోదయ మరియు 10వ తరగతి మోడల్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన తహశీల్దార్, ఎంపిడిఓ, ఎంఇఓ, హెచ్‌ఎం ఎమ్.చిన్నమ్మరాజుదొర, సుంకర వెంకట రమణలు యుటియఫ్ కృషిని అభినందించారు. వై.పాలేశ్వరశర్మ సౌజన్యంతో పరీక్షలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు వి.వి.రమణ, అధ్యక్షులు ఎస్. అనిల్‌కుమార్, ప్రధానకార్యదర్శి ఎ.గాంధీ, సహాధ్యక్షులు ఎస్.కుమార్, ఆడిట్ కమిటీ సభ్యులు ఆర్.హరనాథ్, జి.ఏ.కేశవాచార్యులు, తానీషా, ఎమ్.ప్రేమ్‌కుమార్, కె.పావని, ఎం.విజయలక్ష్మి, కె.సీతామహాలక్ష్మి, జి.స్వర్ణలత, దివ్య, కె.నాగభూషణం, సుబ్రహ్మణ్యం, కె.శ్రీనివాస్, బి. అప్పారావు, డి.గందాధరరావు, ఎన్.వెంకటేశ్వరరావు, బి.రాంబాబు, కె.కృష్ణార్జునుడు, జి.రాంబాబు, ఎమ్.పోశయ్య, వి.సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సదస్సులు

**శ్రీకాకుళం జిల్లా**

### మహిళా విభాగం నూతన కమిటీ ఎన్నిక

యుటియఫ్ మహిళా విభాగం నూతన కమిటీని రాష్ట్ర కార్యదర్శి ఎం.వాగ్దేవి ఆధ్వర్యాన ఎన్నికచేశారు. జిల్లా కన్వీనర్‌గా బి.ధనలక్ష్మి, కో-కన్వీనర్‌లుగా మణిమాల, వసుంధర, సభ్యులుగా రామలక్ష్మి, రమణికుమారి, దమయంతి, బి.విజయకుమారి, రమాదేవి, మాలతి, సుబ్బలక్ష్మి, రాజకుమారి, జ్యోతి, కె.రమణమ్మ, నల్ల పద్మ, ప్రశాంతి, సుమలత, రమణమ్మ, ఎం.లక్ష్మీదేవి, ప్రత్యూష, ఆర్.ఇందిర, ఎన్.ప్రభావతి, వసుధారాణి, ఎం.లక్ష్మి, వి.ఉషారాణి ఎన్నికయ్యారు.

**విశాఖపట్నం జిల్లా**

### పోరాటాలతోనే వివక్ష, వృత్తిపరమైన సమస్యలను ఎదుర్కోగలం



యుటిఎఫ్ విశాఖపట్నం జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 18న మహిళా ఉపాధ్యాయుల సదస్సు యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగింది. సదస్సుకు ఎస్.ఎస్.నాగమణి అధ్యక్షత వహించారు.

యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు కె.విజయగౌరి మాట్లాడుతూ మహిళల పట్ల వివక్షతకు, వృత్తిపరమైన సమస్యలను పోరాటాల ద్వారానే ఎదుర్కొనగలమన్నారు. సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళల పట్ల వివక్షను సహించేదిలేదని హెచ్చరించారు.

వర్కింగ్ వుమెన్ ఆర్గనేజేషన్ రాష్ట్ర నాయకురాలు పి.మణి మాట్లాడుతూ వేధింపులపై ఫిర్యాదు చేసే చైతన్యం మహిళల్లో తీసుకురావల్సిన ఆవశ్యకతను వివరించారు. మహిళల హక్కులను కాలరాసే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలున్నా యన్నారు. మహిళలపై ఇటీవల కాలంలో దాడులు పెరిగిపోయా యన్నారు. మహిళలంతా సంఘటితమవ్వాలని పిలుపునిచ్చారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము మాట్లాడుతూ విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి మహిళలంతా సమైక్యంగా కదిలిరావాలని పిలుపునిచ్చారు. వేల సంఖ్యలో ఉన్న మహిళలు ఉద్యమాలలోకి రావాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ మహిళల సమస్యల పరిష్కారంలో ముందుంటుందని భరోసా ఇచ్చారు.

ఐద్వా సోషల్ మీడియా ఇన్‌ఛార్జి కె.సుజాత మాట్లాడుతూ మహిళా ఉద్యమంలో సోషల్ మీడియా ప్రాధాన్యతను వివరించారు. యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు ఎస్.పద్మ, జిల్లా కార్యదర్శి ఎ విజయకుమారి మాట్లాడుతూ జిల్లా మహిళా ఉపాధ్యాయులకు యుటిఎఫ్ మహిళా విభాగం ఐక్య వేదికగా ఉంటుందన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.కె.జాజులు, వై.ఎ.ఆర్.కె.ప్రసాద్ మాట్లాడు తూ మహిళా ఉపాధ్యాయ ఉద్యమాలకు బాసటగా ఉంటామని చెప్పారు. అనంతరం జిల్లా మహిళా విభాగాన్ని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా జి.ఉషారాణి, కో-కన్వీనర్‌లుగా వి.శ్రీలక్ష్మి, సిహెచ్.పుష్ప లతలతో పాటు వివిధ మండలాలను సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సదస్సులో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు టిఎస్‌విఎల్ఎస్ అలివేలు, సహాధ్యక్షుడు ఎస్.నాగరాజు, కోశాధికారి టి.అప్పారావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎస్‌కె.స్వామి, విద్యా వికాస వేదిక కన్వీనర్ టి.ఆర్.అంబేద్కర్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకురాలు రాధారాణి, జిల్లా గౌరవాధ్యక్షుడు రామకొండారావు, జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన మహిళా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

**నక్కపల్లిలో :**



మండల మహిళా టీచర్ల సదస్సు నక్కపల్లిలో ఫిబ్రవరి 16న జరిగింది. సమావేశానికి మండలశాఖ సహాధ్యక్షులు ఎ.కోటేశ్వరి అధ్యక్షత వహించారు. మహిళా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రానికి, పాఠశాల విద్య పటిష్టతకు మహిళా ఉపాధ్యాయులు కృషి చేయాలని సమావేశంలో ప్రసంగించిన వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం మహిళా విభాగాన్ని ఎన్నుకున్నారు. కన్వీనర్గఆ వి.అరుణకుమారి, కో-కన్వీనర్‌గా వి.ఈశ్వరి, సభ్యులుగా బి. లలితా రాణి, వై.ఉమాదేవి, బి.నాగమణి, ఎస్.సౌజన్య, జి.పద్మ, ఫ్లోరెన్స్, ఎన్.రోజాలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మండలశాఖ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు పి.వెంకటరావు, కె.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

### మహిళా ఉపాధ్యాయుల సదస్సులు నిర్వహించండి



మార్చి 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో మహిళా ఉపాధ్యాయుల సదస్సు నిర్వహించాలని యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ

కార్యవర్గ సమావేశం పిలుపునిచ్చింది. జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశం పలు నిర్ణయాలను, తీర్మానాలను చేసింది. భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశించుకుంది.

కార్యవర్గ సమావేశానికి హాజరైన ఉద్యమ సీనియర్ నాయకులు మరియు కుటుంబ సంక్షేమ జిల్లా గౌరవాధ్యక్షులు జి.చిట్టిబాబు మాట్లాడుతూ అమలాపురం ఎంప్లాయిస్ హోమ్ నిర్మాణాన్ని సకాలంలో పూర్తిచేసి మార్చి 25వ తేదీన ప్రారంభోత్సవం జరుపుకోవడానికి కోనసీమ శాఖల బాధ్యులు కృషి చేయాలని కోరారు. కుటుంబ సంక్షేమ పథకం రెన్యువల్స్ వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు.

యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కారానికి, న్యాయపరమైన అడ్డంకులు తొలగించేదానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ మాట్లాడుతూ ఐక్య ఉపాధ్యాయ పత్రిక ప్రత్యేక క్యాంపెయిన్ చేయాలని, బాధ్యులు పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాలని కోరారు. యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు మాట్లాడుతూ స్టడీసర్కిల్స్ నిర్వహణ ద్వారా కార్యకర్తలను తయారు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు, కోశాధికారి పెంకే వెంకటేశ్వరరావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.వి.ప్రసాద్‌బాబు, పి.సురేంద్రకుమార్, ఐ.ప్రసాదరావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు టి.వి.జి.జి.ఆర్.ఆర్.చక్రవర్తి, మహిళా సబ్ కమిటీ కన్వీనర్ యం.విజయగౌరి, యం.శివాజీ, జోగా అప్పారావు, కె.వి.ప్రసాద్‌బాబు నివేదికలను ప్రవేశపెట్టారు. తొలుత ఉద్యమ పతాక గేయ రచయిత కడలి గంగిశెట్టి కత్తుల ఆనందరావు నివాళులర్పించారు. పలు కర్తవ్యాలను తీసుకున్నది. కార్యవర్గ సమావేశంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ యస్.జ్యోతిబసు, యం.ఆర్.సి.మోహన్, ఎ.షరీఫ్, టిజి వాషింగ్టన్, కె.సురేష్‌కుమార్, యస్.సరోజినీదేవి, యు.వి.సత్యనారాయణ, యస్.నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.అరుణకుమారి, జె.సత్యనారాయణ, వి.వి.నరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మహిళా ఉపాధ్యాయులను చైతన్యవంతం చేయాలి

మహిళా ఉపాధ్యాయులను చైతన్యవంతం చేయడానికే ప్రతి సంవత్సరం జిల్లాలో జనవరి నెలలో సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని, మార్చి నెలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సదస్సులు నిర్వహిస్తున్నట్లు యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు మరియు మహిళా సబ్‌కమిటీ కన్వీనర్ యం.విజయగౌరి అన్నారు. ఫిబ్రవరి 18వ తేదీన జరిగిన మహిళా సబ్‌కమిటీ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్.అరుణకుమారి, జిల్లా కార్యదర్శి యస్.సరోజినీదేవి, మహిళా సబ్ కమిటీ సభ్యులు కె.ఎన్.బి.లక్ష్మి, బి.నాగమణి, బి.చిట్టితల్లి, మంగారాణి, డి.అన్నపూర్ణ, పిఆర్ఎల్‌కె కుమారి, యస్.విజయసుబ్బలక్ష్మి, సిహెచ్‌యస్‌విజి నాగమణి, కె.ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయాలి



**తాడేపల్లిగూడెం :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వరంగాన్ని బలోపేతం చేయాలని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి అన్నారు. తాడేపల్లిగూడెంలో యుటియఫ్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా టీచర్స్ వర్కుషాపు నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి, జిల్లా మహిళా కన్వీనర్ వి.కనకదుర్గ అధ్యక్షత వహించారు. విజయగౌరి మాట్లాడుతూ పాఠశాలలో విద్యారంగంలో ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, రన్నింగ్ వాటర్, మరుగుదొడ్లు నిర్వహణకు శాశ్వత సిబ్బంది నియామకం తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శానిటరీ నాప్‌కిన్స్‌ను అన్ని ఉన్నత పాఠశాలల్లో ఆడ పిల్లలకు ఉచితంగా సరఫరా చేయాలన్నారు. సినీ దర్శకుడు రాంగోపాల్‌వర్మను అరెస్టుచేసి కేసు నమోదు చేయాలని, పాఠశాలలో విద్యారంగంలో పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానం, సెల్ఫ్ ఫైనాన్స్ యాక్ట్‌ను, డిటెన్షన్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లా మహిళా కన్వీనర్ వి.కనకదుర్గ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి మహిళా టీచర్లు ఉద్యమాల్లో పాల్గొనాలన్నారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి, రాష్ట్ర పూర్వపు కార్యదర్శి ఎస్.జయప్రభ మాట్లాడుతూ మహిళా టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఈ సదస్సులో జిల్లా కార్యదర్శులు బి.సుభాషిణి, సిహెచ్.శిరీష, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.శ్రీదేవి, 150మంది ఉపాధ్యాయినులు పాల్గొన్నారు. జిల్లా మహిళా విభాగాన్ని ఎన్నుకున్నారు.

## కృష్ణా జిల్లా

### అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయండి



ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో మార్చి 4న మహిళా ఉపాధాయుల చైతన్య సదస్సు –వర్క్‌షాపు రాష్ట్రకార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.లీల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భముగా జరిగిన సభకు యుటిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ముఖ్య అతిధిగా హాజరై నేడు మహిళా ఉపాధ్యాయులు ఎదుర్కొనుచున్న సమస్యలను గురించి వివరిస్తూ, వాటి పరిష్కారానికై సంఘ పరంగా చేపట్టే ఉద్యమ కార్యక్రమాలలో మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని పిలుపు

నిచ్చారు. ఉపాధ్యాయినులు చైతన్యవంతులై సామాజిక, వృత్తిపరమైన చైతన్యంతో భావి తరాలను తీర్చిదిద్దాలని, నేటి విద్యారంగంలో అనేకరకమైన బోధనేతర పనులతో సతమత మవుతున్నారని, మహిళల సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాడవలసి యున్నదని, పాఠశాలవిద్యారంగాన్ని పరిరక్షించుకోవడం కోసం ఉద్యమ భాగస్వాములు కావాలిన పిలుపునిచ్చారు. అన్నియుటిఎఫ్ మండల,పట్టణ, నగర శాఖలు మార్చి 8 నుంచి 11 వతేదీ వరకూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు మాట్లాడుతూ మహిళలు తమలోని న్యూనతా భావాల్ని తొలగించు కొని సంఘ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని సమస్యల సాధనలో పోరాటపంథాలో కొనసాగాలని అన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి కె.ఎ.ఉమామహేశ్వరరావు ప్రసంగిస్తూ మహిళా ఉపాధ్యాయులు ఎదుర్కొనే వివక్షతను సమర్ధవంతంగా ఎదుర్కొనాలంటే సంఘ చైతన్యం, సమాజచైతన్యం పెంపొందించు కోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ కృష్ణాజిల్లా అధ్యక్షులు ఎస్.పి. మనోహర్, జిల్లా సహాధ్యక్షులు జె.లెనిన్ బాబు,జిల్లా సహాధ్యక్షురాలు కె.భగీరధి, జిల్లాకార్యదర్శులు జి.శాంతకుమారి, రాష్ట్రకౌన్సిలర్స్ జె.ఝాన్సీ, సిహెచ్ వరలక్ష్మీ వివిధ మండలాల నుంచి 100మందికి పైగా మహిళా ఉపాధ్యాయులు హజరైనారు.

### మహిళా కమిటీలను బలోపేతం చేయాలి

**విస్సన్నపేట:** మండల, జిల్లా స్థాయిల్లో మహిళా కమిటీలను బలోపేతం చేసినప్పుడే యుటియఫ్ మరింత బలపడుతుందని యుటియఫ్ జిల్లా కార్యదర్శి డి.శ్రీనివాసరెడ్డి అన్నారు. ఫిబ్రవరి 27న విస్సన్నపేటలో ప్రాంతీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమాల్లో మహిళల భాగస్వామ్యం పెంచాల్సిన అవసరం గురించి తెలిపారు. పత్రికల సంఖ్యను ప్రత్యేక క్యాంపెయిన్ ద్వారా పెంచాలని కోరారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలను విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డి.లక్ష్మీపతి, బి.సిహెచ్. వి. సూర్యనారాయణ, వి.కిషోర్, జి.నాగేశ్వరరావు, సత్యనారాయణ రెడ్డి, జె.చంటి, పి.వీరకోటి, బొల్లారెడ్డి సత్యనారాయణ రెడ్డి, బి.ప్రసాద్, ఏ.శ్రీనివాసరావు, ఎం.తిరుపతిరావు, ఎ.భిక్షాలు, ఇ. నాగేశ్వరరావు, సిహెచ్.లక్ష్మయ్య, ఆర్.శ్రీనివాసరావు, రాజా తదితరలు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### మహిళా ఉపాధ్యాయులు ఉద్యమాలలో భాగస్వాములు కావాలి

ఉపాధ్యాయులలో సగంభాగం ఉన్న మహిళా ఉపాధ్యాయులు ఉద్యమంలో భాగస్వాములు కావడం ద్వారానే సమస్యలు పరిష్కార మవుతాయని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి అన్నారు. గుంటూరు యుటియఫ్ కార్యాలయంలో ఫిబ్రవరి 11న జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో జరిగిన మహిళా వర్క్‌షాపులో ఆమె పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి జిల్లా సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చిత్తూరు జిల్లా సహాధ్యక్షులు డి.నిర్మల మాట్లాడుతూ వ్యక్తి చైతన్యాన్ని సంఘ చైతన్యంగా మలుచుకోవడం ద్వారా సమాజాభివృద్ధి జరుగుతుం దన్నారు. దీనిలో మహిళా ఉపాధ్యాయులు ముందువరుసలో ఉండాలని పిలుపునిచ్చారు.




జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ మతతత్వ ధోరణలు మహిళాభివృద్ధికి ఆటంకంగా మారాయన్నారు. జిల్లా కార్యదర్శి ఎ.నాగకుసుమకుమారి, సీనియర్ నాయకురాలు టి.వినోద, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.పుష్పావతి, జిల్లాకార్యదర్శి షకీలాబేగం వర్క్‌షాపు ప్రాధాన్యత గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీతులసి, గుంటూరు నగర సహాధ్యక్షులు నిర్మల, చిలకలూరిపేట నగర ప్రధాన కార్యదర్శి అరుణ, జిల్లా కోశాధికారి ప్రేమ్‌కుమార్, జిల్లాకార్యదర్శి జగదీష్ 60మంది మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం కన్వీనర్‌గా బి.ఆదిలక్ష్మి, కో-కన్వీనర్లుగా నాగకుసుమకుమారి, షకీలాబేగంలతో జిల్లా ఉమెన్ ఫోరం ఏర్పాటు చేయడమైనది.

## నెల్లూరు జిల్లా

### సమాజాన్ని మార్చే బాధ్యత మహిళా ఉపాధ్యాయులు తీసుకోవాలి



యుటియఫ్ శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాశాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 18న నెల్లూరులో రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి అధ్యక్షతన "మహిళా టీచర్ల సదస్సు" నిర్వహించబడింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఐద్వా) రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి, యుటియఫ్ రాష్ట్ర స్థాయి సీనియర్ మరియు జెఏసి సెక్రటరీ జనరల్ సెక్రటరీ ఐ. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. డి.రమాదేవి మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులు కేవలం తరగతి గదిలో విద్యా బోధనతోనే సరిపెట్టు కోకుండా సమాజాన్ని మార్చే బాధ్యత తమపై ఉన్నదని విషయాన్ని గుర్తించాలన్నారు. తాము పనిచేస్తున్న గ్రామాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని 'మార్చి 8న' ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో పాలకవర్గాలు మహిళా దినోత్సవాన్ని ఒక ఆర్భాటంగా మార్చేసి మహిళా సాధికారత పేరుతో పండుగలు నిర్వహించడం వట్టి బూటకమని అన్నారు.

ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అభ్యుదయానికి పెద్దపీట వేసే యుటియఫ్ మహిళలను ఉద్యమబాటలో నడిపించడంలో ముందుందనీ సంఘ ఆశయాలకనుగుణంగా మహిళలందరూ నడు చుకుంటూ హక్కులపై పోరాడాలని చెప్పారు. జిల్లా ప్రధానకార్యదర్శి

ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ ఆధునిక మహిళా ఉద్యమ కారిణులెందరో జిల్లాలో ఉన్నారన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.వి. సుబ్బారావు, సహాధ్యక్షులు వి.రమాదేవి మరియు ఎ.విజయకుమారి, బి.హరిత, సుభాషిణి, యం.వాణి మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా

### మహిళలు నాయకత్వ స్థానంలోకి రావాలి



యుటియఫ్ చిత్తూరు జిల్లా మహిళా విభాగం సమావేశం మార్చి 4న తిరుపతి యుటియఫ్ భవన్‌నందు దేవరాల నిర్మల అధ్యక్షన జరిగింది. రాష్ట్ర కార్యదర్శులు బి.శ్రీదేవి, గుణశేఖరరెడ్డి మాట్లాడుతూ సమాజంలో సగభాగం వున్న మహిళలు ఉపాధ్యాయ రంగంలో సగభాగంగా వున్నారు. వీరు నాయకత్వస్థానంలోకి రావాలని మహిళలు, మహిళా ఉపాధ్యాయినిలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని, హైస్కూల్స్‌లోని విద్యార్థినీలకు నాప్‌కిన్స్ సరఫరా చేయాలని, యూనిఫాం నాసిరకంగా వుండటమేకాక విద్యార్థులకు సరిపోలేదని, వీటిపై కలెక్టర్, అధికారులు జోక్యం చేసుకొని విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కస్తూర్బ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులనీలకు మాతృత్వ సెలవు ఇవ్వాలని, మహిళా ఉద్యోగులకు చైల్డ్‌కేర్ లీవ్ 2 సం॥లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జిల్లా అధ్యక్షులు కె.ముత్యాలరెడ్డి, వరలక్ష్మి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర పనులు పెట్టరాదని, మధ్యాహ్నభోజనం ఇస్కాన్‌కు ఇవ్వడం వలన పౌష్టికాహారం అందడం లేదని, మరుగుదొడ్ల క్లీనర్స్‌కు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో పి.ఉదయలక్ష్మి, ఏ.పద్మజ, జ్యోతిప్రమీల, దివ్యమణి, ధనలక్ష్మి, యువరాణి, కుమారి, గీత, జ్ఞానప్రసూన, వాసవిలత, దీపిక, జయమ్మ, ధనలక్ష్మి, పద్మశ్రీ, మైథిలి పాల్గొన్నారు.

## కడప జిల్లా

### మహిళా ఉపాధ్యాయులు అన్ని రంగాలలో ఎదుర్కోవాలి

యుటియఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో, జిల్లా మహిళా ఉపాధ్యాయుల వర్క్‌షాపు కడపలో ఫిబ్రవరి 25న జరిగింది. సమావేశానికి డి.రూతు ఆరోగ్యమేరి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అంగన్వాడీ వర్కర్స్ నాయకురాలు యన్.సుబ్బమ్మ మాట్లాడుతూ మహిళలు పాఠశాలల్లోనూ, కుటుంబంలోనూ అనేక సమస్యలు ఎదుర్కొంటూ పనిచేస్తున్నారన్నారు. వీటిని ఎదుర్కొనేందుకు మహిళా ఉపాధ్యాయులు కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరము జిల్లా మహిళా కన్వీనర్ డి.రూతు ఆరోగ్య మేరి, కో-కన్వీనర్లుగా రజని, సుమలతలతో మహిళా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అంగన్వాడీ వర్కర్స్ నాయకులు రాజకుళాయమ్మ కూడా పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం కృషితో ఉద్యోగ ఉత్తర్వులు పొందిన గిరిజన మహిళ



2014 డిఎస్‌సిలో ఎస్‌జిటిగా ఎంపికైన గూడూరుకు చెందిన ఎస్‌టి మహిళ ఎమ్.భారతికి రిజర్వేషన్ గురించి అభ్యంతరాలు రావడంతో పోస్టింగ్ నిలిపివేసి విచారణకు ఆదేశించారు. విచారణలో ఆమె నియామకం సక్రమమేనని ఋజువైనప్పటికి పోస్టింగ్ ఇవ్వ కుండా అనేక అడ్డంకులు సృష్టిస్తున్న నేపథ్యంలో ఆమె పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి.బాలసుబ్రహ్మణ్యంకు తెలియజేయడం ఆయన కృషి ఫలితంగా ఫిబ్రవరి 15న ఆమెకు జిల్లా విద్యాశాఖాధికారి నియామక పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.మస్తానయ్య, ఎన్.నవకోటేశ్వరరావు నిరుపేద గిరిజన మహిళ సమస్యను పరిష్కరించడంలో ఎమ్మెల్సీ చూపిన కృషికి ఉద్యమాభి నందనలు తెలిపారు.

### గాయపడిన విద్యార్థులకు యుటియఫ్ చేయూత



నెల్లూరు నగరపాలక సంస్థ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తండ్రితో కలిసి బైక్‌పై ప్రయాణిస్తూ ప్రమాదానికి లోనై, తండ్రి మరణించగా విద్యార్థులు తీవ్రగాయాలతో ఆసుపత్రి పాలయ్యారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎమ్.రిసి, అచ్చయ్య నేతృత్వంలో 50వేల రూపాయలు సేకరించి వైద్యఖర్చులకు అందించారు. ఎ.సి.నగరపాలక పాఠశాల ఉపాధ్యాయులు కొంత మొత్తమును సమకూర్చారు. తదుపరి మంత్రిని కలిసి విద్యార్థుల వైద్య చికిత్సకు తోడ్పాటు అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్. శ్రీహరి, జిల్లా కార్యదర్శులు ఎస్.డి.జాఫర్ మొహిద్దీన్, గౌరవాధ్యక్షులు ఎస్.కె.సనావుల్లా, ఎమ్.డి.అబ్దుల్‌గయాజ్, జె.రాజారావు, ఎ.వి.జయకుమార్, కె.శ్రీనివాసరెడ్డి, జి. మురళీధర్, ఎమ్‌డి అబ్దుల్ హక్, ఎ.మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై ప్రాతినిధ్యాలు

## శ్రీకాకుళం జిల్లా

### అక్రమ కేసులను ఎత్తివేయాలి



**కొత్తూరు :** కొత్తూరు యుటియఫ్ ప్రధానకార్యదర్శి బర్రి పురుషోత్తంపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా కార్యదర్శి చౌదరి రవీంద్ర జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు ఫిబ్రవరి 23న కలెక్టర్‌ను కలిసి మెమోరాండం అందజేశారు. వంశధార ప్రాజెక్టు నిర్వాసితుల నష్టపరిహారం చెల్లింపులో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేసినందునే పురుషోత్తంపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఈ విషయంలో విచారణ నిర్వహించి అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. సమస్య పరిష్కారానికి కలెక్టర్ హామీ ఇచ్చారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో బర్రి పురుషోత్తం కూడా ఉన్నారు.

### పన్ను మినహాయింపు పెంచాలి



**రాజాం :** కేంద్ర బడ్జెట్‌లో 10% విద్యారంగానికి కేటాయించాలని, ఉద్యోగ వర్గాలకు పన్ను మినహాయింపు కనీసం 5 లక్షలకు పెంచాలని, కార్పొరేట్ కంపెనీలు 25% పన్ను చెల్లిస్తుండగా ఉద్యోగులు 30% పన్ను చెల్లించాల్సి ఉంది. కనుక పన్ను మినహాయింపు పెంచాలని కోరుతూ యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శ్రీకాకుళం జిల్లా రాజాం మండల తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు రెడ్డి మోమనరావు, జిల్లా కార్యదర్శి పి.వాసు, రాష్ట్ర కౌన్సిలర్ చుక్కా వైకుంఠ రావు, ఏపిసిపియుఎస్ రాష్ట్ర సహాధ్యక్షులు పల్ల మురళి, ఎం.కృష్ణమూర్తి, జెరజాన నీలయ్య, బి.అప్పారావు, వై.సుధాకర్, శ్రీనివాస్, జగదీశ్వరరావు, టి.బలరాం (హెచ్ఎంఎ) తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ సమస్యలు పట్ల నిర్లక్ష్యం

**శ్రీకాకుళం అర్బన్ :** ఉపాధ్యాయ, పాఠశాలల సమస్యలను పరిష్కరించడంలో విద్యాశాఖ నామమాత్రంగానే స్పందిస్తోందని యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రెడ్డి మోహనరావు, సిహెచ్. రవీంద్ర, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిషోర్ కుమార్, జిల్లా ఆడిట్ కమిటీ సంపతిరావులు ఆరోపించారు. ఉపాధ్యాయ సమస్యలపై గత నెల 8న ఉపాధ్యాయ సంఘాల సమన్వయ కమిటీ సమావేశంలో అర్జీలు స్వీకరించిన విద్యాశాఖ అధికారులు నెల రోజులు దాటుతున్నా.... పూర్తిస్థాయిలో వాటిని పరిష్కరించలేదని విమర్శించారు. విద్యాశాఖాధికారి కార్యాలయంలో అందుబాటులో ఉండడం లేదని ప్రస్తావించారు.

ఉపవిద్యాశాఖాధికారులను తొలగించిన తర్వాత ప్రత్యామ్నాయం చూపలేకపోయారని ఆరోపించారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో కొందరు ఎంఇఓలు చైల్డ్‌కేర్ లీవుపై అభ్యంతరాలు తెలపడాన్ని జిల్లా విద్యాశాఖాధికారి దృష్టికి తీసుకెళ్ళినా ఇంతవరకు చర్యలు కనిపించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లోని సమస్యలు పరిష్కరించకపోతే ప్రత్యక్ష పోరాటానికి యుటియఫ్ సిద్ధమవుతుందని హెచ్చరించారు. తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

## విశాఖపట్నం జిల్లా

### ఉపాధ్యాయులకు నోటీసులపై యుటియఫ్ ఖండన

ఈ-హాజరులో బయోమెట్రిక్, ఎపిటెల్స్ యాప్‌లో ఆన్‌లైన్ లీవు నమోదు చేయని 477మంది ఉపాధ్యాయులకు విద్యాశాఖ షోకాజ్ నోటీసులు జారీ చేయడాన్ని యుటియఫ్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. వ్యవస్థాగత లోపాలను సరిచేయకుండా షోకాజ్ నోటీసులు జారీ చేయడం వల్ల ఉపాధ్యాయులు ఆందోళనకు గురవుతున్నారని జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.కె.జాజులు, వై.ఏ.ఆర్.కె.ప్రసాద్ పేర్కొన్నారు. ఇటీవలే యాప్‌లో మార్పులుచేసి ఉపాధ్యాయులు వారి లీవు ఖాతాలను అప్‌డేట్ చేసుకోవాలని సంక్షిప్త సందేశాలు వచ్చాయన్నారు. ఎర్న్‌డ్ లీవులు, హాఫ్ పే లీవులు, క్యాజువల్ లీవులు యాప్‌లో అప్‌డేట్ చేయాలంటే ప్రతి ఉపాధ్యాయుడూ తన సర్వీస్ రిజిష్టర్‌ను చూడాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియ పూర్తి చేసిన తరువాతే ఎపిటెల్స్‌లో లీవును ఆన్‌లైన్‌లో సమర్పించగలరని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తి అవ్వకముందే యాప్‌లో లీవును ఆన్‌లైన్‌లో సమర్పించలేదని షోకాజ్ నోటీసులు జారీ చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఏపిటెల్స్ యాప్ స్మార్ట్ ఫోన్లలో తప్ప డెస్క్‌టాప్, ల్యాప్‌టాప్, మిగిలిన వెర్షన్లలో పనిచేయడం లేదన్నారు. అన్ని రకాల డివైస్‌లలో పనిచేసేలా యాప్‌ను మార్పు చేయాలని డిమాండ్ చేశారు.

### ఏపిజిఎల్ఐ సమస్యలపై యుటియఫ్ ధర్నా నోటీసు

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఏపిజిఎల్ఐ సమస్యలపై ఆంధ్ర ప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా శాఖ ఫిబ్రవరి 21న

జాయింట్ డైరెక్టర్‌కు ధర్నా నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.కె.జాజులు, వై.ఏ.ఆర్.కె.ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఏపిజిఎల్ఐకి సంబంధించి పలు సమస్యలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఈ సమస్యలను యేడాదిక్రితం జాయింట్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లినప్పుడు, పరిష్కారంకోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పినా నేటికీ పురోగతి లేదని వివరించారు.

మిస్సింగ్ క్రెడిట్స్ విషయంలో ఉపాధ్యాయుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని, ఉపాధ్యాయులు పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని పేర్కొన్నారు. బాండ్లు ఆన్‌లైన్ డౌన్‌లోడ్ కావడం లేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాలపై తక్షణమే స్పందించి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని జాయింట్ డైరెక్టర్‌ను యుటియఫ్ బృందం కోరింది.

దీనిపై స్పందించిన జాయింట్ డైరెక్టర్ సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకుంటానన్నారు. మొత్తం సమస్యలను 30 రోజుల్లోగా పరిష్కరించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు హామీ ఇచ్చారు. యుటియఫ్ సహాధ్యక్షులు ఎస్.నాగరాజు, ఎస్.పద్మ, కోశాధికారి టి.అప్పారావు, కార్యదర్శులు ఎన్.ప్రభాకర్‌రావు, జి.చిన్నబ్బాయి. పెదగంట్యాడ ప్రధానకార్యదర్శి ఎం.రామకృష్ణ, గడ్డి నాయుడు పాల్గొన్నారు.

### బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు పెంచాలి



కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు అరకొరగా ఉన్నాయని, పెంచాలని కోరుతూ ప్రధానమంత్రికి రాసిన వినతిపత్రాన్ని యుటియఫ్ జిల్లా శాఖ ఫిబ్రవరి 8న డిఆర్‌ఓకు అందజేశారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులు విద్యాభివృద్ధికి ఏ మాత్రం అనువుగా లేవని పేర్కొన్నారు. పన్ను మినహాయింపు పరిమితిని పెంచకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ పన్ను పరిమితిని 5 లక్షలకు పెంచాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో రాష్ట్ర కార్యదర్శి డి.రాము, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.కె.జాజులు, వై.ఏ.ఆర్.కె.ప్రసాద్, సహాధ్యక్షులు ఎస్.నాగరాజు, కోశాధికారి టి.అప్పారావు, జిల్లా కార్యదర్శులు కె.రాజేంద్రకుమార్, విజయకుమారి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎస్.కె.స్వామి, విద్యా వికాస వేదిక కన్వీనర్ టి.ఆర్.అంబేద్కర్, ఎమ్.రామకృష్ణ, కె.రాంబాబు, ఎమ్.సత్యనారాయణ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలి



మున్సిపల్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలని, ప్రధానోపాధ్యాయుల సీనియార్టీ లిస్ట్ విడుదల చేయాలని, ఉపాధ్యాయుల అప్పీళ్ళన్నింటినీ పరిష్కరించాలని కోరుతూ యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి బృందం డి.వి.రాఘవులు, టి.కామేశ్వరరావు, ఎ.షరీఫ్, యం.శివాజీల ఆధ్వర్యంలో ఆర్‌డికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ ప్రతినిధి బృందంలో జె.వి.వి.సుబ్బారావు, సిబిఎస్ ఇమ్మానియేలు, బి.ఆంజనేయులు, యం.డి.ఆలీంబేగ్, గంగాధర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి నిధుల కేటాయింపు కోరుతూ వినతిపత్రాలు

కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి నిధుల కేటాయింపు పెంచాలని, ఆదాయపు పన్ను స్లాబులను మార్చు కె.గంగవరం, రావులపాలెంర జగ్గంపేట, పెదపూడి, సామర్లకోట రూరల్, పెద్దాపురం, ముమ్మిడివరం, కొత్తపేట, సామర్లకోట టౌన్, రామచంద్రపురం టౌన్, మండపేట (రూరల్ & టౌన్), అయినవిల్లి, ప్రత్తిపాడు, బిక్కవోలు, ఐ.పోలవరం, పిఠాపురం రూరల్, ఆత్రేయపురం, కడియం, కరప, కాకినాడ సిటీ, ఏటపాక శాఖలు ప్రధానమంత్రికి పంపాలని కోరుతూ తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### ఉపాధ్యాయులకు బోధనేతర పనులు వద్దు



**తణుకు :** తణుకు ఉప విద్యాశాఖాధికారికి తణుకు యుటియఫ్ మండల శాఖ ఫిబ్రవరి 25న ఉపాధ్యాయులకు బోధనేతర పనులు రద్దు చేయాలని వినతి పత్రం ఇచ్చినారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రచురణల కమిటీ సభ్యులు టి.జె.జయకుమార్ మాట్లాడుతూ ఆన్‌లైన్ అప్‌లోడింగ్ విధానములను ఉపాధ్యాయులకు ఇవ్వకూడదని రక రకముల యాప్‌లు అనగా ఎండిఎం, ఓడిఎఫ్, ఎస్ఎంసి, కిచెన్ యాప్స్, టాయిలెట్స్ యాప్‌లు మొ॥ బోధనేతర కార్యక్రమములను తొలగించాలని ఉపాధ్యాయులందరు బోధనకే పరిమితం చేయాలని ప్రాతినిధ్యం చేయడమైనది.

ఈ సందర్భంగా అధ్యక్షులు బి.రవిప్రసాద్, కె.జాన్, పి.విజయశ్రీ, రాష్ట్ర మహిళా మాజీ కార్యదర్శి ఎస్.జయప్రభ, మండల సహాధ్యక్షులు కె.మాధవి, జి.కిషోర్, వి.నిర్మల, కె.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ర్యాలీ నిర్వహించారు.

## కృష్ణా జిల్లా

### కార్పొరేషన్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



**విజయవాడ నగరపాలక** సంస్థ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేయాలని నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్‌కు యుటియఫ్ నగర కమిటీ ఫిబ్రవరి 22న ప్రాతినిధ్యం చేసింది. నోషనల్ ఇంక్రిమెంట్ల బకాయిలు, ప్రాన్ నెంబరు రాకముందు మినహాయింపు జరిగిన సిపిఎస్ సొమ్ము చెల్లింపు, వ్యక్తిగత అరియర్ బిల్లుల చెల్లింపు, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు పదోన్నతులు, చైల్డ్‌కేర్ లీవు, స్టడీ లీవు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరటం జరిగిందని, సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకొంటామని సహాయ కమీషనర్ హామీ ఇచ్చినట్లు నగర కమిటీ అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు షేక్ సైదా సాహెబ్, కె.శ్రీనివాసర రావు తెలిపారు. సహాయ కమీషనర్‌ను కలిసినవారిలో కార్యదర్శులు ఎం.లింగారెడ్డి, వి.కొండల్‌రావు, ఎ.అనంతకుమార్, కె.నాగేశ్వర రావులు వున్నారు.

## గుంటూరు జిల్లా

### పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించాలి



జిల్లాలో పదవ తరగతి విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహిస్తున్నందున పౌష్టికాహారం అందించాలని యుటియఫ్ జిల్లా శాఖ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారికి ఫిబ్రవరి 16న వినతి పత్రం అందజేసింది. గత 8 సంవత్సరాలుగా పౌష్టికాహారం జిల్లా పరిషత్ ద్వారా అందిస్తున్నారని ఈ సంవత్సరం ఇంతవరకు నిధులు విడుదల చేయలేదని, వెంటనే పౌష్టికాహారం అందించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సిఇఓను కలిసిన వారిలో రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.డి.గౌస్, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శులు పి.ఐ.పౌల్‌రాజ్, జగదీష్, కార్యకర్తలు శ్రీరామమూర్తి, సందీప్ తదితరులు ఉన్నారు.

### మున్సిపల్ ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితాలో లోపాలు సవరించాలి

మున్సిపల్ ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితాలు తయారు చేయడంలో లోపాలను సవరించాలని యుటియఫ్ జిల్లా శాఖ ఫిబ్రవరి 14 మున్సిపల్ ఆర్‌డిని కలిసి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ప్రధానంగా 2009లో ప్రమోషన్ పొంది, మార్చిలో చేరిన ఉపాధ్యాయులకంటే, 2008 డిఎస్‌సికి చెంది 2009 అక్టోబర్‌లో చేరిన వారిని సీనియార్టీ జాబితాలో ముందు పెట్టటం అసంబద్ధమని, దీని వలన ముందుగా సర్వీస్‌లో సీనియర్ ఉపాధ్యాయులు నష్టపోతున్నారని, ఈ సీనియార్టీ లిస్టులు సబ్జెక్టువారీగా తయారు చేయాలని ఆర్‌డికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. దీనిని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆర్‌డి తెలిపారు.



ఆర్‌డిని కలిసిన వారిలో మాజీ శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు, యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, జిల్లా కోశాధికారి ప్రేమ్‌కుమార్, గుంటూరు నగర అధ్యక్షులు, జిల్లా ఆడిట్ కమిటీమెంబర్ ఎన్.వి. జగదీష్‌కుమార్, నగర సీనియార్ నాయకులు, వెంకటేశ్వరరావు, బురాన్ అలి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల మెడికల్ బిల్లులు వెంటనే క్లియర్ చేయాలి

ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లా విద్యాశాఖాధికారి (డిఇఓ) కార్యాలయం నుంచి వచ్చిన మెడికల్ బిల్లులను జాప్యం లేకుండా వెంటనే క్లియర్ చేయాలని జిజిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్‌కి ఫిబ్రవరి 5న యుటియఫ్ గుంటూరు జిల్లా శాఖ ప్రాతినిధ్యం చేయడం జరిగింది. మెడికల్ బిల్లులు నెలల తరబడి జిజిహెచ్‌లో పెండింగ్‌లో ఉండడం వలన ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారు. ముందు వచ్చిన బిల్లుల ముందు చెల్లించడంగా కాకుండా, వెనకవచ్చిన వాటిని ముందు చెల్లించడంతో అనేక అనుమానాలకు అవకాశం ఇచ్చినట్లు అవుతుందని అన్నారు. సుదీర్ఘకాలం పెండింగ్ ఉంటు న్నాయని దీనివలన ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని చెప్పారు. ఈ సమస్యను పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఆందోళన చేస్తామని యుటియఫ్ నాయకులు చెప్పారు.

ప్రాతినిధ్యం చేసినవారిలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, గౌరవాధ్యక్షులు ఎండి గౌస్, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, ఆడిట్ కమిటీ మెంబర్ ఎన్.వి.జగదీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఉర్దూ ఉపాధ్యాయుల పదోన్నతుల సీనియార్టీ జాబితా విడుదల చేయాలి

జిల్లా వ్యాప్తంగా 30 ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ అయిన నేపథ్యంలో పదోన్నతులు సీనియార్టీ జాబితా విడుదలకు చర్యలు తీసుకోవాలని యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు కోరారు. 2017-18 విద్యా సంవత్సరం నుండి 6వ తరగతి ప్రారంభించటం జరిగిందన్నారు. జిల్లాలో 30 ఉర్దూ ప్రాథమికోన్నత

పాఠశాలలు మంజూరు అయ్యాయన్నారు. ఆయా పాఠశాలల్లో గణితం, సైన్స్, సోషల్, బాషా పండితుల పోస్టులు మంజూరు అయ్యాయన్నారు. సంబంధిత పాఠశాలల్లో పదోన్నతులు కల్పించే నేపథ్యంలో సీనియార్టీ జాబితా విడుదల చేయాలని, అర్హతలు ఉన్న ఉపాధ్యాయులు తమ వివరాలు నమోదు చేయించుకోవటానికి అవకాశం కల్పించాలని కోరారు.

## నెల్లూరు జిల్లా

### ఏపిజిఎల్ఐ సమస్యలు పరిష్కరించాలి

జిల్లాలోని ఉపాధ్యాయులకు సంబంధించిన ఏపిజిఎల్ఐ సమస్యలు పరిష్కరించాలని యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.మస్తానయ్య, యన్.నవకోటేశ్వరరావు ఏపిజిఎల్ఐ సంచాలకులకు ప్రాతినిధ్యం చేశారు. నెల్లూరు జిల్లా కార్యాలయంలో దీర్ఘకాలికంగా సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని తెలిపారు. భీమ పాలసీల మంజూరు సందర్భంలోను, క్లెయిమ్‌లు పరిష్కారం తదితర అంశాలలో జిల్లా కార్యాలయంలో సమస్యలున్నాయని వీటిని సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

## కడప జిల్లా

### ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలి

విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా కొందరు ఉపాధ్యాయులు, సంఘనాయకులు మండల వనరుల కేంద్రాలలో బిల్లులు, సర్వీసు పుస్తకాల నిర్వహణ చేస్తున్నారని, కొందరు మండల విద్యాశాఖ అధికారులు కూడా వారిని ప్రోత్సహిస్తున్నారని వెంటనే వారిపై చర్యలు తీసుకొని ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని పాఠశాల విద్య ప్రాంతీయ సంచాలకులను కలిసి రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎమ్.విజయ్ కుమార్, ఎస్.వి.సుబ్బరాజు వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని సిఆర్‌డిలు, ఎంఐఎస్‌లను వినియోగించుకోవాలని, పాఠశాలల్లో బోధనకు ఆటంకం లేకుండా చూడాలని కోరారు. ఆర్‌జెడిని కలిసిన వారిలో జిల్లా గౌరవాధ్యక్షులు పి.చంద్రశేఖర్, కార్యదర్శులు పి.మహేష్, సి.వి.రమణ, సుజిత్ తదితరులు ఉన్నారు.

## కర్నూలు జిల్లా

### ఆదాయపన్ను మినహాయింపులలో సూచనలు ఇవ్వాలి



ఆదాయపు పన్ను మినహాయింపులో సిపిఎస్ మినహాయింపుపై ఎస్‌టిఓలకు తగు సూచనలు జారీ చేయాలని జిల్లాశాఖ జిల్లా ఖజానాధికారికి ప్రాతినిధ్యం చేసింది. సిపిఎస్‌లో అదనంగా 50వేల వరకు గత మినహాయింపుపై ఎస్‌టిఓలు అభ్యంతరం తెలుపుతున్నారని, వారికి ఈ విషయంపై ఆదేశాలు జారీ చేయాలని కోరారు. డిటిఓని కలిసిన వారిలో రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సుధాకర్, హేమంత, జయరాజు, ఎమ్.రవికుమార్, ఇబ్రహీం తదితరులు ఉన్నారు.

## అనంతపురం జిల్లా

### పబ్లిక్ పరీక్షల విధులకు నిబంధనల మేరకు నియమించాలి



ఈ నెల 15వ తేదీ నుండి జరగబోవు ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల విధులకు ప్రభుత్వ ఉత్తర్వులు, నియమనిబంధనల మేరకు సిబ్బందిని నియమించాలని యుటియఫ్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఒక డివిజన్ నుండి మరో డివిజన్‌కు ఇన్విజిలేటర్లుగా సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఉన్నప్పటికినీ, స్కూల్ అసిస్టెంట్స్‌ను సెంటర్ డిపార్ట్‌మెంట్ అధికారులుగా నియమించడం జరిగింది. కొన్ని పరీక్షా కేంద్రాల్లో వరుసగా 4,5 సం॥లుగా అదే పరీక్షా కేంద్రంలో విధులు నిర్వహించేందుకు ఉత్తర్వులు ఇస్తున్నారని దీని వెనుక పెద్ద ఎత్తున సొమ్ములు చేతులు మారుతున్నాయని ఆరోపణలు వున్నాయని అన్నారు.

పరీక్షల పారదర్శకత, నమ్మకం పేర్లతో ఇష్టం వచ్చినట్లు నియామకాలు చేపడుతున్నారని, ప్రభుత్వ ఉత్తర్వులను నియమ నిబంధనలను పాటించి పరీక్షలు సిబ్బంది నియామకాలు చేపట్టాలని లేని పక్షాన ప్రత్యక్ష ఆందోళన చేపట్టవలసి వస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి, అసిస్టెంట్ కమీషనర్, ప్రభుత్వ పరీక్షల విభాగం వారికి ప్రాతినిధ్యం చేసినట్లు యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జిలాన్ తెలిపారు. జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.సుధాకర్, ఎస్‌విివి రమణయ్య, గౌరవాధ్యక్షులు సికె నాగేంద్రబాబు, జిల్లా కార్యదర్శులు అనిల్‌కుమార్, రూత్, నాయకులు మహబూబ్‌ఖాన్, రాంభూపాల్ తదితరులు పాల్గొన్నారు.

### మోడల్ స్కూల్స్ సమస్యలు పరిష్కరించాలి

మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ కోరారు. ఫిబ్రవరి 16న ఆ మేరకు ఆర్ఎంఎస్ఏ ఏడికి ప్రాతినిధ్యం చేశారు. సర్వీసు క్రమబద్ధీకరణ ఉత్తర్వులు ఇవ్వాలని, సెలవు బిల్లుల మంజూరులో జాప్యాన్ని నివారించాలని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలలో జిఎస్‌టి మినిహాయింపు నిలిపివేయాలని వినతిపత్రంలో కోరారు.



ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్‌వివి రమణయ్య, జిల్లా కార్యదర్శులు కోటేశ్వరప్ప, అనిల్‌కుమార్, ఎంఎస్‌టిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి రమేష్‌కుమార్, కోశాధికారి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన పెన్షన్ సాధన సమితి ధర్నాలు

## విశాఖపట్నం జిల్లా

### పెన్షన్ సాధించే వరకు పోరాటం

పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10న విశాఖ పట్నం మున్సిపల్ కార్పొరేషన్‌లో ధర్నా నిర్వహించారు. ధర్నా శిబిరానికి జిల్లా కన్వీనర్ పి.ఈశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పెన్షన్ సాధన సమితి రాష్ట్ర నాయకులు పాండురంగవర ప్రసాద్ మాట్లాడుతూ పెన్షన్ సాధించేవరకు పోరాటం కొనసాగుతుం దని ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో భవిష్యత్ పోరాటాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము మాట్లాడుతూ పాత పెన్షన్ అమలుచేసి ఉద్యోగుల పక్షాన ఉంటారో లేక కార్పొరేట్ శక్తుల పక్షాన ఉంటారో పాలకులు తేల్చుకోవాలన్నారు. విశాఖ జిల్లా అధ్యక్షులు కె.కె.జాజులు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయకపోతే అసెంబ్లీ ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.నాగరాజు, టి.అప్పారావు, పి.పద్మ, విజయకుమారి, వి.మహేష్, ఎమ్‌డి జాకీర్ హుస్సేన్ వివిధ పెన్షన్ సాధన సమితి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### ఉద్యోగుల సామాజిక భద్రతకు తీవ్ర విఘాతం



పెన్షన్ సాధన సమితి పిలుపుమేరకు ఉద్యోగుల సామాజిక భద్రతకు తీవ్ర విఘాతం కలిగించే కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు కొరకు ఫిబ్రవరి 10వ తేదీన కాకినాడలో ర్యాలీ, ధర్నా జరిగింది. జిల్లా జెఏసి చైర్మన్ బూరిగ ఆశీర్వాదం అధ్యక్షతన జరిగిన ధర్నాను ద్దేశించి జెఏసి సెక్రటరీ జనరల్ మరియు యుటియఫ్ పూర్వ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు ప్రారంభ సందేశానిచ్చారు. రెండవ దశగా జరుగుతున్న ఈ పోరాటానికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి స్పష్టమైన ప్రకటన చేయకపోతే భవిష్యత్తులో మూడవ దశ పోరాటంగా అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరిక చేశారు. పెన్షన్ ఉద్యోగుల హక్కుగాని అది యాజమాన్యం ఇచ్చే దయాధర్మ భిక్షం కాదు అన్న సర్వోచిత న్యాయస్థానం తీర్పును సైతం కాలరాసి ఉద్యోగుల కాలం పైబడి అనేక పోరాటాలు చేశామని, కాని కార్పొరేట్ కనుసన్నల్లో పరిపాలన చేస్తున్న పాలకుల వైఖరిలో మార్పులేదని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో మన పెన్షన్ హక్కును రద్దు చేసిం దెవరో గుర్తించాలని, మన భవిష్యత్తును కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్న వారికి తగిన గుణపాఠం చెప్పాలని, మన పోరాట శైలి ఉద్యమ తీవ్రతను తెలిజేసేలా ఉండాలన్నారు.

రాష్ట్ర శాసన సభలో నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తదుపరి కాకినాడ కలెక్టరేట్ నుండి బాలాజీ చెరువు సెంటర్ వరకు భారీ ప్రదర్శన జరిగింది.

ధర్నా జరిగే కలెక్టరేట్ వరకు యుటియఫ్ హోమ్ నుండి యుటియఫ్ జెండాలతో, శాఖలవారీగా ప్రత్యేకంగా వేయించిన ఫ్లెక్సీలతో నిర్వహించిన ర్యాలీ కార్యకర్తలలో నూతన ఉత్సాహాన్ని నింపింది. యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, జిల్లా బాధ్యులు డి.వి.రాఘవులు, టి.కామేశ్వరరావు, జోగా అప్పారావు, టివిజిజిఆర్ఆర్ చక్రవర్తి, యం. విజయగౌరి, పెంకే వెంకటేశ్వరరావు, యస్.జ్యోతిబసు, నల్లి విశ్వనాథ్, యం.ఆర్.సి.మోహన్, ఎ.షరీఫ్, యస్.యస్.వి.చలపతి, వి.సోనీ, ఆర్.వి.రమణమూర్తి, కె.వి.వి.నాగేశ్వరరావు, జి.వి.రమణ, కె.సురేష్‌కుమార్, కె.ఆదిరెడ్డి యం.శివాజీ, యస్.సరోజినీదేవి, యస్. నాగేశ్వరరావు, యు.వి.సత్యనారాయణ, యస్.వీరబాబు, కె.వి.ప్రసాద్ బాబు, ఎన్‌జిఓ నాయకులు జియాఉద్దీన్, పి.శ్రీనవాస్, సిపిఎస్ ఉద్యోగ సంఘ నాయకులు సియందాస్, ముని ప్రసాద్, రవి కుమార్, చింతా నారాయణమూర్తి, పెన్షన్ సాధన సమితి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### పెన్షన్ సాధన సమితి ధర్నా



పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం ఏలూరులో కలెక్టరేట్ వద్ద ఫిబ్రవరి 10న ధర్నా జరిగింది. యుటియఫ్ నుండి 2200మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ధర్నాకు జెఏసి చైర్మన్ ఆర్ఎస్ హరనాథ్ అధ్యక్షత వహించారు. ధర్నాలో పాల్గొన్న ఉపాధ్యాయులనుద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ సిపిఎస్ విధానం ఎన్‌డిఏ ప్రభుత్వ హయంలోనే నోటిఫికేషన్ ద్వారా అమలులోకి తెచ్చిందని, యుపిఏ ప్రభుత్వం చట్టం చేసిందన్నారు.

పార్లమెంట్‌లో పిఎఫ్ఆర్‌డిఏ చట్టానికి వ్యతిరేకంగా 63మంది వామపక్ష ఎంపిలు మాత్రమే వ్యతిరేకంగా ఓటు వేశారన్నారు. 2004లో వామపక్షాలు అధికారంలో వున్న బెంగాల్, త్రిపుర, కేరళ రాష్ట్రాలు తప్ప మిగిలిన 25 రాష్ట్రాలలో సిపిఎస్ అమలులోకి తెచ్చా రన్నారు. సిపిఎస్ రద్దు అవాలంటే అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలతో ఐక్యంగా పోరాటాలని పిలుపునిచ్చారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకోసం నిరవధిక నిరాహారదీక్ష చేస్తామని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపిమూర్తి మాట్లాడుతూ పెన్షన్ సమస్యను సామాజిక సమస్యగా గుర్తించి పోరాడాలన్నారు. జిల్లా అధ్యక్షులు జి.జయకర్, రాష్ట్ర కార్యదర్శి వి.కనకదుర్గ, అసోసియేట్ అధ్యక్షులు ఏకెవి రామ భద్రం, కె.హరిప్రియ, కోశాధికారి జి.వి.సూరపరాజు, జిల్లా కార్యదర్శులు ఎం.వి.శ్యాంబాబు, వి.శంకరుడు, ఆర్.రవికుమార్, పి.శివప్రసాద్, సిహెచ్.పట్టాభిరామయ్య, పి.శ్రీనివాస్, ఎ.విక్టర్, ఐ.వి.సత్యం, పి.విష్ణుమూర్తి, వి.డి.గంగాధరరావు, ఎం.ఐ.విజయ కుమార్, బి.సుభాషిణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.నరసింహారావు, కె.శ్రీదేవి, బి.ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### సిపిఎస్ రద్దు చేయకుంటే ఆందోళన ఉధృతం




కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి అన్నారు. పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో రెండవ దశ పోరాట కార్యక్రమంగా ఫిబ్రవరి 10న గుంటూరు కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ధర్నా శిబిరానికి ఎన్‌జిఓ జిల్లా అధ్యక్షులు షేక్ బాజీత్ అధ్యక్షత వహించారు. బాబురెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే అసెంబ్లీ ముట్టడికి కూడా వెనుకాడేది లేదని హెచ్చరించారు. ఇది కేవలం రాజకీయ నిర్ణయం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. వచ్చేనెలలో జరగనున్న అసెంబ్లీ సమావేశంలో సిపిఎస్ రద్దుకై తీర్మానం చేయాలని లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని చెప్పారు.

కేంద్రంలో పిఎఫ్ఆర్‌డిఏ బిల్లు పెట్టిన సందర్భంలో వామపక్షాలు మినహా ప్రధానపార్టీలన్నీ మద్దతు తెలపడంవలనే సిపిఎస్ అమలు లోకి వచ్చిందని అన్నారు. రాజకీయ పార్టీలే సిపిఎస్ రద్దుకు పూనుకొని చిత్తశుద్ధికి ప్రదర్శించాలని అన్నారు.

ఈ ధర్నాలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎమ్. హనుమంత రావు, ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వరరావు, రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవ కృష్ణ, జిల్లా కోశాధికారి ప్రేమ్‌కుమార్, పెన్షన్ సాధన సమితి నాయకులు ఎ.నాగేశ్వరరావు, ధనుంజయనాయుడు, సిహెచ్ రాంబాబు, రామ చంద్రయ్య, బసవలింగారావు, సివిఎస్ మణి, ప్రసాద్, సాంబయ్య, హరినాయక్, తిరుమలరెడ్డి, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు. ధర్నాకు ముందు మార్కెట్ మండలి వద్ద మానవహారం ఏర్పరచి నిరసన తెలిపి, అనంతరం భారీ ర్యాలీగా ధర్నా శిబిరం వద్దకు చేరుకున్నారు.

## నెల్లూరు జిల్లా

### విజయవంతమైన పెన్షన్ సాధన సమితి ధర్నా




పెన్షన్ సాధన సమితి రెండవ దశ పోరాట కార్యక్రమమైన జిల్లాస్థాయి ధర్నా ఫిబ్రవరి 10న నెల్లూరు కలెక్టరేట్ వద్ద జరిగింది. నగరంలోని ఏబిఎం కాంపౌండ్ నుండి భారీ ర్యాలీ కలెక్టరేట్ వరకు సాగింది. ర్యాలీ తదనంతరం జరిగిన ధర్నాలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గిన పాలకులు సిపిఎస్ విధానాన్ని తెచ్చారని వాటిని ఐక్యపోరాటం ద్వారా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల కాలంలో సిపిఎస్‌ను ప్రధాన సమస్యగా ముందుకు తీసుకొనిపోయి రద్దుచేసే వారికి మద్దతునివ్వాలని, సిపిఎస్ రద్దుకు అనుకూలంగా లేనివారిని ఓడించేందుకు మనమంతా సిద్ధంకావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కత్తి నర్సింహారెడ్డి, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి, జిల్లా అధ్యక్షులు ఎం.మస్తానయ్య, గౌరవాధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు, కోశాధికారి వివి శేషులు, సహాధ్యక్షులు వి.రమా దేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.చంద్రశేఖర్, సిహెచ్.శ్రీహరి, టి.వాసు దేవరావు, జిల్లా కార్యదర్శులు ఎం.కుమార స్వామి, ఎం.రామ్మూర్తి రాజు, బి.వెంకటేశ్వర్లు, ఎస్.కె.బాబు, ఎ.విజయకుమారి, ఎంసి అచ్చయ్య, పి.మాధవ, ఎస్.నూమాయిష్, రాష్ట్ర కౌన్సిలర్లు జి. కామాక్షయ్య, ఎం.రవిబాబు, ఆడిట్ కమిటీ కన్వీనర్ వి.వీరేంద్రనాథ్, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, పెన్షన్ సాధన సమితి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కడప జిల్లా

### పెన్షన్ సాధన సమితి ధర్నా




పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10న కడప జిల్లా పరిషత్ కార్యాలయంనుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ, ధర్నా చేయడం జరిగింది. పెన్షన్ సాధన సమితి కన్వీనరు శివారెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని పోరాటం చేస్తున్నా ప్రభుత్వం స్పందించక పోవడం దారుణమన్నారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల హక్కులను కాలరాస్తూ వస్తున్నదని తెలిపారు. ఇప్పటికైనా మేల్కొని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించకపోతే పతనంకాక తప్పదని హెచ్చరిం చారు. మార్చిలో శాసనసభ సమావేశాలలో అసెంబ్లీలో సిపిఎస్ రద్దు చేస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో 'ఛలో అమరావతి' కార్యక్రమానికి పిలుపునిచ్చి శాసన సభను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదన్నారు.

ఈ ధర్నాలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.విజయ కుమార్, ఎస్.వి.సుబ్బరాజు, గౌరవాధ్యక్షుడు పి.చంద్రశేఖర్, సహాధ్యక్షుడు డి.క్రిష్ణారెడ్డి, కోశాధికారి బి.హరిప్రసాద్, జిల్లా కార్యదర్శులు పి.మహేష్‌బాబు, సి.వి.రమణ, వై.మస్తానయ్య, నరేంద్ర, జాబీర్, రామాంజనేయులు, నాగార్జునరెడ్డి, శ్రీనివాసులు, జి.శ్రీనివాసులు, ప్రేమ్‌కుమార్, చెంగల్‌రాజు, రవికుమార్, రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్.ఓబుల్ రెడ్డి, కె.గంగన్న, మండల నాయకులు నాగేశ్వర రావు, సుజిత్, వీరనారాయణ, కొండయ్య, వెంకట సుబ్బయ్య, పెన్షన్ సాధన సమితి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా

### సిపిఎస్ రద్దు చేయాల్సిందే

సిపిఎస్ రద్దు చేయకుంటే ప్రభుత్వం పతనం తప్పదని పెన్షన్ సాధన సమితి జేఏసి జిల్లా అధ్యక్షుడు వెంగళ్‌రెడ్డి డిమాండ్ చేశారు.

కర్నూలులో ఫిబ్రవరి 10న పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు కోసం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ముందుగా జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.



ఈ సందర్భంగా వెంగళ్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వ విఫలమౌతోందన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో సిపిఎస్ నుంచి తప్పుకుంటున్నట్లు తీర్మానం చేయాలని కోరారు. సిపిఎస్‌పై రాజకీయ పక్షాలు తమ అభిప్రాయాలను స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో ఏపిఎన్‌జిఓ జిల్లా కార్యదర్శి జవహర్‌లాల్, యుటియఫ్ నాయకులు ఎల్లప్ప, జె.సుధాకర్, పెన్షన్ సాధన సమితి నాయకులు తిమ్మన్న, రంగన్న, మనోహర్ మాణిక్యం, భార్గవ రాముడు, హృదయరాజు, ఇస్మాయిల్, వై.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**



పెన్షన్ సాధన సమితి పిలుపు మేరకు ఫిబ్రవరి 10న అనంతపురంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ధర్నా శిబిరానికి ఎన్‌జిఓ జిల్లా అధ్యక్షులు నరసయ్య అధ్యక్షత వహించారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు గులాంగిరీ చేస్తూ సిపిఎస్ ఉద్యోగుల సొమ్మును దోచేస్తున్నారన్నారు. సిపిఎస్ రద్దయ్యే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు.

యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.సుధాకర్, ఎస్.వి.వి.రమణయ్య లు మాట్లాడుతూ పాత పెన్షన్ రద్దు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. పాత పెన్షన్ పునరుద్ధరణ కొరకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. కోట్లాది ఉద్యోగుల, కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయని, ఇది దుర్మార్గమైన చర్య అన్నారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర పెన్షన్ సాధన సమితి నాయకులు పాల్గొన్నారు.

ఈ ధర్నా కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు సికె నాగేంద్రబాబు, సహాధ్యక్షులు గోవిందరాజులు, ఉషారాణి, కోశాధికారి జయచంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శులు కోటేశ్వరప్ప, మారుతీప్రసాద్, ప్రమీలమ్మ, సాయినాధ్‌బాబు, సరళ, శ్రీనివాసులు, నరసింహప్ప, తాహేర్, దేవేంద్రమ్మ, శ్రీరాములు, పెన్షన్ సాధన సమితి నాయకులు అధిక సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్యాలయం కోసం స్థలం విరాళం



**డోన్ :** యుటియఫ్ కార్యాలయ భవన నిర్మాణానికి విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు వి.అయ్యస్వామి తన రెండున్నర సెంట్ల స్థలానికి చెందిన పత్రాలను షేక్ సాబ్జీ ఆధ్వర్యంలో అందజేశారు. అయ్యప్ప స్వామి తన సొంత స్థలాన్ని ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని ఆయనను పలువురు అభినందించారు.

## పివిఎస్ సంస్మరణ సభ



యుటియఫ్ ద్వారకా తిరుమల మండల నాయకులు పెనుమూడి వెంకట సత్యబాబు అకాల మరణం యుటియఫ్‌కు తీరని లోటని రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ అన్నారు. మార్చి 4న సత్రంపాడులోని సత్యబాబు నివాసం వద్ద జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్.జగన్మోహన రావు అధ్యక్షతన సంస్మరణ సభ జరిగింది. సభనుద్దేశించి సాబ్జీ మాట్లాడుతూ 25 సం॥లుగా యుటియఫ్ చేసిన అన్ని పోరాటాలలోను సత్యబాబు దంపతులు చురుకుగా పాల్గొని ఉద్యమాలను జయప్రదం చేసేవారన్నారు. ద్వారకా తిరుమల, ఏలూరు, లింగపాలెం మండలా లలో వివిధ పాఠశాలలో పనిచేసి యుటియఫ్ నిర్మాణంలో అంకిత భావంతో పాటుపడ్డారన్నారు. సత్యబాబు యుటియఫ్ సిద్ధాంతాలకు, ఆశయాలకు కట్టుబడి పనిచేశారని ఉపాధ్యాయులంతా సత్యబాబు ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.

సంస్మరణ సభలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపి మూర్తి, జిల్లా కోశాధికారి జి.వి.సూరపరాజు, జిల్లా కార్యదర్శి బి.సుభాషిణి, సిహెచ్.పట్టాభిరామయ్య, ఆడిట్ కన్వీనర్ వివిఎస్ సుబ్రహ్మణ్యం, ఏలూరు, ద్వారకా తిరుమల, లింగపాలెం మండలాల నాయకులు నంబూరి రాంబాబు, గెడ్డం దేవానందరావు, గుంటూరు శ్రీనివాసరావు తదితరులు మాట్లాడారు. మూడు మండలాల నుండి ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

1. 2017 వేసవి సెలవులలో ఆర్‌విఎం శిక్షణా కాలానికి ఇ.ఎల్.
   **ఆర్‌సి నం.49/ఏపిఎస్ఎస్ఏ/ఎ3/2017 ఎస్‌పిడి; తేది. ..1.2018**
2. ఆర్ఎంఎస్ఏ పథకాల పరిశీలనకు కమిటీ
   **ఆర్‌సి నం.50/ఆర్ఎంఎస్ఏ/బి/2017 సిఎస్ఇ; తేది.9.1.2018**
3. ప్రాన్ నెంబర్ కొరకు మారిన దరఖాస్తు
   **సర్క్యులర్ మెమో నం.ఎఫ్2/13188/2013 డిటిఏ, తేది.8.2.2018**
4. మెడికల్ రీయింబర్స్‌మెంట్ 31.3.2018వరకు పొడిగింపు
   **జిఓ ఆర్‌టి నం.62 హెల్త్ & మెడికల్; తేది.14.02.2018**
5. 1.1.2017 నుండి ఉద్యోగులకు డిఏ పెంపుదల
   **జిఓ ఎంఎస్ నం.27 ఆర్థిక; తేది.28.02.2018**
6. 1.1.2017 నుండి పెన్షనర్లకు డిఆర్ పెంపుదల
   **జిఓ ఎంఎస్ నం.28 ఆర్థిక; తేది.1.03.2018**
7. యుటిఎఫ్ బాధ్యులకు ఆన్‌డ్యూటీ సౌకర్యం
   **జిఓ ఆర్‌టి నం.441 జిఏడి; తేది.26.02.2018**
8. స్టేట్ & సబార్డినేట్ సర్వీసు రూల్స్‌కి సవరణ (దివ్యాంగులకు పదోన్నతులలో రిజర్వేషన్)
   **జిఓ ఎంఎస్ నం.188 జిఏడి; తేది.18.12.2017**
9. కోర్టు కేసులలో శిక్షపడిన ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలు
   **జిఓ ఆర్‌టి నం.2752 జిఏడి; తేది.11.12.2017**
10. 2018 సెప్టెంబర్ 30లోపు జరిగే ఉద్యోగ నియామకాలకు వయోపరిమితి 34 సం॥ల నుండి 42కి పెంపుదల
    **జిఓ ఎంఎస్ నం.182 జిఏడి; తేది.4.12.2017**
11. పదవీ విరమణ చేసి ఉద్యోగుల, ఉపాధ్యాయుల మెడికల్ బిల్లులు ఆన్‌లైన్‌లోనే పంపాలి
    **ఆర్‌సి నం.222/ఎంబి-3/ఆన్‌లైన్/2015 సిఎస్ఇ, తేది.7.2.2018**
12. విద్యాశాఖ సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు
    **జిఓ ఆర్‌టి నం.27 విద్య; తేది.09.02.2018**
13. పదవీ విరమణ రోజునే బెనిఫిట్స్ చెల్లించుటకు నిబంధనలకై కమిటీ ఏర్పాటు
    **జిఓ ఆర్‌టి నం.117 జిఏడి; తేది.19.1.2018**
14. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రతిభగల క్రీడాకారులకు 2% రిజర్వేషన్
    **జిఓ ఎంఎస్ నం.13 జిఏడి; తేది.23.01.2018**
15. మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులపై వివరణ ఉత్తర్వులు
    **లె.ఆర్‌సి. నం.3276/2017-జె3 డిఎంఇ; తేది.31.1.2018**
16. ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి డ్రాఫ్ట్ తయారు చేయుట
    **ఆర్‌సి నం.స్పెషల్/ఇఎస్‌టిటి-3/2017సిఎస్ఇ; తేది.30.1.2018**
17. పెన్షనర్ల కొరకు డిజిటల్ / ఫిజికల్ లైఫ్ సర్టిఫికెట్స్ గురించి సూచనలు
    **మెమో నం.డి3(హెచ్6)/10928 డిటిఏ, తేది.16.2.2018**
18. శాఖాపరమైన విచారణలు విద్యాబోధనకు ఆటంకంగా లేకుండా చేయాలి
    **మెమో నం.81/ఇఎస్‌టిటి-1-1/2018 సిఎస్ఇ, తేది.23.02.2018**
19. ప్రతినెల మొదటి గురువారం ఎస్ఎంసి మీటింగ్ నిర్వహించాలి.
    **ఆర్‌సి నం.4037/ఏపి/ఎస్ఎస్ఏ/సిఎంఒ/ఎ6/2016 ఎస్‌పిడి; తేది....02.2018**
20. మహిళా దినోత్సవం సందర్భంగా స్పెషల్ క్యాజువల్ లీవు
    **మెమో నం.1110163/సర్వీస్-II/ఎ2/2018 విద్య; తేది.07.03.2018**

## ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్


## కరువు భత్యం పట్టిక

**జిఓ నం.27 ఆర్థిక; తేది.28.02.2018**

| వేతన స్కేళ్ళు | డిఏ 24.104% | నూతన డిఏ 22.008% | తేడా 2.096% | వేతన స్కేళ్ళు | డిఏ 24.104% | నూతన డిఏ 22.008% | తేడా 2.096% |
|---|---|---|---|---|---|---|---|
| 14170 | 3416 | 3119 | 297 | 42490 | 10242 | 9351 | 891 |
| 14600 | 3519 | 3213 | 306 | 43680 | 10529 | 9613 | 916 |
| 15030 | 3623 | 3308 | 315 | 44870 | 10815 | 9875 | 940 |
| 15460 | 3726 | 3402 | 324 | 46060 | 11102 | 10137 | 965 |
| 15930 | 3840 | 3506 | 334 | 47330 | 11408 | 10416 | 992 |
| 16400 | 3953 | 3609 | 344 | 48600 | 11715 | 10696 | 1019 |
| 16870 | 4066 | 3713 | 354 | 49870 | 12021 | 10975 | 1045 |
| 17380 | 4189 | 3825 | 364 | 51230 | 12348 | 11275 | 1074 |
| 17890 | 4312 | 3937 | 375 | 52590 | 12676 | 11574 | 1102 |
| 18400 | 4435 | 4049 | 386 | 53950 | 13004 | 11873 | 1131 |
| 18950 | 4568 | 4171 | 397 | 55410 | 13356 | 12195 | 1161 |
| 19500 | 4700 | 4292 | 409 | 56870 | 13708 | 12516 | 1192 |
| 20050 | 4833 | 4413 | 420 | 58330 | 14060 | 12837 | 1223 |
| 20640 | 4975 | 4542 | 433 | 59890 | 14436 | 13181 | 1255 |
| 21230 | 5117 | 4672 | 445 | 61450 | 14812 | 13524 | 1288 |
| 21820 | 5259 | 4802 | 457 | 63010 | 15188 | 13867 | 1321 |
| 22460 | 5414 | 4943 | 471 | 64670 | 15588 | 14233 | 1355 |
| 23100 | 5568 | 5084 | 484 | 66330 | 15988 | 14598 | 1390 |
| 23740 | 5722 | 5225 | 498 | 67990 | 16388 | 14963 | 1425 |
| 24440 | 5891 | 5379 | 512 | 69750 | 16813 | 15351 | 1462 |
| 25140 | 6060 | 5533 | 527 | 71510 | 17237 | 15738 | 1499 |
| 25840 | 6228 | 5687 | 542 | 73270 | 17661 | 16125 | 1536 |
| 26600 | 6412 | 5854 | 558 | 75150 | 18114 | 16539 | 1575 |
| 27360 | 6595 | 6021 | 573 | 77030 | 18567 | 16953 | 1615 |
| 28120 | 6778 | 6189 | 589 | 78910 | 19020 | 17367 | 1654 |
| 28940 | 6976 | 6369 | 607 | 80930 | 19507 | 17811 | 1696 |
| 29760 | 7173 | 6550 | 624 | 82950 | 19994 | 18256 | 1739 |
| 30580 | 7371 | 6730 | 641 | 84970 | 20481 | 18700 | 1781 |
| 31460 | 7583 | 6924 | 659 | 87130 | 21002 | 19176 | 1826 |
| 32340 | 7795 | 7117 | 678 | 89290 | 21522 | 19651 | 1872 |
| 33220 | 8007 | 7311 | 696 | 91450 | 22043 | 20126 | 1917 |
| 34170 | 8236 | 7520 | 716 | 93780 | 22605 | 20639 | 1966 |
| 35120 | 8465 | 7729 | 736 | 96110 | 23166 | 21152 | 2014 |
| 36070 | 8694 | 7938 | 756 | 98440 | 23728 | 21665 | 2063 |
| 37100 | 8943 | 8165 | 778 | 100770 | 24290 | 22177 | 2112 |
| 38130 | 9191 | 8392 | 799 | 103290 | 24897 | 22732 | 2165 |
| 39160 | 9439 | 8618 | 821 | 105810 | 25504 | 23287 | 2218 |
| 40270 | 9707 | 8863 | 844 | 108330 | 26112 | 23841 | 2271 |
| 41380 | 9974 | 9107 | 867 | 110850 | 26719 | 24396 | 2323 |

**గమనిక : 01.01.2017 నుండి 28.02.2018 వరకు బకాయిలు పిఎఫ్‌కు జమ. నగదు చెల్లింపు 03.03.2018 నుండి**

# పెన్షన్ సాధన సమితి


పశ్చిమగోదావరిలో


గుంటూరులో


తూర్పుగోదావరిలో


కృష్ణాలో


అనంతపురంలో


కర్నూలులో


ప్రకాశంలో


నెల్లూరులో


శ్రీకాకుళంలో


చిత్తూరులో


కడపలో


విజయనగరంలో



యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి కుమార్తె నిశ్చితార్థం సందర్భంగా రాష్ట్ర సంఘానికి విరాళం రూ.5000/-


మడపర్తి అంకయ్య, ఎస్ఏ (ఎస్ఎస్) జెడ్‌పిహెచ్ఎస్ వావిళ్ళ, నెల్లూరు జిల్లా వారి ఉద్యోగ విరమణ సందర్భంగా రాష్ట్ర సంఘానికి విరాళం రూ.2000/-


కె.ఝాన్సీలక్ష్మీభాయి
హెడ్మాస్టర్
సిఎస్ఐ ప్రాథమిక పాఠశాల
రంగన్నగూడ, బాపులపాడు (మం)
కృష్ణా జిల్లా, పదవీ విరమణ సందర్భంగా
రాష్ట్ర సంఘానికి విరాళం
రూ.5000/-

RNI. No. 25433/75 IKYA UPADHYAYA Dt. of Pub. : 07/03/2018 Dt. of Posting : 11,12/03/2018 No.of Pages : 44 Licence No. D/VJ/159/2018-20

సిపిఎస్ ర్యాలీ మద్దతు


మచిలీపట్నంలో



విజయవాడలో



ప॥గో॥ జిల్లా ఉపాధ్యాయులకు
బోధనేతర పనులు అప్పగించరాదని నిరసన


గుంటూరు మెడికల్ బిల్లులు వెంటనే క్లియర్ చేయాలని ప్రాతినిధ్యం


నెల్లూరు ఏపిజిఎల్ఐ సమస్యలపై ప్రాతినిధ్యం


విశాఖ ఏపిజిఎల్ఐ సమస్యలపై ప్రాతినిధ్యం


ప॥గో॥ డిఇఓతో యుటియఫ్ రాష్ట్ర నాయకులతో చర్చలు



కర్నూలు జిల్లా ఆదోని సదస్సులో రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ


శ్రీకాకుళం జిల్లా కార్యవర్గ సమావేశం
రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్ ప్రసాద్



విశాఖ ఉద్యమ శిక్షణా తరగతులు సమావేశంలో
ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు


భీమవరం విద్యాసదస్సులో ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం



10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించాలి
ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు



మాతృభాషా పరిరక్షణా దీక్ష శిబిరంలో
యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు

To, ______________________________

______________________________

______________________________

______________________________

Published by P.BABU REDDY on behalf of A.P.United Teachers' Federation from Chennupati Bhavan, D.No.27-31-11, Palaparthivari Veedhi, Near Raghavaiah Park, Vijayawda-02.
Printed at Prajasakti Daily Printing Press, Vijayawada. Chief Editor : T.S.L.N.Malleswara Rao